ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం  fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 138 పేజీలు: 8+16 వెల: 6.50


కొత్త క్రిమినల్ చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి

అప్పులు తీర్చలేక ముగ్గురు రైతులు ఆత్మహత్య

7లో

# ఆగస్టు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు



## కార్యాచరణ ప్రారంభించిన స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ

**18న అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలతో సమావేశం**

**జులై 1న ప్రాథమికంగా మార్కెట్ విలువ నిర్ధారణ**

**ఇప్పటికే సబ్ రిజిస్ట్రార్లకు మార్గదర్శకాలు జారీ**

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆగస్టు 1 నుంచి వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, స్థిరాస్తుల కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు అమల్లోకి రానున్నాయి. రాష్ట్రంలోభూముల మార్కెట్ విలువలను సవరించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా క్షేత్ర స్థాయిలో విలువను అంచనా వేసేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాచరణను ప్రారంభించింది. పాత విలువను సవరించి కొత్త విలువను అమల్లోకి తెచ్చేందుకు ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేపట్టనుంది. ఈనెల 18న అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో ఈ శాఖ అధికారులు ప్రాథమిక సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. దశల వారీగా పరిశీలన పూర్తి చేసి జూలై 1న కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలను ఖరారు చేయనున్నారు. అనంతరం పలు దశల్లో పరిశీలన పూర్తిచేసి తుదిమార్కెట్ విలువలను ఖరారు చేయనున్నారు. మండల జిల్లా స్థాయిలోని కమిటీ పరిశీలన అనంతరం ఆగస్టు నుంచి కొత్త మార్కెట్ విలువలు అమలు చేసేలా స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల వారీగా మార్కెట్ విలువల సవరణ సందర్భంగా అనుసరించాల్సిన మార్గదర్శకాలను శనివారం స్థాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ జారీ చేసింది. క్షేత్రస్థాయిలో సవరించాల్సిన మార్కెట్ విలువలు వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టేలా జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఈ శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, పురపాలక శాఖ నుంచి సహకారం తీసుకోవాలని సూచించారు. ఇదిలాఉండగా, రాష్ట్రంలో భూముల ధరల సవరణకు సంబంధించి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాచరణను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా జాతీయ, రాష్ట్ర రహదారుల్లో ఉన్నగ్రామాలను ముందుగా గుర్తిస్తారు. అక్కడ వ్యవసాయేతర వినియోగానికి అనువైన ప్రాంతాలు, పరిశ్రమలు, సెజ్‌లు తదితర ప్రాంతాలను పరిగణనలోనికి తీసుకుంటారు. ఆయా ప్రాంతాల్లో బహిరంగ భూముల ధరలను లెక్కలోకి తీసుకుని మార్కెట్ ధరను సవరిస్తారు. ఆ తరువాత భూముల ధరలు క్రమంగా పెరగడం, తగ్గుతుండటాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తారు. జిల్లా రిజిస్ట్రార్లు, డీఐజీలు వాటిని గుర్తిస్తారు. వ్యవసాయ భూముల విషయంలో రెవెన్యూ, పంచాయతీ అధికారుల సూచనలు తీసుకుని బహిరంగ మార్కెట్ ధరలపై ఒక నిర్ణయానికి వస్తారు. ఇక పట్టణ ప్రాంతాల విషయానికి వస్తే పురపాలక సంఘాలు, కార్పొరేషన్లలో స్థానిక ప్రాంతాలను అనుసరించి విలువను నిర్ధారిస్తారు. వాణిజ్య ప్రాంతాలు, ప్రధాన రహదారులు వంటి ఏరియాల్లో ఆ ప్రాంతానికి అనుగుణంగా విలువను నిర్ధారిస్తారు. కాలనీలు, అంతర్గత రహదారుల ప్రాంతాలు, మౌలిక

>>2

ట్రిబ్యునల్ తీర్పు వచ్చేదాకా 'కృష్ణా'లో సగం వాటా ఇవ్వాల్సిందే

కెఆర్ఎంబికి ఎన్ఎస్‌పి, శ్రీశైలం అప్పగించం

సుప్రీం కోర్టు, ట్రిబ్యునల్‌లో పోరాడుతాం

రాష్ట్ర నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

# జలదోపిడీని అడ్డుకుంటాం



ఆదివారం హైదరాబాద్‌లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి ఉత్తమ్

**హైదరబాద్,జూన్ 16,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత జలదోపిడి మరింత పెరిగిందని ఇక నుంచి కృష్ణాబేసిన్ అవసరాలు తీర్చాకే ఇతర బేసిన్‌లకు నీటి తరలింపుకు సమ్మతిస్తామని సహజన్యాయసూత్రాల ప్రకారం ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ,రంగారెడ్డి,హైదరాబాద్ సాగు, తాగునీటి అవసరాలు తీర్చడానికి అనుగుణంగా నీటి కేటాయింపులు చేసుకొనేందుకు ఇంజనీర్లు, న్యాయనిపుణులు సుప్రీంకోర్టులో,కృష్ణా జలవి వాదాల ట్రిబ్యునల్-2ముందు వాదనలు వినిపించాలని సాగునీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జలసౌధలో ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్‌బొజ్జ, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్‌పాటిల్, సీనియర్ అడ్వకేట్‌లు సిఎస్ వైద్యనాథన్, రవీందర్‌రావు, సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్ ఐఎస్‌డబ్ల్యుఆర్, ఇతర న్యాయనిపుణులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమైనారు. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు కృష్ణానది నీటిలో సగం వాటా తెలంగాణకు కేటాయించాలని మంత్రి కోరారు. ప్రాజెక్టుల వారిగా కేవలం 2015లో ఒకే ఒక్క సంవత్సరానికి నీటిని కేటాయించారని దీనితో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆవేదన చెందారు. తెలంగాణ ఏర్పాటైన తొమ్మిదనర ఏళ్ళతరువాత కృష్ణాజలాలలో వాటా కోసం అంతరాష్ట్ర నది జలాల వివాదాల చట్టం 1956 సెక్షన్3 ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని సాగునీటి మంత్రి తెలిపారు. 811 టిఎంసిలు కృష్ణానదిలో ఉంటే 299టిఎంసిలు మాత్రమే వాటా ఇచ్చి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని మంత్రి ఉత్తమ్ ఆవేదన చెందారు. కృష్ణానదిలో తెలంగాణకు సహజన్యాయ సూత్రాలకు అనుగుణంగా 756.44 టిఎంసిల నీటిపై హక్కుఉందని మంత్రి ఉత్తమ్ పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులకు 301.54 టిఎంసిలు, 238.4 టిఎంసిలు ప్రస్తుతం నిర్మాణంలో ప్రాజెక్టులకు, 216.5 టిఎంసిలు

>>2



## లోక్‌సభ కొత్త స్పీకర్ 26న ఎన్నిక

-మాజీ స్పీకర్ ఓం బిర్లా

**న్యూఢిల్లీ, జూన్ 16:** కొత్త లోక్‌సభ కొలువుదీరే రోజు సమీపించింది. ఈనెల 24వ తేదీ పార్లమెంటు సమావేశాలుంటాయని ప్రకటించారు. 18వ లోక్‌సభ కూడా అదేరోజు కొలువుదీరుతుంది. రెండురోజుల్లోనే ప్రొటెమ్ స్పీకర్‌ను ఎంపికచేసి ఎంపిల ప్రమాణ స్వీకారాలను పూర్తిచేస్తారు. అలాగే 26వ తేదీ లోక్‌సభ స్పీకర్‌ను, డిప్యూటి స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఈనేపథ్యంలోకాబోయే స్పీకర్ ఎవరన్న అంశంపై జోరుగా చర్చలుసాగుతున్నాయి. 17వ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకే మళ్లీ ఆపదవి దక్కుతుందని కొందరు చెపుతుంటే కింగ్ మేకర్లుగా మారిన టిడిపి,జెడియుల్లో ఒకపార్టీకి రావచ్చుని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఎంవిఎ నేత ఎంపి సంజయ్‌రౌత్‌మాట్లాడుతూ స్పీకర్ బరిలోకి దిగితే టిడిపికి ఎంవిఎ మద్దతిస్తుందని ఒక ఫీలర్ విసిరారు. ఎన్డీయే మిత్రపక్షాలకే దక్కుతుందా లేక ఈసారి కూడా కేవలం బిజెపి అభ్యర్థికే స్పీకర్ పదవి వెళుతుందా అన్నది జోరుగాచర్చ సాగుతోంది. 2014లో తొలిసారి ఎన్డీయే ప్రభుత్వ హయాంలో మధ్యప్రదేశ్‌కు చెందిన సుమిత్రా మహాజన్ స్పీకర్‌గా పనిచేసి అందరి మన్ననలు పొందారు. అలాగే 2019లో రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గంనుంచి గెలుపొందిన బిజెపి అభ్యర్థి ఓంబిర్లాకు స్పీకర్‌పదవి వరించింది. ఆయన హయాంలోనే ట్రిపుల్ తలాక్, జమ్ముకాశ్మీర్ అధికరణం రద్దు, పౌరసత్వ సవరణచట్టం, జనభా నమోదు పట్టిక వంటి బిల్లులు ఆమోదం పొందాయి.

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టు

2లో

# విద్యుత్‌పై ఇక గ్రామసభలు



ఖమ్మం జిల్లా బోనకల్ మండలం అభివృద్ధి కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కోరిన మేరకే న్యాయ విచారణ

**రాకపోతే న్యాయవ్యవస్థ చూసుకుంటుంది..**

రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం

ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సిఎం భట్టి

**బోనకల్, జూన్ 16, ప్రభాతవార్త:** విద్యుత్ సమస్యల వచ్చినపుడు అధికారులు అందుబాటులో లేరని రాష్ట్రంలో కొన్ని చోట్ల వింటున్నాం.. వీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్టు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మంజిల్లా బోనకల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు.
ఈ రాష్ట్రంలో ఎవరికి ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ సమస్య ఎదురైనపుడు 1912 నెంబర్‌కు ఉచితంగా ఫోను చేయవచ్చునని తెలిపారు. కాల్ సెంటర్ ఫిర్యాదు అందిన వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఫిర్యాదు అన్ని ఆన్‌లైన్‌లో రికార్డు అయి ఉంటాయని వివరించారు. ఎవరికైనా ఆరోగ్య సమస్య వచ్చినపుడు 108 అంబులెన్సు ఏవిధంగా అయితే ఫోను చేస్తారో విద్యుత్ సమస్య వచ్చినపుడు 1912కు ఫోను చేయాలని డిప్యూటీ సిఎం కోరారు. విద్యుత్ రంగ పరిస్థితిపై మా ప్రభుత్వం ఏర్పడగానే అసెంబ్లీలో వాస్తవ పరిస్థితులపై శ్వేత పత్రం ద్వారా చర్చకు పెట్టాం. సభలోని సభ్యులంతా విద్యుత్ అంశంపై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి నష్టం జరిగిందని కొందరు సభ్యులు తెలిపారు. సభలో పాల్గొన్న విద్యుత్‌శాఖ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి లేచి విద్యుత్ కొనుగోలు అంశంపై న్యాయవిచారణ జరపాలని పదే పదే కోరారు. వెంటనే సభా నాయకుడు సిఎం రేవంత్ రెడ్డి పారదర్శకత ఉండేందుకు న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో రికార్డులు అయిఉన్నాయి, ఎవరైనా వెళ్లి చూసుకోవచ్చు అని తెలిపారు.కక్షసాధింపు ధోరణితో జ్యూడిషయల్ విచారణ చేయిస్తున్నారని ఎవరైనా మాట్లాడితే వారిది అవగాహన రాహిత్యంగా భావిస్తున్నట్టు డిప్యూటీ సిఎం తెలిపారు. న్యాయ విచారణ జరగాలని నాటి విద్యుత్ శాఖ మంత్రి కోరగా ఆ పార్టీ నేతలే కక్ష సాధింపు ధోరణి అంటున్నారు, వారివారికే కక్ష సాధింపుల ఉన్నాయేమో ఎవరికి తెలుసునని డిప్యూటీ సిఎం అన్నారు. ఇందిరా గాంధీ లాంటి మమ్మా నేతలే విచారణ కమిషన్ల ముందు హాజరయ్యారని గుర్తు చేశారు. జ్యూడిషియల్ విచారణ రానని ఎవరైనా అంటే వారి గురించి

>>2



## కెసిఆర్ లేఖను సమీక్షిస్తాం

విద్యుత్ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** విద్యుత్ కొనుగోళ్లు తదితర విషయాలపై మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాసిన లేఖపై విద్యుత్ అక్రమాలపై విచారణ చేస్తున్న జస్టిస్ నరశింహారెడ్డి కమిషన్ స్పందించింది. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో మీడియాలో మాట్లాడుతూ చంద్రశేఖర్‌రావు రాసిన లేఖపై రెండు రోజుల్లో సమీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు. ఆలేఖలో పేర్కొన్న అభ్యంతరాలు, అనుమానాలపై నిపుణులతో చర్చిస్తానన్నారు. కేసీఆర్ వివిధ

>>2

## ప్రశాంతంగా సివిల్స్ ప్రిలిమ్స్..

1056 పోస్టులకు అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్16:** సివిల్ సర్వీసెస్-2024 ప్రాథమిక పరీక్ష దేశ వ్యాప్తంగా ఆదివారం(జూన్16) జరిగింది. మొత్తం 1056 సివిల్ సర్వెంట్ పోస్టుల కోసం జరిగే పరీక్ష ప్రిలిమ్స్‌కు దేశ వ్యాప్తంగా 6.5లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో తెలంగాణ నుంచి 49,883 మంది ఉన్నారు. ఆదివారం ఉదయం 9.30గంటలనుంచి 11.30 నిమిషాల వరకు పేపర్1(జనరల్ స్టడీస్), మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 వరకు పేపర్2(సివిల్ సర్వీసెస్ అప్టిట్యూడ్ టెస్ట్) పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగానే అన్ని కేంద్రాల గేట్లు మూసేశారు. ప్రిలిమ్స్‌కు ప్రతి ఏడాది పెద్ద ఎతునతన దరఖాస్తులు వస్తున్నా సగం మందే రాస్తున్నారు. 2020లో 10.57 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 4,82 లక్షల మంది రాశారు. అలాగే 2021లో 10.93 లక్షలకు 5.08 లక్షలు,2022లో 11.35 లక్షలకు

>>2

# 'నీట్' లోపాలు సవరించండి

**విచారణ జరిపి వెంటనే బాధ్యులను శిక్షించాలి**

**ఓవైపు మార్కుల గందరగోళం, మరోవైపు పేపర్ లీకేజీతో ఆందోళన.. ఎన్డీయె సర్కార్‌కు లేఖ రాసిన కెటిఆర్**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్16:** నీట్ యూజీ ప్రవేశ పరీక్ష వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మండిపడ్డారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా కేంద్రం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కష్టపడి చదవిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని ఆదివారం కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖలో కెటిఆర్ కోరారు. కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల ఆశలపై గందరగోళంగా మారిన నీట్ పరీక్షా వ్యవహారం నీళ్లు చల్లిందని కెటిఆర్ విమర్శించారు.ఓవైపు బిహార్‌లో రూ.30లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలొస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఆది నుంచి నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోందని విమర్శించారు. ఇన్ని ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ మోదీ సర్కార్ ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. విద్యార్థులతో పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని,కీలకమైన నీట్ పరీక్షపై మాత్రం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా నీట్ ఎగ్జామ్‌లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావటం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఒకే

>>2

# ఏదీ టౌన్ ప్లానింగ్ ప్రక్షాళన?



**సంవత్సరాల తరబడి పాతుకుపోయిన అధికారులు**

**బదలీలు చేసినా.. పైరవీతో మళ్లీ అవే స్థానాలు**

ఇష్టారాజ్యంగా అక్రమ కట్టడాలు

పేరుకే టిఎస్ బిపాస్..

జిహెచ్ఎంసి పరిధిలో మరీ అధ్వాన్నం

**హైదరాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ ప్రక్షాళణపై ప్రభుత్వం దృష్టిసారించడం లేదు. రాష్ట్రంలో పాటు ప్రధానంగా హైదరాబాద్ మహానగరంపై దృష్టిసారించకపోవడంతో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఉన్నత స్థాయిలో ఉన్న అధికారుల అండదండలు, రాజకీయ నాయకుల పలుకుబడి అన్ని కలిసి టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఉన్న అధికారులకే ఇష్టారాజ్యంగా మారింది. కింది స్థాయి నుంచి ఉన్నత స్థానాల వరకు ఉన్న అధికారులు సంవత్సరాల తరబడి పాతుకుపోయారు. వారిని కదిలించడం కష్టతరంగా మారింది. టౌన్‌ప్లానింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేయాలంటూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నప్పటికీ ఆచరణలో కష్టతరంగా మారింది. ప్రక్షాళన అనగానే అధికారులు పైరవీలు చేయడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. సంవత్సరాల తరబడి పాతుకుపోయిన వారిని బదిలీ చేయాలని ఇప్పటికే నాలుగుసార్లు ప్రతిపాదనలు సిద్దంగా చేశారు. గత యేడాది జూలై, ఈ యేడాది మొదట్లో ప్రయత్నాలు చేశారు. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు.
రాష్ట్రంలో ప్రధానంగా కార్పోరేషన్‌లలో అయితే అధికారులు సంవత్సరాల తరబడి ఒకేచోట తిష్టవేసి కూర్చుంటున్నారు. ప్రధానంగా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో అధికారులను బదిలీ చేసే నాధుడే కనిపించడం లేదు. అప్పుడప్పుడు పక్కపక్కన ఉన్న సర్కిళ్లకు బదిలీ చేయించుకుంటూ బదిలీ జరిగిందని ముద్ర వేసుకుంటున్నారు. అపాయింట్‌మెంట్ మొదలు రిటైర్‌మెంట్ వరకు నగరాన్ని వదిలి ఇతర జిల్లాలకు, ఇతర కార్పోరేషన్‌లకు వెళ్లేందుకు ఏ అధికారి ఆసక్తి చూపించడం లేదు. ఒకవేళ బదిలీ చేయించుకున్న మళ్లీ పైరవీ చేసుకుని అదే స్థానాల్లో వచ్చి మరీ తిష్టవేస్తున్నారు. దీంతో అక్రమ కట్టడాలు అన్ని అధికారుల కనుసన్నలలోనే జరుగుతున్నాయన్నది బహిరంగం రహస్యంగామారింది. అధికారుల కళ్ల ముందు అక్రమ కట్టడాలు జరుగుతున్నా చర్యలు తీసుకునేందుకు ఏ అధికారి సాహసించడం లేదు. స్థానిక నేతల అండదండంలోనే ఈ తతంగం అంతా జరుగుతుంది.

>>2



ఆదివారం హరిద్వార్ వద్ద గంగా నదిలో పవిత్ర స్నానాలు చేస్తున్న వేలాది మంది భక్తులు

# ఇవిఎంల ట్యాంపరింగ్ ఆపాలంటే వాటిని తొలగించాలి!

## టెస్లా అధినేత ఎలాన్‌మస్క్

### మన ఇవిఎంలు అన్నీ బ్లాక్‌బాక్స్‌ల్లాంటివి: రాహుల్

**న్యూయార్క్, జూన్ 16:** పోలిగ్ సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు హ్యాకింగ్‌కు గురవడంపై టెస్లా, స్పేస్ఎక్స్ చీఫ్ ఎలాన్‌మస్క్‌ఆందోళన వ్యక్తంచేసారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంలను తొలగించడంతో హ్యాకింగ్ నివారించవచ్చన్నారు. అమెరికా నియంత్రణలోని ప్యూర్టోరికోలో ఇటీవల నిర్వహించిన ప్రైమరీ ఎన్నికల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. మనం ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాలను తొలగించాలి. వీటిని వ్యక్తులు లేదా కృత్రిమ మేథ సాయంతో హ్యాక్‌చేసే ప్రమాదం ఉంది. ఇది దేశానికి నష్టం కలిగిస్తుందని మస్క్ తన ఎక్స్‌లో పోస్టుచేసారు. ప్యూర్టోరికోలో తలెతినతన ఎన్నికల వివాదాల కారణంగా అక్కడి అధికారులు ఇవిఎంల భద్రతపై దృష్టిపెట్టారు. యుఎస్ మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నెడీ సమీప బంధువు రాబర్ట్ ఎఫ్‌కెన్నెడీ జూనియర్ ఈ హ్యాకింగ్‌పై మాట్లాడుతూ ప్యూర్టోరికోలో నిర్వహించిన ప్రైమరీ ఎన్నికల్లో ఈవీఎంల అవకతవకలు చోటుచేసుకున్నాయి. పేపర్‌ట్రయిల్ ఉంది కాబట్టి సమస్యను గుర్తించగలిగామని, లేదంటే ఏమి జరిగేదో అనిఈ సమస్యలు నివారించడానికి పేపర్ బ్యాలెట్‌లను తిరిగి తీసుకురావాలని అలాచేస్తే ప్రతి ఓటు లెక్కించే అవకాశం ఉంటుందన్నారు. మస్క్ వ్యాఖ్యలపై బిజెపినేత మాజీ కేంద్ర మంత్రి రాజీవ్‌చంద్రశేఖర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. మస్క్‌ప్రకటన అన్నింటినీ కలిపి సాధారణత్వాన్ని ఆపాదిస్తూ చేసారని, సాధారణ కంప్యూటర్ ప్లాట్‌ఫామ్‌లు వాడి ఇంటర్నెట్‌కు అనుసంధానించేలా తయారుచేసిన ఈవీఎంలను వినియోగించే అమెరికా లేదా ఇతర దేశాల్లో ఆయన చెప్పిన అంశాన్ని అన్వయించుకోవచ్చేమో కానీ భారత ఈవీఎంలు ఏ నెట్‌వర్క్ లేదా మీడియాతో కనెక్ట్ అవని విధంగా డిజైన్‌చేసారన్నారు. వీటికి బ్లూటూత్ వైఫై, ఇంటర్నెట్‌లతో కనెక్టివిటీ ఉండదని, వీటినిరీప్రోగ్రామ్‌చేయడానికి కూడా వీలుండదని అన్నారు. భారత్ తయారుచేసినట్లుగా ఈవీఎంలను ఇతర దేశాలు కూడా రూపొందించుకోవచ్చని రాజీవ్‌చంద్రశేఖర్ అన్నారు. మస్క్ వ్యాఖ్యలపై ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ కూడా స్పందించారు. దేశంలోని ఈవీఎంలను బ్లాక్‌బాక్స్‌లుగా అభివర్ణించారు. ముంబై నార్త్‌వెస్ట్ లోక్‌సభ స్థానం ఫలితాలపై దుమారం రేపిన వార్తలను ఉదహరిస్తూ రాహుల్‌ట్వీట్‌చేసారు. భారత్‌లో ఈవీఎంలు ఒక బ్లాక్‌బాక్స్ వాటిని పరిశీలించడానికి ఎవరి అనుమతి లేదు. మా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి తీవ్రమైనాందోళనలు తలెత్తుతున్నాయని రాహుల్ ఎక్స్‌లో ట్వీట్‌చేసారు. సంస్థలో జవాబుదారీ తనం లోపించినపుడు ప్రజాస్వామ్యం భూటకంగా మారుతుందని అన్నారు. మోసానికిగురవుతున్నదన్నారు. ముంబై నార్త్‌వెస్ట్ లోక్‌సభలో గెలిచిన అభ్యర్థి బంధువులు ఈవీఎంలకు కనెక్ట్‌చేసినఫోన్‌ను ఉపయోగిస్తున్నారంటూ వచ్చిన కథనాల్ని ట్వీట్‌చేసారు. ముంబై నార్త్‌వెస్ట్ లోక్‌సభ శివసేన ఎంపి రవీంద్ర వైకార్ లోక్‌సభ ఎన్నికల్లో 48 ఓట్ల తేడాతో గెలిచారు.

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** నగరంలోని గోషామహల్ నియోజికవర్గం ఎంఎల్‌ఎ (బిజెపి) రాజాసింగ్‌ను ఆదివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేశారు. మెదక్ పట్టణంలో శనివారం రాత్రి ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో తాను అక్కడికి వెళు తున్నట్లు ముంబాయిలో వున్న రా జాసింగ్ ప్రకటించారు. దీనిపై ముందుగానే సమాచారం అందు కున్న పోలీసులు రాజాసింగ్ హైదరాబాద్ రాగానే విమానాశ్రయంలోనే అరెస్టు చేశారు. అనంతరం ఆ యనను వైద్య పరీక్షల నిమిత్తం భద్రత మధ్య మియాపూర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా తన అరెస్టును రాజాసింగ్ ఖండించారు. పోలీసులు ఎలాంటి కారణాలు చూపకుండా తనను అరెస్టు చేయడం అన్యాయమని, తాను ఎట్టి పరిస్థితుల్లో అయినా మెదక్ పట్టణానికి వెళతానని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాజాసిం గ్ పోలీసుల అదుపులో వున్నారు. కాగా రాజాసింగ్ అరెస్టుపై పోలీసు శాఖ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకున్నా ముందస్తు చర్యల్లో భాగంగా ఆయనను అదు పులో తీసుకున్నామని, రాత్రి విడుదల చేస్తామని శంషాబాద్ పోలీసులు తెలిపారు.

## 19 నుంచి ఎపి అసెంబ్లీ?

### స్పీకర్‌గా అయ్యన్న లేదా మండలి

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 19న జరిగే అవకాశాలు ఉన్నట్లు సంబంధిత ఉన్నతాధికార యంత్రాంగం సమాచారం. సీఎం చంద్రబాబు నాయుడు ఈ దిశలో ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారంటున్నారు. అసెంబ్లీ సమావేశం తొలిరోజున ముందు ప్రొటెమ్ స్పీకరుగా గోరంట్ల బుచ్చయ్య చౌదరికి అవకాశం కల్పిస్తారు. తరువాత ఎంఎల్‌ఏ ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉంది. ఆ వెంటనే స్పీకరు, డిప్యూటీ స్పీకరు పదవులకు ఎన్నికలు జరుగుతాయి. టీడీపీ స్పీకరు పదవికి చింతకాయల అయ్యన్న పాత్రుడి పేరును ఖరారు చేసినట్లు చెబుతున్నారు.

# జలదోపిడీని అడ్డుకుంటాం

>> ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులకు అంతే కాకుండా తాగునీటి అవసరాలకు 75.32 టిఎంసిలు, పారిశ్రామికఅవసరాలకు 114.14 టిఎంసిలు మొత్తంగా నీటి వాటా పొందడానికి తెలంగాణకు కృష్ణానది పరివాహక ప్రాంతం ద్వారా సహజంగానే హక్కు సంక్రమించిందనని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు వివరించారు. కెడబ్ల్యుడిటి-2 తీర్పువెలువడే వరకు ఇక నుంచి 50:50శాతం నీరు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పంచుకోవాలని దీనికి ట్రిబ్యునల్‌కూడా మధ్యంతర అనుమతి ఇవ్వడానికి న్యాయనిపుణులు, ఇంజనీర్ అధికారులు సాంకేతిక పరమైన అవకాశాలు సృష్టించుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 12న శాసనసభలో చేసిన తీర్మాణం అనుగుణంగా శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించేదిలేదని తెలిపారు. జలవిద్యుత్‌తోపాటు, కృష్ణానదిపై ఆధారపడిన సాగునీటి వ్యవస్థలకు అవసరాలకు అనుగుణంగా నీటిని స్వేచ్ఛగా వినియోగించుకొందామని అధికారులకు తెలిపారు. ఎన్ఎస్‌పి, శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఏ కాంపోనెంట్‌పై కూడా తెలంగాణ ప్రభుత్వం తన హక్కును వదలు కోదని ఆయన స్పష్టం చేశారు. మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలతో కృష్ణానది ఇతర ఉపనదులపై ఉన్న సమస్యలను చర్చలద్వారా పరిష్కరించుకోవడానికి అనుకూల మార్గాలను సిఎస్ వైద్యానాథన్ మంత్రికి వివరించారు. సుప్రీంకోర్టులో కెడబ్ల్యుడిటి-2 అవార్డు పెండింగ్‌లో ఉండటంతో మంత్రి ఉత్తమ్ సమ్మతి తెలపడమే కాకుండా న్యాయనిపుణులు తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు తీసుకోవాల్సి న చర్యలు కూడా నిర్ధేశించారు. సుప్రీంకోర్టులో ట్రిబ్యునల్‌లో అనుసరించాల్సి న విధివిధానాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దశదిశ నిర్ధేశించారు. కృష్ణానదికి క్యాచ్‌మెంట్ ఏరియా తెలంగాణలో అధికంగా ఉంటుందని అంతేకాకుండా నదీ పరివాహక ప్రాంతం అవసరాలు తీర్చుకోకుండా ఇతర బేసిన్‌లకు నీటిని తరలించడం ఇక కొనసాగకుండా కట్టడి చేయాలని కోరారు..

# 'నీట్' లోపాలు సవరించండి

>> సెంటర్ నుంచి ఎనిమిది మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతోందని ఆయన తెలిపారు. ఒకే సెంటర్‌లో ఇంత మంది విద్యార్థులకు పెద్ద మొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఫలితాలను పది రోజుల ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చుందన్న ఆయన ఈ వ్యవహారం బయటకు రాగానే పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించాల్సి న కేంద్రం ఎందుకు ఈ అంశాన్ని ఇప్పటిదాకా పట్టించుకోలేదని నిలదీశారు. పైగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అంతా సవ్యంగానే జరిగిందంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేయటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

సుప్రీంకోర్టు జోక్యం చేసుకునే వరకు కేంద్రం ఈ అంశాన్ని పట్టించుకోకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. గ్రేస్ మార్కుల విధానమే లేని చోట ఏకంగా 1563 మందికి గ్రేస్ మార్కులు ఎందుకిచ్చారో సమాధానం చెప్పాల్సి న అవసరం ఉందని పేర్కొన్నారు. సాధ్యం కాని విధంగా కొంత మంది విద్యార్థులకు 718,719 మార్కులు రావటం కూడా మొత్తం గ్రేస్ మార్కుల విధానంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కెటిఆర్ పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను ప్రమాదంలోకి నెట్టి ఇప్పుడు వాస్తవాలు బయటకు రాకుండా నానా తంటాలు పడుతున్నారని మండిపడ్డారు. గ్రేస్ మార్కుల అంశమే కాకుండా నీట్ పేపరే లీకైదంటూ వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపంచాల్సి న అవసరం ఉందని అన్నారు. గుజరాత్, బిహార్‌లో పోలీసులు నీట్‌లో అవకతవకలు పాల్పడిన కొంతమందిని అరెస్ట్ చేశారని వరుసు వ్యవహారాలతో నీట్ ఎగ్జామ్ తీరుపై అనుమానాలు బలపడుతున్నాయని కెటిఆర్ పేర్కొన్నారు. గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ ఆరోపణల కారణంగా తెలంగాణ విద్యార్థులు కూడా నష్టపోయే ప్రమాదం ఉందన్న ఆయన వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ఎంపీలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మొత్తం వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించేలా రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు ఎన్డీఏ సర్కారుపై ఒత్తిడి తేవాలని కెటిఆర్ కోరారు. ఇంత జరుగుతున్నా ఇప్పటి వరకు ఒక్కరిపై కూడా కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాల్సి న అవసరం ఉందన్న ఆయన లక్షలాది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన ఈ అంశంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నీట్‌లో జరిగిన అవకతవకల కారణంగా నష్టపోయిన విద్యార్థులకు ఇబ్బంది లేకుండా, వారికి న్యాయం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్డీఏ పాత్రపై అత్యున్నత దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని, పేపర్ లీకేజీలకు పాల్పడిన వారితో పాటు అక్రమంగా లబ్దిపొందిన వారిపై చర్యలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు. దేశంలోని ఎన్నో పోటీ పరీక్షలు ఎన్డీయే ఆధ్వర్యంలోనే జరుగుతున్నందున తాజా పరిణామాలతో ఎన్డీయేపై విద్యార్థులు నమ్మకం కోల్పోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సి న అవసరం ఉందని పేర్కొన్నారు. నీట్‌లో అక్రమాల కారణంగా కష్టపడి చదివిన మన విద్యార్థులకు ఎలాంటి నష్టం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, వారి తరఫున బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని కెటిఆర్ స్పష్టం చేశారు.



ముంబయిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో యోగాసనాలు వేస్తున్న 128 యేళ్ల పద్మశ్రీ స్వామి శివానంద. చిత్రంలో దర్శకుడు సుభాష్ గాయ్ తదితరులు

# టౌన్ ప్లానింగ్ ప్రక్షాళన?

>> ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలకు లెక్కేలేదు. ఒక్కో మున్సిపాలిటీలో వేల సంఖ్యంలో నిర్మాణాలు జరుగుతున్నాయి. నాలాలను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేస్తున్న అధికారులు మాత్రం తమకెందుకు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఒక్కొక్క అక్రమ కట్టడానికి లక్షల చొప్పున వసూలు చేస్తున్నారు.

**పేరుకే టిఎస్‌బిపాస్**

నిర్మాణాల అనుమతుల్లో అవినీతికి మూకుతాడు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన టిఎస్‌బిపాస్ అనుమతుల్లో వేగం పెరిగినప్పటికీ అవినీతిలో కూడా వేగం పెరిగింది. ఆన్‌లైన్ అనుమతులు ఇస్తున్నప్పటికీ, అవినీతి కూడా ఆన్‌లైన్‌లోకి మారింది. అవినీతికి అడ్డుకట్ట వేయాలన్న ప్రధాన లక్ష్యంతో టిఎస్‌బిపాస్‌ను తీసుకుని వచ్చారు. కానీ ఫలితం లేదు. టిఎస్‌బిపాస్ రాకముందే టౌన్‌ప్లానింగ్ విభాగం కేంద్రంగా వ్యవహారం సాగేది. ప్రస్తుతం టిఎస్‌బిపాస్‌లో పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ, మున్సి పల్ అధికారులు అందరూ భాగస్వాములు అయ్యారు. అయితే దరఖాస్తులు ఎక్కడ పెండింగ్ ఉంది అన్న వ్యవహారం ఆన్‌లైన్‌లో తెలుస్తోంది. నిర్లక్ష్యం వహించిన అధికారులకు సైతం గతంలో జరిమానాలు విధించారు.

ఆన్‌లైన్‌లో నిర్లక్ష్యం వహిస్తే జరిమానాలు విధిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణాలకు జరిమానాల బదులు చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న వాదన వినిపిస్తుంది. అక్రమ కట్టడాలు నిర్మించే వారితో పాటు వారిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా సంవత్సరాల తరబడి పాతుకుపోయిన అధికారులను బదిలీ చేస్తే తప్ప కొంత మేర టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ ప్రక్షాళన అయ్యే పరిస్థితులు కనిపించడం లేదు.

# ఆగస్టు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు

>> వసతులు, అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనూ పాత విలువతో పోల్చి అవసరమైతే సవరిస్తారు. స్థానిక పరిస్థితిని బట్టి పెంచే అవకాశం ఉండా లేదా తగ్గించాలా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తారు. పురపాలక, నగరపాలక ప్రాంతాల్లో కొత్తగా చేరిన గ్రామాల్లో స్థానిక విలువను బట్టి క్షేత్రస్థాయి ధరలను ప్రతిబింబించేలా సరవణ చేపడతారు. కాగా, రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ పెంపునకు సంబంధించి ఈనెల 18న రెవెన్యూ, మున్సి పల్, పంచాయతీరాజ్, సర్వే అధికారులతో సమావేశం జరుగనుంది.

ఈనెల 23న మార్కెట్ విలువల సవరణ పూర్తి చేసి 25న పునఃస్స మీక్ష నిర్వహిస్తారు. ప్రాథమికంగా కమిటీ తీసుకున్న నిర్ణయాలను 29న ఆమోదించిన అనంతరం సవరించిన విలువలను జూలై 1వ తేదీన వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు. దీనికి సంబంధించి జూలై 20న సలహాలు, సూచనలు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం అంశాలను పరిశీలించి 31వ తేదీన శాఖ వెబ్‌సైట్‌లో కొత్త ధరల అప్‌డేషన్‌ను ప్రదర్శిస్తారు. ఇక చివరగా సవరించిన ధరలు ఆగస్టు 1వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 17-06-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి పూర్తి,
చిత్త మ.1.50,
వర్జ్యం రా.7.55-9.39,
దు.మ.12.42-1.35, 2) మ.3.20-4.13
శుభ సమయం : ఉ.6.44-7.15,
సా.4.30-5.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. కోపతాపాలకు వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** దీర్ఘకాలిక సమస్యలు వేధిస్తున్న సన్నిహితుల సహాయంతో తీరుస్తారు. భాధ్యతలు పెరుగుతాయి.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇతరుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**సింహం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**కన్య :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. ఊహించని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** బంధువులను కలిసి, ఆనందంగా గడుపుతారు. ధన, వస్తు, లాభాలు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు చికాకు కలిగిస్తాయి. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**మకరం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**కుంభం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**మీనం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## విద్యుత్‌పై ఇక గ్రామసభలు

>> న్యాయ వ్యవస్థ చూసుకుంటుందని తెలిపారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి అనుభవం కలిగిన వారు అని తెలిపారు. 'విచారణకు హాజరు కాము, నేను చెప్పిందే వేదం, శాసనం' అంటే వారికి న్యాయ వ్యవస్థపై నమ్మకం లేదని భావిస్తున్నట్లు తెలిపారు. విచారణకు ఆదేశించడం వరకే ప్రభుత్వం పని ఆ తర్వాత విచారణకు తమకు ఎలాంటి సంబంధం ఉండదు, ఎలా విచారిస్తారు, ఎవరెరిని పిలుస్తారు తమకు తెలియని డిప్యూటీ సిఎం అన్నారు.

గత పదేండ్ల పాటు రాష్ట్రంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జమాబంధీ లేదు. కొంతమంది పెద్దలకు ప్రయోజనం చేకూర్చేందుకు ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. పార్టు బిలోని పెట్టినవి అపహరించేందుకు వెసులుబాటు కల్పించారని డిప్యూటీ సిఎం తెలిపారు. ధరణి సమసనయలపై నిర్ణయం తీసుకుంటామని గతంలోనే చెప్పామని, దానిపై కమిటీ కూడా వేశామని, ఆ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అందరి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత అందరి అభిప్రాయాలు ప్రజలు ముందు పెడతామని డిప్యూటీ సిఎం అన్నారు. దీనికి సంబంధించి సంపూర్ణంగా, పారదర్శకంగా ఉండేలా , ప్రలకు జవాబుదారీగా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు.

## లేఖను సమీక్షిస్తాం

>> అంశాలను గూర్చి తనకు రాసిన లేఖలో ప్రస్తావించిరన్నారు. ఇదే సమయంలో కొన్ని ప్రశ్నలక సమాధానం కూడా ఇచ్చారని ఆయన తెలియచేశారు. కేసీఆర్ లేఖలో ప్రస్తావించిన వివరాలు, అంశాలకు సంబంధించి వాస్తవాలతో సరిపోల్చాల్సి ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే వాస్తవాలను నిర్ధారించుకోవడానికి భారత్ హెవీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్) ప్రతినిధులను కూడా వివరాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తామని పేర్కొన్నారు. తదుపరి లేఖపై ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామని కమిషన్ ఛైర్మన్ నరసింహారెడ్డి పేర్కొన్నారు.

## సివిల్స్ ప్రిలిమ్స్..

>> 5.73లక్షలు హాజరయ్యారు. 2023లో 13లక్షల మందికి 5.50లక్షల మంది పరీక్ష రాశారు. దేశంలోని అత్యున్నత పోస్టులైన ఐఏఎస్, ఐపిఎస్ పోస్టులతో పాటు గ్రూప్-ఏ, గ్రూప్-బి పోస్టుల భర్తీ కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్స్ 2024 ప్రిలిమ్స్ పరీక్ష దేశవ్యాప్తంగా ఆదివారంనాడు నిర్వహించింది. ఈ పరీక్షకు 44వేల మంది హాజరైనట్లు సమాచారం. యుపిఎస్సీ ఫిబ్రవరిలో నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మే 26న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించాలని మొదట నిర్ణయించినప్పటికీ దేశంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జూన్16న పరీక్షతేదిని మార్చారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:16/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 181913
2nd Prize Rs.7000/- 49318
3rd Prize Rs.3500/-
14203 16702 27615 49612 56534
56727 59169 69156 78009 80182
4th Prize Rs.200/-
1197 4714 5725 5757 6060 6324 8300
9187 9256 9716
5th Prize Rs.100/-
0633 1994 4038 5273 5691 5728 6403
6435 7820 9705
6th Prize Rs.50/-
0002 1362 2616 4226 5841 7249 8790
0093 1452 2823 4397 6049 7252 8819
0099 1476 2900 4420 6061 7261 8952
0114 1567 2940 4902 6088 7598 9141
0166 1693 3324 4924 6185 7656 9536
0286 1736 3531 4969 6267 7837 9560
0441 1741 3562 4972 6270 7946 9575
0502 2000 3694 5000 6420 7983 9750
0884 2020 3773 5133 6458 8112 9909
0910 2224 3786 5301 6523 8355 9975
1024 2283 3821 5386 6895 8415
1049 2430 3871 5477 6956 8495
1136 2502 3875 5559 7015 8524
1212 2541 4136 5572 7043 8655
1345 2593 4156 5823 7233 8771

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 921976
2nd Prize Rs.7000/- 00759
3rd Prize Rs.3500/-
04265 11720 14947 23609 43188
72220 77345 78379 83541 93658
4th Prize Rs.200/-
1209 2791 4624 4809 5266 5926 6076
6725 6840 7321
5th Prize Rs.100/-
0252 2591 2908 4596 5303 5895 8256
9200 9324 9540
6th Prize Rs.50/-
0107 1319 3297 4290 5796 7726 9549
0141 2024 3310 4380 5855 7783 9551
0149 2334 3353 4517 6010 7789 9559
0398 2397 3365 4685 6116 7882 9580
0479 2585 3397 4749 6132 7883 9617
0503 2618 3567 4785 6168 7968 9695
0543 2652 3593 4806 6194 8301 9846
0567 2861 3596 4825 6213 8371 9855
0710 3003 3601 4838 6508 8534 9886
0895 3015 3737 4869 6814 8543 9955
1023 3018 3800 4962 6941 8601
1067 3072 3810 5034 6979 8641
1107 3129 3845 5419 6988 8653
1200 3154 3966 5525 7556 8669
1294 3268 4077 5643 7706 8820

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:16/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 272757
2nd Prize Rs.7000/- 05807
3rd Prize Rs.3500/-
05943 20660 25603 43081 47753
63788 76141 84553 85404 99200
4th Prize Rs.200/-
0089 0940 2925 3135 3510 6478 7021
7149 8080 9094
5th Prize Rs.100/-
0194 0449 0725 1835 3924 5036 5056
5853 5897 9914
6th Prize Rs.50/-
0012 1239 3102 4458 5906 6796 8948
0126 1330 3181 4697 5911 6876 9051
0133 1652 3240 4724 5950 6896 9370
0233 1720 3266 4766 6052 7145 9453
0380 2023 3331 4797 6124 7163 9458
0465 2138 3371 4955 6161 7290 9676
0498 2222 3393 4969 6308 7410 9705
0547 2233 3773 5240 6340 7606 9744
0592 2320 3947 5360 6410 7902 9772
0597 2670 4034 5421 6514 8010 9927
0604 2711 4098 5426 6525 8207
0636 2991 4099 5649 6568 8575
0845 3003 4290 5710 6714 8623
1108 3044 4401 5763 6750 8705
1143 3051 4422 5833 6787 8868

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 324199
2nd Prize Rs.7000/- 02670
3rd Prize Rs.3500/-
00368 07963 33073 39716 45174
51099 74156 77529 79259 89795
4th Prize Rs.200/-
0464 3617 4211 5116 7134 7165 7491
8700 8746 9235
5th Prize Rs.100/-
1202 1274 3289 5273 5288 7117 7153
8487 8489 9044
6th Prize Rs.50/-
0044 2017 3601 5543 6799 7769 8955
0689 2120 3733 5596 6817 7778 8996
0756 2193 4038 5652 6940 7822 9125
1050 2201 4239 5701 6987 7850 9148
1052 2204 4256 5808 7030 8089 9283
1182 2228 4339 5886 7254 8098 9310
1486 2375 4395 5945 7425 8141 9737
1633 2399 4545 5976 7451 8205 9750
1670 2499 4588 5997 7483 8479 9870
1711 2544 4626 6307 7521 8597 9878
1719 2697 4658 6355 7558 8609
1735 2710 4829 6513 7564 8699
1746 3277 4991 6569 7567 8709
1879 3382 5294 6684 7574 8849
1933 3447 5313 6706 7614 8868

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:16/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 116343
2nd Prize Rs.7000/- 76735
3rd Prize Rs.3500/-
12708 16898 22635 24576 27949
40169 45758 49481 75441 80107
4th Prize Rs.200/-
0600 0756 1395 2901 3017 4060 5135
5573 6565 7276
5th Prize Rs.100/-
3481 4496 4788 5036 6182 6419 8136
8147 8501 9258
6th Prize Rs.50/-
0045 1187 2678 4552 6285 7783 9231
0175 1250 2905 4905 6352 7789 9292
0234 1337 3102 4948 6368 7824 9356
0336 1498 3313 5098 6402 7835 9372
0385 1532 3388 5205 6613 7860 9418
0434 1752 3409 5494 6704 7887 9524
0524 1797 3511 5695 6891 8141 9539
0585 1812 3712 5696 6995 8329 9661
0730 1881 3963 5750 7029 8389 9739
0777 1915 4051 5825 7125 8406 9942
0807 2056 4057 5855 7196 8674
1059 2325 4175 5898 7311 8702
1110 2326 4325 5999 7368 8753
1116 2560 4471 6217 7655 8960
1185 2674 4524 6229 7723 9027

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 863805
2nd Prize Rs.7000/- 98291
3rd Prize Rs.3500/-
02955 06878 14387 22380 25059
57755 60637 82102 87501 89172
4th Prize Rs.200/-
1089 1210 1426 1512 2838 4772 5546
6718 7235 9169
5th Prize Rs.100/-
1225 2162 4424 5392 5405 6272 8067
8171 9180 9389
6th Prize Rs.50/-
0022 1660 3728 5432 6597 8488 9204
0034 1684 3765 5437 6775 8516 9288
0122 1881 3879 5453 6804 8541 9495
0206 1923 4093 5619 6941 8560 9503
0232 1961 4285 5632 7169 8591 9511
0382 2098 4405 5645 7180 8640 9551
0459 2295 4645 5676 7218 8652 9700
0607 2484 4814 5705 7330 8705 9716
0625 2836 4838 5706 7537 8735 9749
0749 2850 4887 5832 7585 8788 9809
0919 2982 4924 6063 8222 8857
0922 3133 4967 6206 8226 8876
1184 3433 5084 6441 8261 8921
1238 3593 5169 6455 8438 9001
1585 3634 5193 6511 8444 9013

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:16/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 438202
2nd Prize Rs.7000/- 51410
3rd Prize Rs.3500/-
15718 25334 36562 51136 53326
59789 71307 84255 92560 94890
4th Prize Rs.200/-
0740 1983 2235 2826 3540 5173 5560
8904 9406 9475
5th Prize Rs.100/-
0546 0575 1032 1213 5119 5488 6764
6997 9101 9970
6th Prize Rs.50/-
0058 1776 3779 5170 6819 8004 9320
0117 1810 3818 5184 6840 8053 9412
0346 1898 3927 5304 6885 8157 9456
0371 2020 4031 5322 7103 8242 9517
0405 2140 4230 5402 7408 8511 9540
0529 2414 4263 5516 7550 8648 9707
0573 2787 4316 5597 7612 8717 9752
0774 2877 4438 5667 7639 8718 9831
0887 3032 4455 5972 7646 8819 9838
1182 3263 4510 6003 7680 8866 9895
1379 3268 4642 6405 7681 8929
1484 3466 4643 6407 7715 8975
1546 3668 4743 6414 7740 8998
1756 3697 4977 6521 7843 9064
1757 3732 5090 6787 7920 9309

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 685718
2nd Prize Rs.7000/- 01678
3rd Prize Rs.3500/-
08582 10429 35973 49131 53512
55617 57861 78630 81087 98985
4th Prize Rs.200/-
0027 0516 1214 2086 4423 4664 6089
6475 7442 8159
5th Prize Rs.100/-
0395 2744 2949 4344 5002 7559 8412
8469 9159 9557
6th Prize Rs.50/-
0075 1257 2565 4078 5989 7599 9054
0137 1336 2586 4197 6106 7706 9157
0153 1433 2619 4257 6139 7921 9161
0329 1501 2631 4352 6328 8117 9316
0366 1890 2638 4366 6587 8160 9397
0375 1905 2781 4421 6620 8167 9416
0393 2016 2953 4483 6699 8238 9476
0550 2223 3013 4702 6818 8409 9651
0710 2270 3050 4883 6920 8444 9749
0801 2343 3108 5178 7036 8600 9849
0802 2379 3644 5431 7152 8888
1014 2443 3753 5719 7359 8933
1033 2463 3802 5911 7422 8936
1117 2529 3830 5922 7448 8970
1132 2549 3879 5942 7517 8987

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:16/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 132528
2nd Prize Rs.7000/- 48731
3rd Prize Rs.3500/-
05610 12793 16598 22007 39498
42820 44003 54713 67173 71948
4th Prize Rs.200/-
0551 1366 1383 1447 2026 2705 3477
6063 6155 7687
5th Prize Rs.100/-
0285 1204 2285 2776 3279 4392 4761
5070 8135 9298
6th Prize Rs.50/-
0122 1880 3419 5111 6125 7993 8941
0334 1912 3604 5379 6228 8190 8962
0417 2032 3611 5585 6436 8206 8987
0465 2183 3677 5589 6708 8244 9078
0607 2241 3752 5592 6739 8290 9129
0632 2447 3839 5632 6779 8346 9246
0707 2532 4194 5644 6809 8609 9325
0717 2566 4358 5680 6829 8665 9354
1161 2575 4462 5704 6902 8681 9587
1252 2654 4522 5727 6987 8691 9643
1281 2677 4675 5844 7362 8702
1588 3095 4823 5948 7425 8727
1688 3104 4855 5990 7755 8868
1862 3122 4864 5994 7759 8880
1863 3232 4922 6067 7981 8897

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 556574
2nd Prize Rs.7000/- 36610
3rd Prize Rs.3500/-
12298 24671 41058 42461 55196
62669 74967 87745 94307 96368
4th Prize Rs.200/-
2736 3241 5354 6732 6808 7362 8223
8899 9281 9655
5th Prize Rs.100/-
1315 1675 1954 4551 6688 6904 7291
7557 7992 8582
6th Prize Rs.50/-
0136 1416 2668 4385 6315 7495 8989
0137 1628 2675 4399 6430 7565 9061
0207 1643 2745 4404 6549 7700 9139
0286 1683 2773 4588 6611 7834 9231
0347 1698 2924 4789 6703 7943 9270
0569 1712 2928 4830 6709 7964 9349
0832 2011 2956 4867 6749 7970 9452
0877 2080 3000 5005 6773 8130 9522
0891 2101 3071 5166 6856 8134 9823
1112 2152 3488 5234 6865 8496 9861
1178 2201 3750 5801 7006 8563
1223 2415 3796 5805 7119 8685
1251 2480 3848 5878 7125 8704
1256 2629 4122 5965 7205 8790
1300 2659 4261 6015 7249 8868

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:16/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 742123
2nd Prize Rs.7000/- 75744
3rd Prize Rs.3500/-
18674 29100 29909 31666 42352
42835 53996 75178 86404 97208
4th Prize Rs.200/-
0437 1329 2388 2601 3484 7180 8845
8987 9087 9364
5th Prize Rs.100/-
1251 2867 3817 4067 6022 6037 6562
7128 8418 9739
6th Prize Rs.50/-
0098 1576 2497 4201 6216 7676 9008
0101 1579 2585 4798 6223 7819 9142
0251 1588 2686 5009 6303 8062 9228
0295 1601 2879 5039 6332 8148 9454
0351 1612 2916 5053 6397 8271 9553
0425 1728 3153 5084 6430 8504 9606
0439 1730 3263 5167 6496 8610 9701
0453 1836 3449 5258 6738 8766 9784
0464 2001 3536 5621 6844 8767 9845
0662 2077 3691 5868 6983 8768 9867
0663 2122 3791 5977 7049 8808
1075 2199 3804 6054 7210 8813
1116 2441 3879 6071 7253 8853
1159 2455 4040 6095 7479 8890
1555 2476 4159 6206 7548 8960

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 574836
2nd Prize Rs.7000/- 17985
3rd Prize Rs.3500/-
17611 28801 39140 41425 52478
63816 74717 85528 96349 96931
4th Prize Rs.200/-
0528 0853 1900 2345 2604 3060 4642
5817 9435 9743
5th Prize Rs.100/-
0508 2749 3157 3858 5563 6618 7700
8566 9653 9896
6th Prize Rs.50/-
0426 2369 3666 4787 5949 6995 8364
0663 2489 3769 4795 6040 7239 8367
0666 2710 4072 4830 6104 7317 8651
0741 2777 4099 5116 6142 7319 9003
0843 2843 4108 5236 6201 7328 9061
1206 2931 4226 5339 6260 7349 9091
1354 3103 4340 5364 6294 7362 9123
1358 3148 4355 5435 6304 7514 9508
1436 3199 4366 5509 6514 7643 9652
1574 3272 4436 5546 6525 7838 9683
1969 3287 4452 5576 6614 7849
2030 3373 4563 5599 6663 7853
2087 3456 4577 5719 6694 7960
2186 3633 4722 5772 6764 8146
2324 3635 4750 5903 6989 8250

# సిసిఎస్ ప్రక్షాళనకు శ్రీకారం

## 12 మంది ఇన్‌స్పెక్టర్లు, నలుగురు ఎస్ఐలపై కొత్వాల్ వేటు

## మల్టీ జోన్-2కు బదలీ చేస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** నగర నేర పరిశోధనా విభాగం (సెంట్రల్ క్రైం స్టేషన్, సిసిఎస్)ను ప్రక్షాళన చేసేందుకు కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నడుం బిగించారు. ఇంతకు ముందు పంజాగుట్ట పోలీసు స్టేషన్ సిబ్బందిని మూకుమ్మడిగా బదిలీ చేసి సంచలనం రేపిన కమిషనర్ తాజాగా సిసిఎస్‌లో ఒక ఎసిపి మరో ఇ న్‌స్పెక్టర్ అవినీతి, అక్రమాలకు పాల్పడి ఎసిబికి పట్టుబడిన నేపథ్యంలో ఈ విభాగాన్ని చక్కదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. పది రోజుల క్రితం ఎసిని ఉమామహేశ్వర రావు ఏకంగా ఐదు కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తుల కేసులో దొరికిపోగా ఇన్‌స్పెక్టర్ సుధాకర్ సిసిఎస్ ఎదురుగా పార్కింగ్ ప్రాంతంలో ఫిర్యాదిదారుడి నుంచి మూడు లక్షల రూపాయలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ రెండు ఉదంతాలు సిసిఎస్ పరువును బజారు పాలు చేశాయి. ఎసిపి ఉమామహేశ్వర రావు విషయానికి వస్తే ఆయన కీలకమైన సాహితీ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ కంపెనీ గోల్‌మాల్ కేసును పర్యవేక్షిస్తున్నారు. మూడు వేల కోట్ల రూపాయలకు పైగా అమా యకుల నుంచి రియల్ ఎస్టేట్ పేరిట లూటీ చేసిన సాహితీ ఇన్‌ఫ్రా కంపెనీ చీటింగ్ కేసును పర్యవేక్షించిన ఎసిపి ఉమామహేశ్వరరావు బాధితుల పక్షాన కాకుండా మో సం చేసిన నిర్వాహకుల పక్షం వహించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని సాహితీ ఇన్‌ఫ్రా బాధితులు స్వయంగా ఉన్నతాధికారులకు వెల్లడించడం గమనార్హ ం. ఉమామహేశ్వర రావు విషయం ఇలావుంటే ఇన్‌స్పెక్టర్ సుధాకర్ ఏకంగా సిసిఎ స్ ఎదుటే మూడు లక్షల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోగా చి వరి నిమిషంలో ఎసిబి అధికారుల నుంచి తప్పించుకుని పారిపోయేందుకు విఫలయత్నం చేశాడు. రోడ్డుపై కొద్దిదూరం పరిగెత్తగా ఎసిబి అధికారులు వెంటాడి పట్టుకు న్నారు. ఈ ఘటన కూడా సంచలనం రేపింది. ఈ రెండు ఘటనలు ఎలావున్నా సిసిఎస్‌లో పనిచేస్తున్న పలువురు ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లపై అనేకరకాల అవినీతి ఆరోప ణలు వున్నాయి. అసలు ఈ విభాగంలో బదిలీపై వస్తున్న వారిలో అనేక మంది అంతకు ముందు ఎసిబికి పట్టుబడ్డ వారు లేదా అక్రమాస్తుల కేసులో అరెస్టయిన వా రు, అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయిన వారే ఎక్కువగా వుండడం విశేషం. అవినీతి, అక్రమాలకు అలవాటుపడ్డ వారు సవ్యంగా వుండాలనుకోవడం ఉన్నతాధికా రుల అత్యాశే అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. గతంలో ఏకంగా సిసిఎస్‌తో పాటు సిట్ బాస్‌గా పనిచేసిన అదనపు సిపిపైనే తీవ్రమైన అవినీతి ఆరోపణ లు రావడం అప్పట్లో సంచలనం రేపింది. దీనిపై నాటి పోలీసు కమిషనర్ సదరు అదనపు పోలీసు కమిషనర్‌పై స్వయంగా విచారణ చేసి, ఆయనను బదిలీ చేయించ డం అప్పట్లో సంచలనం రేపింది. సాక్షాత్ ఐజి స్థాయిలో వున్న అదనపు సిపిపైనే అవినీతి ఆరోపణలు వస్తే ఎసిపి, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలపై రావడంలో వింత ఏముం టుందో అందరికి తెలిసిందే. ఇక గతంలో సిసిఎస్‌కు చెందిన అనేక మంది ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు ఇతర సిబ్బంది ఎసిబికి రెడ్ హ్యాండెడ్‌గా లేదా ఆదాయానికి మించి ఆ స్తులు కలిగిన కేసుల్లో దొరికిపోయిన ఉదంతాలున్నాయి. దీని తరువాత సిసిఎస్‌లో బదిలీపై వస్తున్న వారిపై కొంతకాలం నిఘా వుండేది. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు శాఖలో కొత్తగా అనేక విభాగాలు ఏర్పాటు కావడం, అదనపు పోస్టులు నియామకమవడంతో నిఘా చాలా వరకు తగ్గింది. ఈ క్రమంలోనే సిసి ఎస్‌లో మళ్లీ అక్ర మార్కులు కాలర్ ఎగురవేయసాగారు. అయితే సిటీ కొత్వాల్‌గా కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి బాధ్య తలు చేబట్టిన తరువాత అక్రమార్కులపై వరు సగా చర్యలు తీసుకోసాగారు. ఇందులో ముం దుగా చెప్పాల్సింది పంజాగుట్ట పోలీసు స్టేషన్ గురించి. బోధన్ మాజీ ఎంఎల్ఎ షకీల్ తనయు డు రాహిల్ హిట్ అండ్ రన్ కే సులో అతనికి బదులు మరొకరిని అరెస్టు చేసిన ఘటన, ఈ సందర్భంగా ఇక్కడి పోలీసులు వ్యవహరించిన శైలి వివాదాస్పదం కావడంతో మొత్తం సిబ్బందిని కమిషన ర్ మూకుమ్మడిగా బదిలీ చేశారు. సిటీ పోలీసు విభాగంలో పోలీసుస్టేషన్ సిబ్బందిని మూకుమ్మడిగా బదలీ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఆ తరువాత ప్రస్తుతం సిసి ఎస్‌లో అక్రమార్కుల భరతం పట్టేందుకు సిపి చర్యలు తీసుకోసాగారు. సిసిఎస్‌లో 12 మంది ఇన్‌స్పెక్టర్లు, నలుగురు ఎస్ఐలను ఉన్న పళంగా బది లీ చేయడంతో పాటు వీరిని మల్టీ జోన్ 2కు రిపోర్టు చేయాలని ఆయన ఆదేశించారు. కాగా ఈ బదిలీల తరువాత సిసిఎస్‌లో మరికొందరిపైనా వేటు పడే వీలుందని తెలుస్తోంది. దీని తరువా తైనా సిసిఎస్ దారికి వస్తుందో? లేదో? చూడాలి.

# ఆ మేక ఖరీదు రూ. 7.50 లక్షలు!

## బక్రీద్ పండుగకు భారీగా జీవాల అమ్మకాలు

**లక్నో, జూన్ 16:** బక్రీదు పండుగ ఈ నెల 17న జరగనుంది. ముస్లిం సోదరులు జరుపుకొనే ఈ పర్వదినం సందడి అప్పుడే మొదలైంది. ఈద్ ఉల్ జుహా, బక్రీద్, ఈద్ ఖుర్బాన్, ఖుర్బాన్ బైరామీ వంటి పేర్లతో ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగను త్యాగానికి ప్రతీకగా భావిస్తారు. ఖుర్బానీ ఇవ్వడం ఈ పండుగ ప్రత్యేకత. మాంసాన్ని దానం చేయడం కూడా ఆనవాయితీగా వస్తుంది. హైదరాబాద్‌లో ఈ పండగ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రార్థనలు నిర్వహించే మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. అలాగే మసీదులు, ఈద్గాలకు దారితీసే మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ఇక బక్రీదు సందర్భంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గొర్రెలు, మేకల అమ్మకాలు ఊపందుకున్నాయి. ఈ గొర్రెలు, మేకల కొనుగోలు కోసం ముస్లింలు బారులు తీరుతున్నారు. ఫలితంగా వాటి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

సాధారణ రోజులతో పోల్చుకుంటే బక్రీద్ సందర్భంగా వీటి రేట్లు రెట్టింపు



అవుతున్నాయి. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో గొర్రెలు, మేకల రేట్లు రికార్డు ధరలు పలుకుతున్నాయి. ఒక్కో మేక రూ. 50 వేల నుంచి 7లక్షల 50 వేల వరకు అమ్ముడవుతున్నాయి.

తాను పెంచిన రాఫ్తార్ అనే ఓ మేకను రూ. 7 లక్షలకు విక్రయించినట్లు సయ్యద్ షాదాబ్‌అలీ అనే వ్యాపారి తెలిపారు. దీని బరువు 155 కిలోలు. అలాగే షాన్-ఎ-భోపాల్ అనే మరో మేకను నాలుగు లక్షల రూపాయలకు విక్రయించానని వెల్లడించారు. ముంబై, పుణె, నాగ్‌పూర్, రత్నగిరి, అహ్మదాబాద్, సూరత్, భరూచ్, రాజ్‌కోట్ వంటి నగరాలకు తాను గొర్రెలు, మేకలను అమ్ముతుంటానని చెప్పారు. ఇప్పుడు మరో మేకను రూ. 7,50,000 లకు అమ్మకానికి ఉంచినట్లు తెలిపారు.

# తుంగభద్రకు జలకళ తెచ్చిన రుతుపవనాలు

## సుంకేశుల నుంచి నీటి విడుదలకు శుభారంభమైన వానకాలం

## జూరాలకు పెరుగుతున్న జలప్రవాహం

## 6.27 టిఎంసిలకు చేరుకున్న నీటి నిల్వ

**హైదరబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతుండటంతో కర్ణాటక, మహారాష్ట్రాలో ఎగువన కురుస్తున్న వర్షాలతో కృష్ణా,తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో ఈ ఏడాది జలకళ సంతరించుకే శుభసంకేతాలు వెలువడుతున్నాయి. నైరుతి రుతుపవనాలు వర్షించడం ప్రారంభించిన తొలి పదిరోజుల్లోనే తుంగభద్ర నదికి వరద ప్రవాహం పెరగడంతో రాజోలి శివారులోని సుంకేశుల రిజర్వాయర్‌కు చెందిన రెండు గేట్లను కూడా ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం ప్రారంభించారు.

సుంకేశుల రిజర్వా యర్‌లోకి ఎగువ నుంచి 18500 కూసెక్కుల నీరు వస్తుండటంతో రెండు గేట్లను ఒక మీటరు వరకు ఎత్తి 8500 క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేశారు. సుంకేశులలో గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 1.20 టిఎంసిలు. ప్రాజెక్టులో 292 మీటర్లు ఎత్తులో నీటిని నిల్వచేసే అవకాశం ఉంది. ప్రస్తుతం అందులో 291.50 మీటర్ల వరద వచ్చి చేరుతున్నది.ప్రస్తుతం 1.10 టిఎంసి నీరు నిల్వ అయినది.

**జూరాలకు పెరిగిన వరద**

కృష్ణానదిపై కురువాపూర్‌లో 1,045 గరిష్ఠ అడుగులతో నీటిని నిల్వ చేసు కొనేందుకు నిర్మించిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు నీటివరద పెరుగుతోంది.

11.94 టిఎంసిలనీటి ఉన్న జూరాల ప్రాజెక్టుకు శనివారం ఉదయం 9,560 కూసెక్కుల నీటి ప్రవాహం ఎగువనుంచి వస్తున్నది ప్రస్తుతం 6.27 టిఎంసిల నీరు జూరాలకువచ్చిచేరింది. ఇలాగే వరద మరో రెండు రోజులు కొనసాగితే 9.657 టిఎంసిల నీరు జలాశయంలోకి వచ్చిచేరుతుందని ప్రాజెక్టు ఇంజనీరు అధికారులు అంచనా వేస్తున్నారు. వరద ఆశించిన మేరకు ఉండటంతో నెట్టం పాడు, భీమా, కోయల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలకు 1,504 కూసెక్కుల నీటిని కూడా తరలిస్తున్నారు.

# గంగానదిలో పడవ మునక

## ఆరుగురి ఆచూకీ గల్లంతు

**పాట్నా, జూన్ 16:** బీహార్‌లో ఘోరవిషాదం చోటు చేసుకుంది. పాట్నాలోని ఉమా నాథ్‌గంగా ఘాట్ సమీపంలో ప్రయాణికులతో వెళుతున్న పడవ గంగానదిలో మునిగిపోయింది. ఆదివారం ఉదయం 9.15 గంటల ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురి జాడ గల్లంతయింది. పడవలో దాదాపు ఒకే కుటుం బానికి చెందిన 17 మంది ప్రయాణిస్తుండగా పడవ తల్లకిందులైనట్టు బార్హ్ సబ్‌డివిజనల్ అధికారి తెలిపారు. ఉమానాథ్ ఘాట్ నుంచి దయారాకు ప్రయా ణిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు 11 మందిని ప్రాణాలతో రక్షించారని ఆరుగురి జాడ ఇంకా తెలియలేదని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్ కూడా రంగంలోకి దిగింది. ఉమానాథ్ గంగాఘాట్ సమీపంలోనే ఈ పడవ మునిగి పోయిన ఘటన చోటుచేసుకుంది.

# ఫీజు రియింబర్స్‌మెంట్‌ను సర్కార్ పూర్తిస్థాయిలో అమలు చేస్తుంది: స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్కొ న్నారు. ఆర్థిక పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎంఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో మెరిట్ విద్యార్థులకు స్పీకర్ చెక్కులను అందజేశారు. 90శాతం పైగా మార్కులు సాధించిన 100 మంది టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు రూ.10వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం స్పీకర్ మాట్లాడు తూ... ఈ తోడ్పాటు వల్ల విద్యార్థులు ఉన్నత చదువులో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం... ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించక పోవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బం దులు పడ్డారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం తరఫున కూడా విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు.

# ముస్లిం సోదరులకు సిఎం రేవంత్‌రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్(ఈద్ ఉల్ అజ్) పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రవక్తల అచంచలమైన దైవ భక్తి,త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు.

తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని సిఎం అభిప్రాయపడ్డారు.

**దాతృత్వానికి ప్రతీక బక్రీద్: మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** భక్తి, త్యాగం, దాతృత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ అని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని మంత్రి కొండా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అల్లాపై విశ్వాసంతో జీవిస్తే అంతా మంచే జరుగుతుందని చాటిచెప్పడానికి తండ్రీ కొడుకులైన హజరత్ ఇబ్రహీం, ఇస్మాయిల్‌ల జీవిత చరిత్ర సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉన్న దాంట్లో ఇతరులకు పంచిపెట్టమని బక్రీద్ పండుగ అందించే స్ఫూర్తి గొప్పదన్నారు. భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ముస్లింలకు పిలుపునిచ్చారు. అల్లా దయ ఈ రాష్ట్ర ప్రజలపై ఉండాలని మంత్రి సురేఖ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

**ముస్లిం సోదరులకు కెసిఆర్ శుభాకాంక్షలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** త్యాగనిరతి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖరరావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందిం చాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని కెసిఆర్ తెలిపారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.

# బిసి స్కాలర్‌షిప్ నిమిత్తం 387.51 కోట్లు విడుదల

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వెనుకబడిన తరగతుల విద్యార్థుల ఉపకార వేతనాల నిమిత్తం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు 387.51 కోట్ల రూపాయల మేర నిధులను విడుదల చేస్తున్నట్లు బిసి సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను తొలి క్వార్టర్ కింద విడుదల చేయడం జరిగిందని తెలిపింది. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో పాత బకాయిలు క్లియర్ చేయ నున్నట్లు వెల్లడించింది. కాగా ఇదే సమయంలో బోవర్ సిస్ విద్యా నిధి పథకం కింద మరో 15 కోట్ల రూపాయలకు పరిపాలనాపరమైన అనుమతులు ఇస్తూ బిసి సంక్షేమ శాఖ మరో ఉత్తర్వులు విడుదల చేసింది.

# పాలమూరు సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సహకార అర్బన్ బ్యాంకులకు ఎన్నికల ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగా పాలమూరు సహకార అర్బన్ బ్యాంక్ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు సహకార శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 18వ తేదీ నుండి 20వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ నామినేషన్లను స్వీకరించనున్నారు. 21వ తేదీన నామినేషన్ల పరిశీలన, 22న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. ఇక ఎన్నికలు ఈ నెల 27 ఉదయం 8 గంటల నుండి సాయం త్రం 5 గంటల వరూ పోలింగ్ జరుగుతుంది.

# అల్లుడిని కొట్టిచంపిన మామ

## గద్వాల్ జిల్లా ఉండవల్లిలో ఘటన

**అలంపూర్, జూన్ 16, ప్రభాతవార్త :** కూతురిని బాధ పెడుతున్నాడని అల్లుడిని మామ అతి కిరాతంగా రాళ్లతో కొట్టి చంపిన ఘటన గద్వాల జిల్లా ఉండపల్లి మండల కేంద్రంలోని శనివారం రాత్రి చోటుచేసుకుంది. అందుకు సంబంధించి సీఐ రవి బాబు తెలిపిన వివరాల ప్రకారం. ఏపీ కర్నూల్‌కు చెందిన చాకలి దేవేందర్‌కు ఉండపల్లి మండల కేంద్రానికి చెందిన చాకలి మద్దిలేటి కుమార్తె మహేశ్వరితో ఐదేళ్ల క్రితం వివాహం జరుగగా వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెళ్లై రెండేళ్ల నుంచి దేవేందర్ మద్యానికి అలవాటు పడి తరచూ భార్యతో గొడవ పడే వాడని తెలిపారు. ఈ కారణంగా మహేశ్వరి తల్లిగారింట్లోనే ఉంటోంది. అయితే శనివారం రాత్రి ఉండవల్లిలోని అత్తగారింటికి దేవేందర్ మద్యం సేవించి రాగా మామ అల్లుళ్ళ మధ్య గొడవ జరిగిందని ఈ క్రమంలోనే వాళ్ళ మామ రాత్రి 12 గంటల సమయంలో దేవేందర్ ని అక్కడే ఉన్న రాయితో తల పై కొట్టి హత్య చేశారని సీఐ వెల్లడించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో ఐదురోజులపాటు వానలు.. ఎల్లో అలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణలో రాగల ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్,నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. అలాగే ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో అసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ,సూర్యాపేట,మహబూబాబాద్, రంగారెడ్డి,హైదరాబాద్,మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డిన జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈనెల 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించింది.

# సైబర్ బాధితులకు రూ.31 కోట్లు అందజేత

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపు తున్న సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ క్రమంలో నేరగాళ్లు కాజేసిన సొమ్మును జప్తు చేయడంతో పాటు వీటిని బాధితులకు అందజేయడలోనూ క్రియాశీలకంగా వ్యవహరించసాగింది. ఇటీవల కొన్ని నెలల వ్యవధిలో సైబర్ నేరగాళ్ల బ్యాంకుల ఖాతాలలో జప్తు చేసిన 31.29 కోట్ల రూపాయలను బాధితులకు లోక్ అదాలత్ ద్వారా అందజేసినట్లు ఈ విభాగం అదనపు డిజి శిఖా గోయల్ ఆదివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

సైబర్ నేరాలకు సంబంధించి బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేసి, నేరగాళ్ల బ్యాంకు ఖాతాలలో వున్న నగదును జప్తు చేస్తున్నామని, అనంతరం వీటిని లోక్ అదాలత్ ద్వారా బాధితులకు అందజేస్తున్నామని ఆమె తెలిపారు.

సైబర్ నేరాలపై ప్రజలు మరింత అవగాహన పెంచుకుని, అప్రమత్తంగా వుండాలని ఆమె కోరారు. ఇప్పటి వరకు 5142 పిటిషన్లకు సంబంధించి 31.29 కోట్ల రూపాయలను బాధితులకు అందజేసినట్లు శిఖా గోయల్ తెలిపారు.

# ఎపి మాజీ సిఎం జగన్ ఇంటి ముందు నిర్మాణాల కూల్చివేతకు ఆదేశాలిచ్చిన అధికారి బదలీ

## సాధారణ పరిపాలనా విభాగంలో రిపోర్ట్‌కు ఆదేశం

**హైదరాబాద్ (పంజగుట్ట), జూన్ 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని లోటస్‌పాండ్ భవనం, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇంటిముందు నిర్మాణాలను కూల్చివేత ఘటనలో ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడేపై వేటుపడింది. హేమంత్‌ను సాధారణ పరిపాలనా విభాగానికిఅటాచ్ చేస్తూ జీహెచ్ఎంసీ ఇన్‌చార్జ్ కమీషనర్ ఆమ్రపాలీ ఆదేశాలు జారీచేశారు. కాగా జగన్ ఇంటి ముందు నిర్మాణాల కూల్చివేత అంశం రెండు తెలుగు రాష్ట్రాలలో చర్చనీయాంశంగా మారడంతో ఏం జరిగిందోనని ప్రభుత్వ వర్గాలు ఆరా తీశాయి. వెంటనే గ్రేటర్ కమీషనర్ ఆమ్రపాలీ పూర్తి వివరాలు తెప్పించుకుని కూల్చివేతల గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు, అయితే కూల్చివేతల అంశంపై జోనల్ కమీషనర్ హేమంత్ ఉన్నతాధికారులతో చర్చించకుండా, కనీసం సమాచారం ఇవ్వకుండా కూల్చివేత ప్రక్రియ సాగించడంతో ఉన్నతాధికారులు ఈ విషయంలో సీరియస్‌గా రియాక్ట్ అవడం జరిగింది. సున్నితమైన విషయాలపై నిర్ణయాలు తీసుకునే సందర్భంలో కిందిస్థాయి అధికారులు కనీసం ఉన్నతాధికారుల సలహా అయినా తీసుకుంటారు. కానీ ఇవేమీ పాటించకుండా అవి అక్రమ నిర్మాణాలు అయినా సరే కూల్చివేతకు ఆదేశాలు ఇచ్చి ఇపుడు బదిలీ దాకా హేమంత్ తెచ్చుకున్నారని జీహెచ్ఎంసీ అధికారులు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# బెల్టు దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

## 96.50 లీటర్ల మద్యం జప్తు, ఐదుగురి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** నగరంలో మద్యం దుకాణాలకు అనుబం ధంగా ఆయా ప్రాంతాలలో గల బెల్టు దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు వరుసగా దాడులు చేశారు. ఈ సందర్భంగా బెల్టు దుకాణాల నిర్వాహకులు ఐదుగురిని అరెస్టు చేయడంతో పాటు 96.50 లీటర్ల మ ద్యం సీసాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. నగరంలో మద్యం దుకాణాల కు అనుబంధంగా పలుచోట్ల బెల్టు దుకాణాలు వుండడం తెలిసిందే. వీటివల్ల ఆయా ప్రాంతాలలో జరిగే న్యూసెన్స్ వల్ల ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు కూడా విదిత మే. దీనిపై ప్రజల నుంచి అందిన ఫిర్యాదు మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు నగరంలోని కుల్సుంపురా, ఛత్రినాక, ముషీరాబాద్, కాచిగూడ పోలీసు స్టేషన్ల పరిధుల్లో శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు దాడిచేశారు. కుల్సుంపురాలో ఒకటి, ఛత్రినాకలో రెండు, కాచిగూడలో ఒక బెల్టు దుకాణంపై దాడిచేశారు. దాడుల సందర్భంగా కార్వాన్‌లో వినీత్ సింగ్ (21), అలియాబాద్‌లో కురాడి సచిన్ (24), దుర్గం చంద్రశేఖర్ (18), ఫూల్‌బాగ్ చమన్ ప్రాంతంలో రవి కుమార్ (28) , వారాసిగూడలో రత్నాల రాజు (27) అనే ఐదుగురిని అరెస్టు చేశారు. వీరి వద్ద మొత్తం 242 బాటిళ్లలో గల 96.50 లీటర్ల మద్యం సీసాలు పట్టుబడ్డాయి. వీటి వి లువ లక్షా 12 వేల రూపాయలుగా తేలింది. ఇవన్నీ పలురకాల బ్రాండ్లవి కావడం గమనార్హం. టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస్ రావు నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి. పట్టుబడ్డ నిందితులను ఆయా ప్రాంతాల పోలీసులకు అప్పగించారు. బెల్టు దుకాణాల నిర్వాహకులు తమ దందాలను వెంటనే మానుకోవాలని డిసిపి పెరుమాళ్ కోరారు.

# గనుల వేలంలో తెలంగాణకు డెడ్‌లైన్

## నెలాఖరులోగా నిర్వహించాలన్న కేంద్రం

## లేకుంటే తామే రంగంలోకి దిగుతామని స్పష్టీకరణ

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** గనుల వేలం విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర ఉదాశీన వైఖరి అవలం బిస్తోందని కేంద్రం తీవ్ర అసంతృప్తితో ఉంది. గత 9 ఏళ్లలో ఏ ఒక్క మినరల్ బ్లాక్‌కూ వేలం నిర్వహించ లేదని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో గనుల వేలయం విషయమై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రం డెడ్ లైన్ విధించింది. లేకుంటే తామే రంగంలోకి దిగాల్సి వస్తుందని హెచ్చరించింది. ఇందులో భాగంగా ఈ నెలాఖరు 30వ తేదీ నాటికి కనీసం 6 మినరల్ బ్లాక్‌లకు సంబంధించిన వేలం ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం స్పష్టం చేసింది. లేకపోయినట్లయితే తామే రంగంలోకి దిగి వేలం ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. వేలంలో అర్హత సాధించిన వారికి ఆయా గనులను 20 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వనున్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నోట్ పంపించింది. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వానికి 11 బ్లాకుల జియాలజికల్ నివేదికలను పంపించింది. వీటిలో 5 సున్నపు రాయి, 5 ఇనుప ఖనిజం, ఒక మాంగనీస్ బ్లాక్ ఉంది. గనుల వేలంపై కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ తెలంగాణ ప్రభుత్వానికి పలుమార్లు గుర్తు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం సరికాదని పేర్కొంది. కాగా దేశంలో గనుల వేలం విషయంలో రాష్ట్రాలు నిర్దిష్ట గడువులోగా వేలం ప్రక్రియను పూర్తి చేసే విధంగా 2021లో కేంద్రం నిబంధనలు సవరించింది. రాష్ట్ర ప్రభుత్వాలు అలా చేయని పరిస్థితుల్లో కేంద్రం నేరుగా రంగంలోకి దిగి వేలం కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చినప్పటి నుండి 354 మినరల్ బ్లాక్‌లను వేలం వేశారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం భారీగా సమకూరింది.

**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 24th June 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 14-06-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | KARAKAGUDEM | BANGARU PRAKASH | 4730290 | 1 | 15481.64 | 3.81 |
| 2 | MULAKALAPALLI | VISSARAPU NAVEEN BABU | 4722908 | 1 | 123233.89 | 24.8 |
| 3 | MULAKALAPALLI | MEKALA NARENDRA | 4723819 | 1 | 61054.44 | 12.46 |
| 4 | MULAKALAPALLI | SHAIK MOULALI | 4732110 | 2 | 104607.51 | 22.94 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

KHAMMAM I 17 June 2024

వార్త

నేరస్తులను శిక్షించటమే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.

-ఆల్బర్ట్ కామూ

# తీవ్రవాదం తీవ్రత తగ్గేదెప్పుడు?

*ఉగ్రవాదంలో అధిక ప్రభావిత ప్రాంతంగా దక్షిణాసియా కొనసాగుతోంది. మనదేశంలో ఉగ్రవాద మరణాల సంఖ్యతగ్గింది. దేశంలో 2022-23లో 18 మరణాలు, 2021-22లో 45 మరణాలు, 2020- 21లో 49 మరణాలు తగ్గాయి. ఉగ్రవాదం మధ్యస్థంలో ఉండడం వల్లనే తక్కువ స్కోర్ నమోదైంది. దక్షిణాసియాలో భారతదేశం మాత్రమే అభివృద్ధిని నమోదు చేసిన దేశం కాదు. శ్రీలంక, నేపాల్‌లో ఎటువంటి ఉగ్రదాడులు మరణాలు లేవు. అయినప్పటికీ 2023లో దక్షిణాసియా అత్యధిక సగటు జిటిఐ స్కోర్‌ను కలిగి ఉన్న ప్రాంతంగా ఉంది. ఇది 2007 నుండి కొనసాగుతోంది. ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తత లు పరిష్కరించబడాలి. లేకుంటే తీవ్రవాదం మరింత పెరిగే అవకాశం ఉంది. గాజా సంఘర్షణ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలి.*

**డి.జయరామ్**

టెర్రర్ అంటే భయం అని అర్థం. ఉగ్రవాదం మానసికంగా చూస్తే ఇదో రుగ్మత. సామాజికంగా చూస్తే ఇదో పైశాచికత్వం. మతపరంగా చూస్తే ఇది నిషిద్ధం. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద కార్యకలాపాల మూలంగా ఎంతో మంది అమాయకులైన ప్రజలు బలవుతున్నారు. ప్రముఖ అంతర్జాతీయ థింక్ ట్యాంక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ ప్రచురించిన గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ (జిటిఐ) 2024 నివేదిక ఇటీవల విడుదలైంది. జిటిఐ ప్రపంచ తీవ్రవాద పోకడలపై అత్యంత సమగ్రమైన వనరులను అందిస్తుంది. ఇది మొత్తం ఉగ్రవాద సంఘటనల సంఖ్య. ఉగ్రవాదుల పట్ల సంభవించిన మొత్తం మరణాల సంఖ్య, ఉగ్రవాదుల వల్ల సంభవించిన మొత్తం గాయాలు, ఉగ్రవాదుల ద్వారా బందీలుగా ఉన్న మొత్తం సంఖ్య అనే నాలుగు సూచికల ఆధారంగా 163 దేశాలకు ర్యాంక్ ఇచ్చింది. మొదటి ఐదు స్థానాలలో బుర్కినా ఫాసో, ఇజ్రాయెల్, మాలి, పాకిస్థాన్, సిరియా దేశాలు ఉన్నాయి. చివర్లో ఉన్నది జింబాబ్వే దేశం. మనదేశం 14వ స్థానంలో ఉంది. ఈ నివేదిక తీవ్రవాదం ప్రపంచానికి ఓ ముప్పుగా మారిందని పేర్కొంది. జిటిఐ నివేదికలో 2023 సంవత్సరానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. రాజకీయ అస్థిరత ప్రాంతాల్లో తీవ్రవాదం వృద్ధిచెందింది. మత ప్రేరేపిత ఉగ్రవాదం గణనీయంగా తగ్గింది. తీవ్రవాద మరణాలు 2015లో 57 దేశాలలో, 2022లో 44 దేశాలలో జరగగా 2023లో మాత్రం 41 దేశాలకు తగ్గింది. బుర్కినాఫాసో దేశం తీవ్రవాదంలో మొదటిస్థానాన్ని ఆక్రమించింది. ఇక్కడ దాడులు 17 శాతం తగ్గినప్పటికీ మరణాలు 68శాతం పెరిగాయి. 2014 నుంచి ఈ దేశంతోసహా పొరుగున ఉన్న మాలి, నైజర్లలో కూడా ఉగ్రవాదం యేటా క్షీణిస్తోంది. 2023లో జరిగిన మొత్తం ఉగ్రవాద మరణాల్లో కేవలం పది దేశాలు మాత్రమే 87శాతంగా ఉన్నాయి. గత దశాబ్దంలో ఇక్కడ తీవ్రవాద కార్యకలాపాల కేంద్రీకరణ తీవ్రమయ్యాయి.ప్రపంచంలో తీవ్రవాద సంఘటనలు22శాతం తగ్గి3350గా నమోదయ్యాయి. 22 శాతం పెరుగుదలతో 8352 మంది మరణించారు. 2017 తరువాత ఇదే గరిష్టం. హమాస్ దాడులను మినహాయించినా మరణాలు ఐదు శాతం పెరిగాయి. కనీసం ఒక్క మరణమైనా నమోదు చేసిన దేశాల సంఖ్య 2015లో 57 ఉండగా 2023లో 41 దేశాలకు పడిపోయింది. పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల్లో తీవ్రవాద సంఘటనలు 2022తో పోలిస్తే 55 శాతం తగ్గుదల కనిపించింది. 23 దాడుల్లో 21 మరణాలు సంభవించాయి. ఇది 15 సంవత్సరాల కనిష్ట స్థాయిని సూచి



స్తుంది. అమెరికా ఏడు దాడులలో 76 శాతం మరణాలను నమోదు చేసింది. తీవ్రవాద కేంద్రం మధ్యప్రాచ్యం నుండి సహెల్ ప్రాంతంలోకి మారింది. ఇక్కడ మొత్తం తీవ్రవాద మరణాలలో సగం కంటే ఎక్కువ. అక్టోబర్ 7న హమాస్ దాడులు తరువాత ఉత్తర ఆఫ్రికా, యూరప్, ఉత్తర అమెరికాతోపాటు మధ్యప్రాచ్యంలో తీవ్రవాద సంఘటనలు తగ్గాయి. సంఘర్షణ దేశాల్లో 2023లో 90 శాతంపైగా దాడులు, 98 శాతం మరణాలకి సంఘర్షణ ప్రధాన కారణం. 2022లో తీవ్రవాద ప్రభావిత పది దేశాలు సాయుధ పోరాటంలో పాల్గొన్నవే. తీవ్రవాద తీవ్రత ఈ దేశాల్లో సంఘర్షణ లేని వాటికంటే ఎక్కువగా ఉంది. సంఘర్షణ లేని దేశాలలో ఒక్కో దాడికి 0.48 మరణాలు సంభవిస్తే, ఉన్న దేశాలలో 2.7 మరణాలు సంభవించాయి. సంఘర్షణకు ముందు పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇజ్రాయెల్‌లో భద్రతా పరిస్థితి క్షీణించింది. 2023 మొదటి పది నెలల్లో ఇజ్రాయెల్ పాలస్తీనాలో 2500 కంటే ఎక్కువ మత హింస కేసులు నమోదయ్యాయి. అక్టోబరు 7న ఇజ్రాయెల్ హమాస్ నేతృత్వంలోని అత్యంత ఘోరమైన ఉగ్రవాద సంఘటనలో 1200 మంది చనిపోయారు. 2024 ఫిబ్రవరి మధ్య నాటికి ఇజ్రాయెల్ సైనికఆపరేషన్ కారణంగా ముప్పైవేలకుపైగా పాలస్తీనీయన్లు మరణించారు. గతదశాబ్దంలో తీవ్రవాద మరణాలు 99 శాతానికి తగ్గడంతో ఇరాక్ మెగురుపడింది. 2007లో గరిష్ట స్థాయినుండి 2023లో 69కి చేరుకుంది. గత యేడాది మరణాలు 65 శాతానికి తగ్గడంతో తీవ్రవాద ప్రభావిత పది దేశాలలో ఇరాక్‌లేదు. 2023కి ముందు జిటిఐ ప్రారంభమైనప్పటి నుండి ప్రతి సంవత్సరం ఇరాక్ మొదటిపది స్థానాల్లో ఉండేది. జిటిఐ ర్యాంకింగ్స్‌లో మనదేశం 2022 సంవత్సరం కంటే ఒక స్థానం మెరుగుపడి 14వస్థానంలో నిలిచింది. దక్షిణాసియాలోని ఏడు దేశాలలో పాకిస్థాన్ (4) అఫ్ఘనిస్థాన్ (6) తర్వాత భారతదేశం (14) మూడవ అత్యధిక ర్యాంక్‌ను పొందింది. ఉగ్రవాదంలో అధిక ప్రభావిత ప్రాంతంగా దక్షిణాసియా కొనసాగుతోంది. మనదేశంలో ఉగ్రవాద మరణాల సంఖ్యతగ్గింది. దేశంలో 2022-23లో 18 మరణాలు, 2021-22లో 45 మరణాలు, 2020-21లో 49 మరణాలు తగ్గాయి. ఉగ్రవాదం మధ్యస్థంలో ఉండడం వల్లనే తక్కువ స్కోర్ నమోదైంది. దక్షిణాసియాలో భారతదేశం మాత్రమే అభివృద్ధిని నమోదు చేసిన దేశం కాదు. శ్రీలంక, నేపాల్‌లో ఎటువంటి ఉగ్రదాడులు మరణాలు లేవు. అయినప్పటికీ 2023లో దక్షిణాసియా అత్యధిక సగటు జిటిఐ స్కోర్‌ను కలిగి ఉన్న ప్రాంతంగా ఉంది. ఇది 2007 నుండి కొనసాగుతోంది. ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తతలు పరిష్కరించబడాలి. లేకుంటే తీవ్రవాదం మరింత పెరిగే అవకాశం ఉంది. గాజా సంఘర్షణ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలి. ●

# జి7 వేదికపై 'గ్లోబల్‌సౌత్' సవాళ్లు

ప్రపంచంలోని సంపన్న దేశాలకూటమి జి7 సదస్సులో విశిష్ట అతిథిగా పాల్గొన్న మోడీ ప్రపంచ దేశాలకు ఇచ్చిన పిలుపు గ్లోబల్ సౌత్ సాధికారత దిశగానే సాగిందని చెప్పాలి. సాంకేతిక రంగంలో గుత్తాధిపత్యం ఉండకూడదని అది ఏ ఒక్క ప్రాంతానికి పరిమితం కారాదని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు ప్రపంచ దేశాలను ఆలోచింప చేసింది. ఆధునిక సాంకేతికతలు అందరికీ అందుబాటులోకి వచ్చేలా చూడాల్సిన బాధ్యత సంపన్న దేశాలు,అగ్రరాజ్యాలపైనే ఉందని భారతప్రధాని నొక్కిచెప్పారు.సమ్మిళిత సమాజానికి పునాదులు వేయడం ద్వారా అసమానతలు వాటికవే కనుమరుగవుతాయని ఉద్ఘాటించారు. గ్లోబల్‌సౌత్‌కు ఎదురవుతున్న సవాళ్లను ప్రస్తావించి ఈదేశాలను ఒకవిధంగా హెచ్చరించారు. తన 50వ శిఖరాగ్ర సదస్సులో ఏడు సంపన్న దేశాల కూటమి ప్రధానంగా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, ఉక్రెయిన్‌కు ఆర్థికసాయం, గాజాపై ఇజ్రాయిల్ యుద్ధం, ఆఫ్రికా వలసలు, ఆర్థికభద్రత, కృత్రిమ మేధపై అంతర్జాతీయ సహకారం వంటి అంశాలపైనే చర్చించేందుకు జి7కూటమి సమావేశమైంది.ఇక రెండు దేశాలపై జరుగుతున్న యుద్ధాలు ప్రధానచర్చకు వచ్చాయని చెప్పాలి. ఉక్రెయిన్‌పై దండయాత్రను ప్రారంభించిన తర్వాత రష్యా సెంట్రల్ బ్యాంకుకు చెందిన సుమారు 300బిలియన్ డాలర్ల ఆస్తులను యూరోపియన్, అగ్రరాజ్యాలు స్తంభింపచేసాయి.ఇప్పుడు వడ్డీరూపంలో వచ్చే50బిలియన్ డాలర్లు రుణంరూపంలో ఉక్రెయిన్‌కు అందించాలని నిర్ణయించాయి. ఇందుకు సంబంధించిన విధివిధానాలు కూడా రూపొందించాలని తీర్మానించాయి. గాజాలో యుద్ధం ముగింపు కోసం అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రతి పాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను జి7 దేశాలు అన్నీకూడా సమర్థించాయి. అయితే ఈలోపు పుతిన్ ప్రతిపాదించిన సంధి సూత్రం ఇందుకు అడ్డంకులు వేసేందుకేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తక్షణమే కాల్పులు విరమించాలని, సైన్యాన్ని వెనక్కి తీసుకోవడంతోపాటు నాటోలో చేరబోమని లిఖితపూర్వక హామీఇస్తే వెంటనే తమ సైన్యాన్ని వెనక్కి రప్పిస్తామంటూ పుతిన్ జి7 దేశాల కూటమి నేతలకు తనవంతు ప్రతిపాదనగా చూపారు. అయితే రష్యా ఆస్తులు స్తంభింపచేసిన కూటమికి తగినట్లుగానే ధీటుగా రష్యావద్ద ఉన్న యూరోపియన్ ఆస్తులను స్తంభింపచేసే సత్తా తమకు కూడా లేకపోలేదంటూ సంకేతాలిచ్చిన పుతిన్‌కూటమి ప్రతిపాదనలకు తలొగ్గుతారా అన్నది ప్రశ్నార్థకమే. దాదాపు రెండేళ్లకు పైబడి ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రతో ఆచిన్న దేశం వణికిపోయింది. నాటో మద్దతు లేకుండా ఈదేశం పూర్తి స్మశానంగా మారేదని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. బ్రిటన్, అమెరికా,ఫ్రాన్స్‌వంటి అగ్రరాజ్యాలు అందిస్తున్న సాయంతోనే ఉక్రెయిన్ రష్యాపై ధీరోదాత్తంగా పోరాడుతోంది. తాజాగా అందిస్తున్న 50 బిలియన్ డాలర్ల రుణం కూడా ఆదేశానికి ఆపత్సమయంలో ఎంతోమేలు చేస్తుందని నిస్సందేహంగా చెప్పగలం.గతఏడాది జరిగిన జి7సదస్సులో చైనా, రష్యావంటి దేశాలు తమ ఆర్థికబలంతో ఇతరులపై ఇష్టాయిష్టాలను రుద్దకుండా ఉండేందుకు 'యాంటీ కోర్సి న్‌ప్యాక్ట్'అవసరమన్న తీర్మానాన్ని జి7కూటమి ఆమోదించింది.అలాగే ఆనాడు జపాన్‌లో జరిగిన ఈ సదస్సులోఅత్యంత విశ్వసనీయమైన కృత్రిమమేధను విశ్వవ్యాప్తం చేయాలని నిర్ణయించారు.కానీ ఇక్కడ ఒక విషయంమనం గుర్తుంచుకోవాలి. ఈ జి7 కూటమికి ఎలాంటి చట్టాలను కూడా చేసే అధికారాలుండవు.అయితే ఆర్థికపరంగా అన్ని దేశాలకు సాయం అందచేతలో కీలకంగా వ్యవహరిస్తాయి. మూడేళ్లక్రితం నిర్వహించినసదస్సులో ఆర్థికమంత్రులు సమావేశమై బహుళజాతి కంపెనీల నుంచి అధికపన్ను కట్టేలావ్యవస్థలు అమలు చేయాలని నిర్ణయించాయి. అలాగే అభివృద్ధిచెందుతున్న దేశాలకు ఆర్థికసాయంచేయడం,వాతావరణంలో ఏర్పడే మార్పులు, అధికవేడిని నివారించే కార్యాచరణ చేపట్టడం వంటివి జి7ప్రధాన బాధ్యతలుగా ఉంటాయి. తాజాగా ఇటలీలోని అపూలియాలో జరిగిన జి7కూటమి సదస్సులో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, గాజాపై ఇజ్రాయిల్ నరమేధం వంటి వాటిపైనే చర్చకు వచ్చాయి. పనిలోపనిగా ఉక్రెయిన్ అధ్యక్షుడు స్విట్జర్లాండ్‌లో జరిగే అంతర్జాతీయ సదస్సుకు అందరినీ ఆహ్వానించడం,రూ.25 వేలకోట్ల మేర రుణప్యాకేజిని జి7 కూటమి అందించేందుకు నిర్ణయించడంపై ధన్యవాదాలు తెలిపేందుకు హాజరైన భారత ప్రధానిమోడీకి కూడా ఆహ్వానంపలికారు. జి7కూటమిలో భారత్ సభ్యదేశం కాదు. శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశం మాత్రమే.అయితే ఇటలీ ప్రధాని ఆహ్వానంమేరకు విశిష్ట అతిథిగా హాజరైన ప్రధాని మోడీ అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను ప్రస్తావించి ప్రపంచదృష్టిని ఆకర్షించారు.ప్రపంచ దేశాల్లోని అనిశ్చిత పరిస్థితులు, ఉద్రిక్తతల ప్రభావం ఒత్తిడి గ్లోబల్ సౌత్‌దేశాలకు సవాలుగానే మారుతోందని మోడీ ఈకూటమికి గుర్తుచేసారు. గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతపై అంతర్జాతీయ వేదికల్లోప్రస్తావించడం భారత్ తనబాధ్యతగా గుర్తించింది. అందువల్లనే జి20కూటమిలో ఆఫ్రికాదేశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామనికూడా గుర్తుచేసారు. కృత్రిమ మేధపై జాతీయ వ్యూహాన్ని రూపొందించిన కొద్దిదేశాల్లో భారత్ కూడాచేరిందని కృత్రిమమేధకు విస్తృత ప్రాచుర్యం కల్పించాలని కూడా మోడీ అభిలషించారు. వాతావరణ మార్పులపై తక్షణ స్పందన కోసం మిషన్‌లైఫ్ అమలును ఈవేదికపై మోడీప్రస్తావించి ఇతరదేశాలకు మార్గదర్శకమయ్యారు.మొక్కలు నాటడం మహోద్యమంగా మార్చాలని సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించినమోడీ ఎన్నికల్లో తమ గెలుపును ప్రజాస్వామ్య విజయంగా మోడీ సంపన్న కూటమికి వివరించారు.మొత్తంగా చూస్తేజి7 కూటమి వేదికను ప్రధానిమోడీ గ్లోబల్‌సౌత్ నినాదానికి వినియోగించుకోవడంలో సఫలీకృతులయ్యారని చెప్పవచ్చు.

మనం ఎంత పనిచేయబోతున్నామన్నదే ముఖ్యం కాదు. ఎలా చేయబోతున్నామనేది ముఖ్యం.



సెయింట్ థెరిస్సా

మాట ఇవ్వటానికి తొందరపడొద్దు. ఇచ్చిన మాట నెరవేర్చటానికి వెనుకాడవద్దు.




లియో టాల్‌స్టాయ్

# ప్రజాస్వామ్యమా! ధనస్వామ్యమా?

**డాక్టర్ తిరునహరి శేషు**

రాజరిక ప్రభుత్వాలు నియంతృత్వ ప్రభుత్వాల కంటే ప్రజాస్వామిక ప్రభుత్వాలు సంక్షేమ ప్రభుత్వాలుగా ప్రజల కోసం ముఖ్యంగా పేద ప్రజల కోసం వారి సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తాయని బలంగా విశ్వసిస్తారు. ప్రపంచంలో పేదలు అధికంగా ఉన్న దేశాలలో భారతదేశం కూడా ఒకటి. దేశంలో 25 కోట్ల మంది పేదరికంలో ఉన్నారని దరిదాపు 11.2 శాతం మంది పేదరికపు రేఖ దిగువన నివసిస్తున్నారని 2023లో నీతి ఆయోగ్ విడుదల చేసిన తన రిపోర్టులో వెల్లడి చేసింది. దేశంలో 80కోట్ల పేద కుటుంబాలు ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్నా యోజన లాంటి పథకం ద్వారా ఉచిత రేషన్ బియ్యం పొందుతున్న దేశంలో ఇటీవల 18వ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో 93శాతంమంది కోటీశ్వరులు 50శాతం మంది క్రిమినల్ కేసులు ఉన్నవారు లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అనే సంస్థ తన అధ్యయనంలో వెల్లడి చేసిన నేపథ్యంలో భారతదేశం లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంలో ఎన్నికలు ధనస్వామ్యంగా నేరస్వామ్యంగా మారినాయా అనే ఆందోళన కలగకమానదు. 18వ లోక్‌సభ ఎన్నికైన మొత్తం 543 మంది లోక్‌సభ సభ్యులలో 504 మంది అంటే 93 శాతం సభ్యులు కోటీశ్వరులే అని ఏడిఆర్ అనే సంస్థ తన నివేదికలో వెల్లడి చేసింది. అలాగే వరుసగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న బిజెపి నుండి 240 మంది లోక్‌సభ సభ్యులు విజయం సాధిస్తే వారిలో 227 మంది లోక్‌సభ సభ్యులు కోటీశ్వరులే. అలాగే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నుండి 92 మంది కోటీశ్వరులు లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు. ప్రస్తుత ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటులో కీలక భాగస్వామ్య పక్షాలైన టిడిపి నుండి గెలిచిన 16 మంది లోక్‌సభ సభ్యులు జెడి(యూ) నుండి గెలిచిన 12 మంది లోక్‌సభ సభ్యులందరూ కోటీశ్వరులే. 2009 లోక్‌సభ



ఎన్నికల నుండి ప్రతి ఎన్నికలోనూ లోక్‌సభకు ఎన్నికయ్యే కోటీశ్వరుల సంఖ్య పెద్దఎత్తున పెరుగుతూనే ఉన్నదని గణాంకాలు చెప్తున్నాయి. 2009లో 315 మంది, 2014లో 443 మంది, 2019లో 475 మంది 2024లో 504 మంది కోటీశ్వరులు లోక్‌సభకి ఎన్నికైనారు. ఇదే ధోరణి కొనసాగితే లోక్‌సభకి చట్టసభలకి ఎన్నికయ్యే కోటీశ్వరుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. లోక్‌సభకు ఎన్నికవుతున్న వారిలో ఒకపక్క కోటీశ్వరుల సంఖ్య పెరుగుతుంటే మరొక వైపు క్రిమినల్స్, క్రిమినల్ కేసులు, క్రిమినల్ రికార్డ్స్ ఉన్న వారు కూడా పెరిగిపోవడం ఆందోళన కలిగించే విషయమే. 18వ లోక్‌సభలో క్రిమినల్ కేసులు ఉన్నవారు 50 శాతం క్రిమినల్ రికార్డ్స్ ఉన్నవారు 46 శాతం మంది లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు. వీరిలో బిజెపి నుండి 94 మంది కాంగ్రెస్ నుండి 49 మంది లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు. మరీ ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే మహిళలపై దాడులు అత్యాచారాలు చేసిన 15 మంది విద్వేషపు ప్రసంగాలు చేసే 43 మంది కూడా లోక్‌సభ సభ్యులుగా ఎన్నికవ్వటం. క్రిమినల్ కేసులు ఉన్నవారు సంఖ్య కూడా లోక్‌సభలో పెరిగిపోతూనే ఉన్నారు. 2009లో 162 మంది 2014లో 185 మంది,2019లో 233 మంది, 2024లో 251 మంది లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు.కోటీశ్వరులు, నేరగాళ్ల క్రిమినల్ రికార్డ్స్ ఉన్నవారు, బ్యాంకులకు డబ్బులు ఎగవేతదారులు లోక్‌సభ లాంటి అత్యున్నత విధాన నిర్ణయాక సభలలోకి అడుగుపెడుతుంటే సభలో వారిసంఖ్య పెరుగుతుంటే ఆ సభకి గౌరవం పెరుగుతుందా?సంపన్నులైన లోక్‌సభ సభ్యులు దేశంలోని పేదలకోసం వారిసంక్షేమం కోసం పనిచేస్తారా?ఆ సమయం తీరిక వారికిఉంటుందా? పేదల స్థితిగతులు సమస్యలు వారికి అవగతం అవుతాయా? చట్టసభలలో జరిగే చర్చలలో వారు పాల్గొంటారా? పాల్గొన్నా సహేతుకమైన సూచనలు చేస్తారా? అనేసందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాబట్టి చట్టసభలకు నేరగాళ్లని,సొంత లాభాల కోసం వ్యాపారాలు చేసే కార్పొరేట్లనుకాకుండా దేశాభివృద్ధి కోసం పేదల సంక్షేమంకోసం పని చేసేవారిని ప్రజలు ఎన్నుకునే రోజులు రావాలని ఆశిద్దాం. ●


# బిఆర్‌ఎస్ ఉనికిని కోల్పోతున్నదా?



మోటె చిరంజీవి

అసెంబ్లీ ఎన్నికల్లోను,పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసింది భారత రాష్ట్రసమితి. ఇలా ఓడిపోవడానికి చాలా కారణాలున్నాయి. తెలంగాణ స్వరాష్ట్రమే ధ్యేయంగా పనిచేసినటువంటి తెలంగాణ రాష్ట్ర సమితి అనే పదంలోనే తెలంగాణ ఉంది.రాష్ట్ర సాధన కోసం మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, సబండ వర్గాలు అందరి సమిష్టి కృషితో తెలంగాణ సాధించడం జరిగింది. 2014లో తెలంగాణ రాష్ట్రసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేసేందుకు, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తారనేటువంటి ఉద్దేశంతో కెసిఆర్‌కు అన్ని వర్గాల ప్రజలు వెన్నుదన్నుగా నిలిచారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో అనేక సమస్యలతో ఉన్న రాష్ట్రాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటాడనేటువంటి ఆశతో కెసిఆర్‌కు అవకాశం ఇచ్చారు. అందుకు తగ్గట్టుగానే మొదటి దఫా పాలన సాగింది. 2018లో రెండో దశలో జరిగినటువంటి ఎన్నికల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులు పూర్తి చేయడానికి వీలుంటుందనేటువంటి అవకాశంతో మరొక్కసారి భారీ మెజారిటీతో తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కెసిఆర్ నాయకత్వంలో మరొకసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటివరకు బాగానే ఉంది.కానీ రెండోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేధావులను, ఉద్యోగులను, విద్యార్థి నాయకులను, ఉద్యమకారులను కెసిఆర్ ప్రభుత్వం విస్మరించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఎంపిలకు సైతం అపాయింట్మెంట్ ఇవ్వని దుస్థితి దాపురించింది. వారి సమస్యలను విన్నవించుకుందామనేటువంటి నాయకులు సైతం కొన్ని ఏళ్లపాటు నిరీక్షించి నిస్పృహతో ఇతర పార్టీల్లోకి వెళ్లడం జరిగింది. కెసిఆర్ కుటుంబంలో ఉన్నటువంటి వారే వారి ఆధ్వర్యంలోనే ప్రభుత్వాన్ని నడిచే విధంగా అన్ని ఏర్పాట్లు చేసుకున్నారనే విమర్శ ఉంది. ద్వితీయ, తృతీయశ్రేణి నాయకుల గోడు వినేనాథుడే కరువయ్యాడు. ఒక్కమాటలో చెప్పాలంటే క్యాడర్ను కానినవారే లేరు. తమ జిల్లాలకు వచ్చిన తమ నియోజకవర్గాలకు వచ్చిన కనీసం తమను కలవనీయకపోవడం, వారితో మాట్లాడకపోవడం, వారిసమస్యలను, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల అలాంటి ద్వితీయ, తృతీయశ్రేణి నాయకులు పార్టీకి దూరమయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా ఇబ్బంది పడినటువంటి ఉద్యమకారులకు కనీస గుర్తింపు లేదు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే బాస్ అని చెప్పినటువంటి టిఆర్‌ఎస్ పార్టీ అంతకుముందు ఉన్నటువంటి ఉద్యమకారులను,సీనియర్ నాయకులను కలుపుకొనిపోక, వారి మధ్య సఖ్యత లేక, అనేక మంది ఇతర పార్టీల నుండి వచ్చినటువంటి ఎమ్మెల్యేల వల్ల పార్టీ జెండాలుమోసిన వారికి ఎన్నోఅవమానాలు జరిగాయి. అవినీతి, అక్రమాలు, కబ్జాలు పెరిగిపోయాయి. ఇలా ఎమ్మెల్యేలపైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది.ఆ వ్యతిరేకతే పార్టీ కొంపముంచింది. మూడోసారి అధికారంలోకి రావాలనుకున్నటువంటి టిఆర్‌ఎస్ పార్టీని బిఆర్‌ఎస్ పార్టీగా మార్చడం కూడా తప్పయింది. ఎన్నికల ముందు కొంత మంది ఎమ్మెల్యేల ప్రవర్తన, వారు ఓడిపోతారని తెలిసి కూడా వారికే టికెట్లు కేటాయించిన కెసిఆర్‌కు తగిన గుణపాఠం జరిగింది. నీళ్లు, నిధులు, నియామకాలు అనేటువంటి ట్యాగ్‌లైన్‌తో ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రంలో నియామకాల విష యంలో టిఎస్‌పిఎస్‌సి చేసినటువంటి పేపర్ లీకేజీలో భాగ స్వాములైనటువంటి వారిని ఆ పదవుల నుండి తొలగించ లేదు. నిరుద్యోగభృతి ఇస్తానని ఇవ్వలేదు. అది నిరుద్యోగుల్లో నాటుకుపోయి ఈసారి ఎలాగైనా బిఆర్ ఎస్ పార్టీని గద్దెదించాలనే దృఢనిశ్చయంతో ఉన్న యువతీ యువకులు మార్పుకోసం అన్వేషించి మార్పును తీసుకొచ్చారు. నీళ్ల విషయంలో గొప్పగా చెప్పినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టు సైతం ఎన్నికలు సమీపిస్తుండగా మేడిగడ్డ కృంగిపోవడం, కెసిఆర్ కుమార్తె శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ కావడం కెసిఆర్ ప్రభుత్వాన్ని డామేజ్ చేసింది. సంక్షేమ పథకాలలో కొన్ని పథకాలు కొన్ని వర్గాలకే ఉండడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. అవికూడా బిఆర్‌ఎస్ పార్టీ ఓటమికి కారణమయ్యాయి. గత కొన్ని సంవత్సరాల కిందటే డబుల్ బెడ్ రూమ్ ఇల్లుకట్టి కూడా ఇవ్వలేని పరిస్థితి. ఇలా ఒకటికాదు, రెండుకాదు, కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లుగా బిఆర్‌ఎస్ పార్టీ పతనానికి ఎన్నో కారణాలున్నాయి. ఒకే నియోజకవర్గం నుండి ఇద్దరు లేదా ముగ్గురు ఆశావాహులు ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలని ఉంటే వారిని సమన్వయం చేయడంలో బిఆర్‌ఎస్ పార్టీ విఫలమైంది. సభలకు, సమావేశాలకు, రోడ్‌షోలకు జనాన్ని తరలించడం తప్ప, వచ్చినటువంటి జనాల ఓట్లను వేయించుకునేటువంటి పరిస్థితి రాలేదు. ఓటర్ నాడీ పట్టలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు విలువ ఇవ్వలేదు. పార్టీని నమ్ముకుని పని చేసినటువంటి కార్యకర్తకు, నాయకులకు న్యాయం జరగలేదనేటువంటి మాట వాస్తవం. ఎప్పుడు చెప్పుడు మాటలు వినుకుంటూ, వారి మాటలకే వత్తాసు పలుక్కుంటూ, చెవులు కొరికినటువంటి వారికి ఇతర పార్టీల నుండి వచ్చినటువంటి వారికి బిఆర్‌ఎస్ పార్టీలో పెద్దపీట వేశారే తప్ప, పార్టీని పట్టుకొని ఏడ్చిన వారికి ఎవరికి కూడా సరైన సమయంలో న్యాయం జరగ లేదు.అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత కూడా కెసిఆర్, కెటిఆర్ పంథా మారలేదు. ఎందుకు ఓడిపోతున్నాం అనే దానికి గల కారణాలను సైతం ఎవరైనా చెబితే వారి మాటలను వినే పరిస్థితి లేదు. ఇప్పటికీ వారు చెప్పిందే వేదంఅన్నట్లుగా నడుస్తుంది.గ్రామ,మండల, జిల్లా స్థాయి పార్టీకమిటీలు సైతం లేకపోవడం దౌర్భాగ్యం.నియోజక వర్గాల వారీగా సమీక్షలుసైతం నిర్వహించకపోవడం, అందులో కొందరిని మాత్రమే మాట్లాడించి కొందరి అభిప్రాయాలను వినకుండా, మాట్లానివ్వకుండా చేయడం కూడా ఒక కారణం.ప్రతి నియోజకవర్గంలో ఎన్నో నామినేటెడ్ పోస్టులు కూడా ఉన్నా వాటిని భర్తీ చేయలేనటువంటి అసమర్థ ఎమ్మెల్యేల వల్లే ఈరోజు కెసిఆర్‌కు ఈ గతి. అందుకే బిఆర్‌ఎస్ పార్టీ ఓటమిపాలైంది. ఇప్పటికీ నాయకులలో ఐక్యత లేదు.ఒకరంటే ఒకరికి పడదు. సమిష్టిగా పోరాటం చేయాలి. సమిష్టిగా గెలవాలి అనేటువంటి సంకల్పం లేదు. అందువల్ల పార్లమెంటు ఎన్నికల్లో సైతం ఓటమిపాలై, కనీసం లోక్‌సభలో బిఆర్‌ఎస్ పార్టీ ఉనికే లేకుండాపోయింది. ఇప్పటికైనా తమ తప్పును తెలుసుకొని,అందరితో మాట్లాడి, వారి అభిప్రాయాలు విని, సలహాలు సూచనలు తీసుకొని ముందుకు వెళితేనే పార్టీకి మనుగడ ఉంటుంది. లేకపోతే పార్టీయే తెలంగాణలో కనుమరుగయ్యే పరిస్థితి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త. పార్టీలో అందరినీ కలుపుకుని ముందుకు పోతారో, కొందరి మాటలు విని పార్టీని నడుపుతారో ఆలోచించుకోవాలి. తప్పులను సరిదిద్దుకుంటూ, సరైన ప్రణాళికతో ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తే వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం. కానీ చాలా మంది నాయకులు కాంగ్రెస్, బిజెపివైపు వెళ్లడానికి చూస్తున్నారు. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి పోవడం జరిగింది. ఇప్పుడున్న ఎమ్మెల్యేల్లో ఎంత మంది ఉంటారో, ఎంతమంది ఇతర పార్టీలకు వెళ్తారో తెలియనటువంటి పరిస్థితి ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీని నమ్ముకొని ఉన్నటువంటి కార్యకర్తను కాపాడుకునేటువంటి బాధ్యత బిఆర్‌ఎస్ పార్టీపైన ఉంది. అదే పార్టీకి శ్రీరామరక్ష. ●

# ప్రజావాక్కు



### జనరల్ బోగీలను పెంచాలి

నిత్యం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రయాణికులు రైళ్ల ద్వారారాకపోకలు సాగిస్తున్నారు.జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఉంది. సీట్లు తక్కువగా ఉండటం,స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో ఊపిరాడక చిన్నారుల ప్రాణాలుపోయిన సందర్భాలున్నాయి. రెండోఅతిపెద్ద రవాణావ్యవస్థగా ఉన్న రైల్వేలు,ప్రజలకు అందిస్తున్న సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. అదేసమయంలో దూర ప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేక రైళ్లలో స్లీపర్‌క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. స్లీపర్ బోగీలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నారు. స్లీపర్ స్థానంలో ఎసిబోగీల సంఖ్యను పెంచుతున్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో స్లీపర్ క్లాస్‌బోగీలకు కోతపడుతోంది. ఫలితంగా సీటు, బెర్త్ దొరక్క ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### యువతకు ఉపాధి కల్పించాలి

**యువతకు** ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే దేశం ఎదుర్కొనే అతిపెద్ద సవాల్ అని ఇటీవలి రాయిటర్స్ సంస్థ అధ్యయనం తెలియచేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగకపోవడం,ఆరుశాతం మంది పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నాలుతుశాతం మంది పేదరికాన్ని ప్రధాన సమస్యలుగాసదరు అధ్యయనం పేర్కొంది.2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికంలో 20-24యేళ్ల మధ్య యువతలో నిరుద్యోగం 44.49 శాతానికి పెరిగిందని, మార్చి 2021 నాటి దేశవ్యాప్తంగా 9.79లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్రప్రభుత్వం నివేదిక తెలియచేస్తోంది. ఇందులో ఒక్క రైల్వేలోనే 2.93 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ఇవికాక వివిధ రాష్ట్రాల్లో భర్తీ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలూ లక్షల సంఖ్యలోనే ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### చిన్నారులను రక్షించాలి

**దేశంలో** గంజాయి విక్రేతలు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. చాక్లెట్ల రూపంలో విక్రయిస్తున్నారు. యువత, చిన్నారులను లక్ష్యంగా చేసుకొని, వారి భవితని చిదిమేస్తున్నారు. పోలీసులు గట్టి నిఘా పెట్టి, దాడులు చేసి, యువత చిన్నారుల్ని రక్షించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అవకతవకగా నీట్

**దేశవ్యాప్తంగా** వైద్యకళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష, ఆశావహ విద్యార్థులకు వేటుగా మారడం కడు శోచనీయం.అవకతవకల విధానంగామారి,లక్షలాది విద్యార్థుల భవితను డోలాయానంలో పడవేయడం ఖండనీయం. ఈ దుస్థితికి కేంద్రం బాధ్యత వహించాలి. ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు వైద్యకళాశాలలో ప్రవేశానికై ఈ పరీక్ష రాస్తుంటారు. ఒక సీటు పొందడానికి పాతిక మంది పోటీ పడుతుంటారు. వారి కుటుంబాలు ఈ పరీక్షకు సన్నద్ధం చేయడం కోసంలక్షల రూపాయల్ని వెచ్చిస్తుంటారు.పేద, మధ్య తరగతి కుటుంబాలు ఈ పరీక్షస్థాయికి తమ పిల్లలు చేరడానికే అప్పులపాలవుతుంటారు. ఇంకోవైపు కోచింగ్ సెంటర్లలో విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడి. ఆత్మహత్యల దాకా వెళ్లే పరిస్థితి. ఇంతమంది ప్రతిష్టాత్మకంగా భావించే, ఇంత పోటీ ఉన్న ఈ ప్రవేశ పరీక్షను కేంద్రం ఎంత పకడ్బందీగా జరపాలి? అర్హులైన విద్యార్థులు నష్టపోకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి?

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### పాఠ్యపుస్తకాల్లో రాజకీయాలా?

**ఇటీవల** తెలంగాణలో విడ్డూరం జరిగింది. విద్యార్థుల పాఠ్య పుస్తకాలలోబిఆర్‌ఎస్‌నాయకుల గురించి ముందుమాట ముద్రించారు.ఇది సిగ్గుచేటు.ఇది గమనించిన ప్రస్తుత సర్కార్ వెంటనే వాటిని తొలగించే ప్రయత్నంచేసింది. అసలు విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో రాజకీయాలు ఎందుకు? అంతగా ప్రచార ఆర్భాటం భారసాకు అవసరమా?బడిపిల్లలు మనసులని కలుషితం చేయడం భావ్యమా? అనిఆలోచించాలి.దీనివల్ల పిల్లలకు ఎటువంటి లాభమో తెలియచెప్పాలి. మరోసారి ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టిచర్యలు తీసుకొని జరిగిన తప్పులని వెంటనేసరిదిద్ది తక్షణం విద్యార్థులకు పుస్తకాలు అందచేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఉచిత విద్య, వైద్యం అవసరం

**అమరావతి** రాజధానిగా నూతన ప్రభుత్వం చేపట్టబోయే ప్రజా పథకాల్లో హెచ్చుశాతం ప్రజలు సీనియర్ సిటిజన్లు, ఉచిత వైద్యం, విద్య ప్రధానంగా కోరుతున్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కన్నా 50శాతం రాయితీ సమంజసం. రాజధాని అభివృద్ధి,పోలవరం నిర్మాణం,పోస్టుల భర్తీఎన్నో సమస్యలను పరిష్కరిస్తుంది. ఇప్పటికే మార్చిన ముఖ్య నిర్ణయాలు హర్షదాయకం.

-బొల్లోజు మెఘానాథం, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఉగ్రవాదాన్ని తక్షణమే పారద్రోలాలి

## జమ్ముకాశ్మీర్‌పై ఉన్నతస్థాయి సమీక్షలో మార్గదర్శకాలు జారీ చేసిన కేంద్రహోంశాఖ

## అమిత్‌షా అధ్యక్షతన కీలక సమావేశం: 29 నుంచి ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర




**న్యూఢిల్లీ,జూన్ 16:** జమ్ముకాశ్మీర్‌లో వరుసగా చోటు చేసుకుంటున్న ఉగ్రఘటనలు కలకలం రేపుతున్నాయి. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరంచేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి శాంతిభద్రతలపరిస్థితిపై కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా అధ్యక్షతన ఆదివారం ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఉగ్రవాదం అణచి వేతను వేగవంతం చేయడానికి ఆయన మార్గ దర్శకాలు జారీచేసినట్లు సంబంధిత వర్గాలు వెల్ల డించాయి. జూన్29నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానుంది. లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొంటున్న నేపథ్యంలో అక్కడతీసుకోవాల్సిన భద్రతా చర్యలపైనా అమిత్‌షా సమీక్ష చేసారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో బలగాల మోహ రింపు చొరబాటు యత్నాలు తిప్పికొట్టడం ఉగ్ర వాద నిర్మూలనా కార్యకలాపాలపై షా అధికా రులతో చర్చించారు. నాలుగు రోజుల వ్యవధి లోనే జమ్ముకాశ్మీర్‌లో వరుస ఉగ్రదాడులు చోటు చేసుకున్నాయి. అక్కడిపరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోడీ హోంమంత్రి అమిత్‌షా, ఎన్ఎస్ఏ అజిత్‌దోవల్, జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హాలతో ఇటీవలే సమీక్ష చేసారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదం నిర్మూలనకు పూర్తిస్థా యిలో శక్తి సామర్థ్యాలను వినియోగించాలని ప్రధాని ఆదేశించారు. ఆయన ఆదేశాలమేరకు చర్యలను ముమ్మరంచేస్తున్నారు. నేటి సమీక్షలో ఆర్మీచీఫ్‌జనరల్‌మనోజ్‌పాండే, లెఫ్టినెంట్ ఝనరల్ ఉపేంద్ర ద్వివేది సహా ఇతర ఉన్నతాధి కారులు కూడా పాల్గొన్నారు. ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారంరోజునే యాత్రీకులే లక్ష్యంగా పర్యాటక బస్సుపై ఉగ్రవాదులు జరిపిన దాడి సంచలనం సృష్టించింది. ఈ దారుణానికి పాల్పడింది తామేనంటూ పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తాయిబాకు ముసుగుసంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. రానున్న రోజుల్లో మరిన్ని దాడులుచేస్తామని కూడా హెచ్చరికలు చేసింది. సమావేశంలో ఇంటెలిజెన్స్ బ్యూరోచీఫ్ తపన్ డేకా, చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ జనరల్‌మనోజ్‌పాండే, చీఫ్‌ఆఫ్ ఆర్మీస్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్‌జ నరల్ అనిశ్ దయాల్ సింగ్‌లున్నారు. గతవారంలోనే తొమ్మిది మంది యాత్రీకులు చనిపోగా 41 మంది ముష్కరుల కాల్పులకు గురయ్యారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందికొరుచనిపోయారు.

2019లో జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా తొలగించినతర్వాత మౌనంగానే ఉన్న ఈ ప్రాంతంలో భారీ ఎత్తున ముష్కరుల కదలికలు పెరిగాయి. ఈనెల 29నుంచి అమర్‌నాథ్‌యాత్ర ప్రారంభం కాను న్నది. లక్షలాదిగా యాత్రీకులు జమ్ముకాశ్మీర్, బల్టాల్ పహల్గామ్ రెండురూట్ల లోను ప్రయాణిస్తారు. గత ఏడాది నాలుగు లక్షలమంది ఈ మందిరాలను సందర్శించు కున్నారు.

# నీట్ అవకతవకలపై సుప్రీం ప్రత్యేక బృందం దర్యాప్తు అవసరం

### కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబాల్



**న్యూఢిల్లీ, జూన్ 16:** నీట్‌లో అవకతవకల వ్యవహా రంపై సుప్రీంకోర్టు ఏర్పాటు చేసే బృందంతో దర్యాప్తు జరిపించాలని కేంద్ర మానవవనరుల శాఖ మాజీ మంత్రి కపిల్ సిబల్ డిమాండ్ చేసారు. భవిష్యత్తులో ఈపరీక్షను సమర్థవం తంగా ఎలా నిర్వహించాలనే దానిపై అన్ని రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలని సూచిం చారు. ప్రధాన మంత్రి మౌనంగా ఉండటం సరికాదన్నారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని బలంగా లేవనెత్తాలని సిబల్ విజ్ఞప్తిచేసారు. అయితే ఇది చర్చకు రాకపోవచ్చని కోర్టుపరిధిలో ఉందని చెపుతూ ప్రభుత్వం దీనిని అనుమతించక పోవచ్చన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విధానంలో అవినీతి జరిగిందని ప్రచారం గుప్పుమంది. గుజరాత్‌లో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలు ఎంతో కలవసరపరిచాయి. జాతీ య స్థాయిలోను తీవ్ర అందోళన కలిగించిందని తాజా పరిణామాలపై మాట్లాడుతున్న కొందరు యుపిఎ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని డైరెక్టర్లు 2010లోనే నీట్ నిబంధనలు రూపొం దించారని, ఎంసిఐ అనేది ఆరోగ్యశాఖపరిధిలోకి రాదని, విద్యాశాఖ కిందకు వస్తుందని అందుకే హెచ్‌ఆర్‌డి మంత్రిగా నాకు దాంతో సంబంధం లేదని కపిల్‌సిబల్ అన్నారు. బిజెపి హోంలో 2019లో ఐఎంసిఐ 1956 స్థానంలో ఎన్ఎం సిఐ చట్టాన్ని ఆమోదించారని అందులోని సెక్షన్ 14లో నీట్‌ప్రస్తావన ఉందన్నారు. 2020 అక్టోబరు 29లో సుప్రీంకోర్టుకూడా ఈచట్టాన్ని సమర్థించిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన గత యుపిఎ ప్రభుత్వానికి దీనితో సంబంధంలేద న్నారు. ఇది ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితం కాలేదని దేశవ్యాప్తంగా ఈపరీక్ష నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈనేపథ్యంలో సిబిఐతో దర్యాప్తు జరిపితే అధికారులను కాపాడే అవకాశాలు ఉన్నాయని అందుకే సుప్రీంకోర్టు ఏర్పాటుచేసే స్వతంత్ర దర్యాప్తు బృందం లేదా ప్రభుత్వంతో సంబం ధంలేని నిపుణులతో దర్యాప్తు జరిపించాలని కపిల్ సిబాల్ డిమాండ్ చేసారు.

# ఢిల్లీ నీటిపైపులైన్లకు పోలీస్ కాపలా..




**న్యూఢిల్లీ, జూన్ 16:** దేశ రాజధాని నీటి సంక్షో భంతో కొట్టుమిట్టాడుతున్న సంగతి తెలిసిందే. యమునానదికి ప్రవాహం తగ్గడంతో నగరానికి నీటి ఇక్కట్లు పెరిగాయి. ఇదే సమయంలో నీటి సరఫరా వ్యవస్థను దుండగులు ధ్వంసం చేసేందుకు యత్నిస్తు న్నట్లు ప్రభు త్వం గుర్తించింది. ఈక్రమంలోనే ఢిల్లీ జలమంత్రిత్వ శాఖ నగరానికి వచ్చే ప్రధాన పైపులైన్లకు పహారాకాయాలని పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది. యమునా నదికి ప్రవా హం తగ్గింది. రోజుకు 70 మిలి యన్‌గ్యాలన్ల నీటికొరత ఏర్పడు తోంది. దీనితో నగరంలోని చాలాప్రాం తాలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. ప్రతి నీటిబొట్టూ విలువైనదేనని పంపిణీ వ్యవస్థను పరిరక్షించు కోవాలని కమిషనర్‌కు రాసిన లేఖలో ఢిల్లీమంత్రి అతిశి పేర్కొన్నారు, నగరానికి నీటిని సరఫరాచేసే ప్రధానపైపులైన్ల వద్ద ఢిల్లీ జల్‌బోర్డు ఇప్పటికే గస్తీబృందాలను ఏర్పాటు చేసిందన్నారు. నగరానికి నీటిని పం పిణీచేసే ప్రధానపైపులైన్లలో అనేక చోట్ల బోల్టులను తొలగించడంతో లీకేజిలు ఏర్పడుతున్నట్లు గుర్తిం చామని మంత్రి అతిశి పేర్కొన్నారు. వీటి వెనక ఏదో దురుద్దేశం లేదా విధ్వంసం ఉందనే అను మానం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో నగరానికి వచ్చే నీటిపైపులను ట్యాంపరింగ్ చేయకుండా రక్షించేందుకు 15రోజులపాటు గస్తీ నిర్వహించా లని పోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసారు. లేదం టే తాజా సంక్షోభం మరింత తీవ్రతరం అవు తుందని ఆందోళన వ్యక్తం చేసారు.

## రాజస్థాన్ కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

### 11కు పెరిగిన విద్యార్థుల మరణఘోష



**కోట(రాజస్థాన్), జూన్ 16:** రాష్ట్రంలోని కోటాలో విద్యార్థులు వరుస ఆత్మహత్యలు చేసుకుంటు న్నారు. ఐఐటి జెఇఇకి సిద్ధం అవుతున్న ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఏడాది ఇది 11వ మరణం కావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌లోని మోతీహారికి చెందిన ఆయు ష్‌జైస్వాల్ అనే 17 ఏళ్ల విద్యార్థి రెండేళ్లుగా సామ్రాట్‌చౌక్‌ప్రాంతంలో ఉంటూఐఐటి జెఇఇకి సిద్ధం అవుతున్నాడు. శనివారం రాత్రి ఆతడు గది బయటకు రాకపోవడంతోస్నేహితులు అద్దె ఇంటి యజమానికి తెలిపారు. ఎన్నిసార్లుపిలిచినా ఆయుష్ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికిచేరుకుని తలు పులు పగలగొట్టిచూస్తే గదిలో ఉరివేసుకుని కనిపించాడు. పోలీసులు ఆ విద్యార్థిని వెంటనే న్యూ మెడికల్‌కళాశాల ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటిం చారు. గదిలో ఎటువంటి లేఖలు కనిపించలేదు. ఆత్మహత్యకు గల కారణాలు కూడా తెలియ లేదు. ఆతడి కుటుంబానికి సమాచారం ఇచ్చామని, వారు వచ్చాక పోస్టుమార్టం నిర్వహి స్తామన్నారు. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధిచెందిన కోటాలో విద్యార్థులు ఒత్తిడి కారణంగానే బలవన్మరణాలకు పాల్పడు తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఆత్మహత్యలు తగ్గించేందుకు రాజస్థాన్‌ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. అక్కడి విద్యా ర్థుల కోసం హెల్ప్‌లైన్ నంబరు అందుబాటులో ఉంచినా ఆత్మహత్యలు తగ్గడంలేదు.

# భారత్‌తో కలిసి పనిచేసేందుకు కట్టుబడి ఉన్నాం: కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో



**టొరంటో, జూన్ 16:** భారత్ కెనడా సంబంధాలు తీవ్ర ఒత్తిడిలోఉ న్న సమయంలో ఇరుదేశాధి నేతలు జీ7 సదస్సు సందర్భంగా కలుసుకు న్నారు. ఈ సందర్భంగా కీలక అంశాలపై భారత్‌తో కలిసి పనిచేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఆదేశ ప్రధాని జస్టిన్‌ట్రూడో అన్నారు. భారత ప్రధాని మోడీతో భేటీ అనంతరం ఈ వ్యాఖ్యలుచేసారు. ఇరుదేశాలు కలిసి పనిచే యాల్సిన సున్నితమైన అంశాల వివరాలజోలికి తాను వెళ్లడంలేదని, కానీ కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని భవిష్యత్తులో చాలా ముఖ్యమైన పనులను మేం డీల్‌చేస్తామనిట్రూడో జీ7 చివరిరోజు మీడియాకు తెలిపారు. ప్రధాని మోడీతో ట్రూడో కరచాలనం చేస్తున్న ఫోటోను సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడోను జీ7 సదస్సులో కలిసాను అంట ూ దానికి క్యాప్షన్ జతచేసారు. మరోవైపు కెనడా ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ఇరుదేశాధినేతలు ద్వైపాక్షిక అంశాలపై సంక్షి ప్తంగా చర్చించారని పేర్కొంది. మోడీ తిరిగి ప్రధానిగా ఎన్నిక కావడంతో ట్రూడో శుభాకా ంక్షలు తెలిపారని వెల్లడించింది. జీ20 సదస్సు తర్వాత కెనడా ప్రధాని భారత్‌పై నేరుగా ఆరో పణలు చేయడంతో ఇరుదేశాల మధ్య దౌత్య పరమైన విభేదాలు వచ్చాయి. గత ఏడాది జులై 18న బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య జరిగింది. దీని వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండిం చింది. తగిన ఆధారాలివ్వాలని ఆతర్వాతే తదు పరి చర్యలు తీసుకుంటామని ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేసింది. ఈ కేసులో తాజాగా ఎడ్మంటన్ ప్రాంతంలో నివాసం ఉంటున్న కరణ్ ప్రీత్‌సింగ్(28), కమల్‌ప్రీత్‌సింగ్(22) కరణ్‌బ్రార్ (22)లను కెనడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో కేంద్ర మంత్రి సెల్ఫీలు



**న్యూఢిల్లీ,జూన్ 16:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కేంద్రమంత్రి శిరాజ్‌సింగ్‌చౌహాన్ ఢిల్లీనుంచి బోపాల్‌కువెళ్లారు. నిరాడంబర నేతగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న ఆయన తన సతీమణితో కలిసి శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. తమతో కలిసి ప్రయాణిస్తున్న కేంద్ర మంత్రిని చూడగానేప్రయాణీకులు ఆశ్చ ర్యం వ్యక్తంచేసారు. కొందరు ఆయనతో సెల్ఫీలు దిగారు. తనరైలు ప్రయాణ అనుభ వాలను కేంద్ర మంత్రి తన సోషల్‌మీడియాలో పంచు కున్నారు. ప్రధాని మోడీ మార్గదర్శ కత్వంలో మంత్రి అశ్విని‌వైష్ణవ్ కృషితో భారతీయ రైల్వేలో విప్లవాత్మక మార్పులు చోటుచేసు కున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల అవస రాలకు అనుగుణంగా ఆశాఖ నిరంతరం శ్రమి స్తోందని అభివర్ణించారు.

ఈ పోస్ట్‌సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెటిజన్లు కేంద్రమంత్రి నిరా డంబరతపై హర్షం వ్యక్తం చేస్తు న్నారు. మధ్య ప్రదేశ్‌కు దీర్ఘకాలం ముఖ్య మంత్రిగా పని చేసిన శివ రాజ్‌సింగ్ చౌహాన్ ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నిక ల్లో విదిశ నియో జకవర్గం నుంచి పోటీ చేసారు. అక్కడ ఆయన 8.2లక్షల ఓట్ల తేడాతో విజయం సాధించారు. మోడీ 3.0 మంత్రి వర్గంలో స్థానం సంపాదించారు.

# టెక్సాస్‌లో కాల్పుల మోత




**వాషింగ్టన్, జూన్ 16:** అమెరికాలో మరోసారి కాల్పుల మోతమోగింది. టెక్సాస్‌లో రెండు గ్రూపులమధ్య జరిగిన ఘర్షణ కాల్పులకు దారి తీసింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పో యారు. స్థానిక కాలమానం ప్రకారం శనివారం రాత్రిరౌండ్ రాక్‌లోని పార్కులో ఒక ఈవెంట్ జరిగింది. స్థానికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ క్రమంలోనే ఈవెంట్‌కు సమీపంలో రెండుగ్రూప్‌లమధ్య వివాదంచోటు చేసుకుంది. దీనితో ఓ వర్గం మరోవర్గంపై కాల్పులకు పాల్ప డింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలుకోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరు చిన్నారులున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే నిందితులు పరారయ్యారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తర లించి చికిత్స అందిస్తున్నారు. ఈఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

# రమేష్‌నాయక్‌కు కేంద్రసాహిత్య అకాడెమీ యువపురస్కారం



**న్యూఢిల్లీ,జూన్ 16:** నిజామాబాద్ జిల్లా యువర చయిత గిరిజన పుత్రుడు రమేశ్ కార్తీక్ నాయక్(26)కు కేంద్రసాహిత్య అకాడమీ యువ పురస్కారం లభించింది. ఈ ఏడాది వివిధ భాషల్లో అత్యుత్తమ రచనలుచేసిన రచయితకు శుక్రవారం యువ బాల సాహిత్య పురస్కారా లను ప్రకటించింది. ఇంగ్లీష్ రచయిత కె వైశాలి, హిందీ రచయిత గౌరవ్ పాండే సహా 23 మంది రచయితలను యువ సాహిత్య పురస్కార అవార్డు లకు ఎంపికచేసింది. అలాగే 24 మందిని బాల సాహిత్య పురస్కారాలకు ఎంపికచేసారు. జావేద్ అంబర్ మిషాబీకి ఉర్దూలో యువసాహిత్య పురస్కారం లభించగా బాలసాహిత్య పురస్కారం అందుకున్నవారిలో పి చంద్రశేఖర్ ఆజాద్(తెలుగు) షంశుల్ ఇస్లామ్ ఫరూఖి (ఉర్దూ) ఉన్నారు. పాఠశాల విద్యార్థిగా ఉన్నపుడే సాహిత్యంపై మక్కువ పెంచుకున్న రమేశ్ కార్తీక్‌ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎ తెలుగు, ఇంగ్లీష్‌చేసారు. ప్రస్తుతం దూరదర్శన్ లో సాహిత్య కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవ హరిస్తున్నారు. యువ, బాల సాహిత్య పుర స్కారాల కింద విజేతలకు రూ.50వేల నగదు రాగిఫలకాన్ని అందచేస్తారు.

# రెండురోజుల్లోనే మృత్యు ఒడికి చేర్చే కొత్త వైరస్



**న్యూఢిల్లీ, జూన్ 16:** జపాన్‌లో కరోనా కాలం ఆంక్షలు సడలించిన తర్వాత కొత్త వైరస్ వేగంగా వ్యాప్తిచెందుతోంది. మనిషి మాంసాన్ని తినేసే బ్యాక్టీరియా కారణంగా ఈ వ్యాధి సోకుతుందని ఈ బ్యాక్టీరియా ప్రాణాంతకమని దీని బారిన పడిన బాధితులు రెండురోజుల్లోనే మృతిచెందే అవకాశం ఉందని జపాన్ వైద్యనిపుణులు చెపు తున్నారు. కరోనా పీరియడ్ ఆంక్షలు సడలించిన అనంతరం ఈ వ్యాధి వేగంగా వ్యాప్తిచెందుతూ వస్తోంది. వైద్యుల అంచనాల ప్రకారం ఈ వ్యాధి మనిషిని 48 గంటల్లోనే మృత్యు ఒడికి చేరు స్తుంది. ఈ బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధిని స్ట్రెప్టోకోకల్ టాక్సిక్ షాక్ సింగ్రోమ్ అని చెపుతున్నారు. జపాన్‌లోనినేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫెక్షనల్ డిసీజెస్ తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి ఈ వ్యాధి కేసులు 977కిచేరాయి. గత ఏడాది 941 కేసులునమోదయ్యాయి. ఈ సంస్థ 1999నుంచి ఈ వ్యాధికి సంబంధించిన రికార్డులు భద్ర పరుస్తోంది. మొదట గొంతునొప్పితో మొదలవు తుంది. అలాగే శరీరంలోని వివిధ అవయవాల్లో వాపు నొప్పి జ్వరం మొదలైన లక్షణాలు కనిపి స్తాయి. ఇది శ్వాస సమస్యలు అవయవ వైఫల్యా నికి దారితీసి చివరికి బాధితుడిని మృత్యు ఒడికి చేరుస్తుంది. 50 ఏళ్లపైబడిన వారిలో ఈవ్యాధి వచ్చే ప్రమాదం అధికంగా ఉంటున్నదని సర్వేల్లో తేలింది ఈ వ్యాధిపై టోక్యో ఉమన్ మెడికల్ యూనివర్సిటీ అంటువ్యాధుల ప్రొఫెసర్ కెన్ కికుచి మాట్లాడుతూ ఈ వ్యాధి సోకినపుడు మర ణం 48 గంటల్లో సంభవించే అవకాశం ఉన్నద న్నారు. జపాన్‌లో ఈఏడాది చివరినాటికి ఈ కేసుల సంఖ్య 2500కి చేరుకోవచ్చని కికుచి తెలిపారు.

# డిజెబి కార్యాలయం ధ్వంసం.. ఆప్, బిజెపి మాటల యుద్ధం




**న్యూఢిల్లీ, జూన్ 16:** దేశ రాజధాని ఢిల్లీలో తలెత్తిన నీటి సంక్షోభం మరింత ముదురుతోంది. ఆప్, బిజెపి కార్యకర్తల మధ్య నిరసనల పర్వం క్రమంగా విధ్వంసకాండకు దారితీస్తోంది. నీటి సంక్షోభంపై ఆగ్రహించిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఛతర్పూర్‌లోని ఢిల్లీ జల్‌బోర్డు (డిజెబి) కార్యాలయాన్ని ఆదివారం ధ్వంసం చేశారు. కార్యాలయం అద్దాలు, మట్టికుండలు పగిలినట్లు పలు విడియోలు సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తున్నాయి. ఈ విధ్వంసానికి సంబం ధించిన ఒక విడియో ఆమ్ ఆద్మీ పార్టీ షేర్ చేస్తూ, బిజెపి కార్యకర్తలే ఈ విధ్వంసానికి పాల్ప డ్డారని ఆరోపించింది. బిజెపి జిందాబాద్ అంటూ ఆపార్టీ కార్యకర్తలు ఎలాంటి విధ్వంసం సృష్టిం చారో చూడండని 'ఆప్' సామాజిక మాధ్యమం 'ఎక్స్'లోమండిపడింది. ఒకవైపు హర్యానాలోని బిజెపి ప్రభుత్వం ఢిల్లీకి నీటి వాటా ఇవ్వ కుండా అడ్డుకుంటోందని, మరోవైపు ఢిల్లీప్రజల ఆస్తులను బిజెపి ధ్వంసం చేస్తోందని ఆరోపించింది.

**ప్రజాగ్రహం సహజమేనన్న బిజెపి:** కాగా, ప్రజల ఆగ్రహం సహజమేనని, ఆగ్రహంలో ఉన్నప్పుడు ప్రజలు ఏదైనా చేస్తుంటారని బిజెపి నేత రమేశ్ బిదూరి వ్యాఖ్యానించారు. ఆగ్రహించిన ప్రజలను అదుపుచేస్తున్న బిజెపి కార్యకర్తలను తాను అభినందిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం, ప్రజల ఆస్తులను ధ్వంసం చేయడం వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదని హితవు పలికారు. ప్రజాగ్ర హానికి ఆప్ ప్రభుత్వ అవినీతి, నిర్వహణాలోపాలే కారణమని బిజెపి ఎంపి హర్ష మల్హోత్రా తప్పుపట్టారు. ప్రజల అవసరాలకు తగినంత నీరు ప్రభుత్వం అందుకుంటోందని, అయితే ప్రభుత్వ అవినీతి, సరైన ప్రణాళిక, కార్యాచరణ లేకపోవడమే ప్రస్తుత నీటి కొరతకు కారణమని ఆయన ఆరోపించారు. కాగా, ద్వారకా జిల్లాలోనూ కామన్ వాటర్ ట్యాప్ నుంచి నీళ్లు పట్టుకునే విషయంలో తలెత్తిన ఘర్షణలో ముగ్గురు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఇందులో ఎలాంటి మతపరమైన కోణం లేదని, ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

# మద్యం ఫ్యాక్టరీలో బాలకార్మికులు 50 మందిని రక్షించిన ఎన్సీపిసిఆర్



**భోపాల్, జూన్ 16:** మద్యం ఫ్యాక్టరీలో పిల్లలు పనిచేస్తున్నట్లు జాతీయ బాలల పరిరక్షణ కమి షన్‌కు ఫిర్యాదులు అందాయి. ఈక్రమంలో మ ద్యం తయారీ సంస్థపై దాడిచేసారు. సుమారు 50 మంది పిల్లలను రక్షించారు. అయితే ఆ తర్వాత ఆ పిల్లలు అక్కడినుంచి మాయమ య్యారు. మధ్యప్రదేశ్‌లోని రైసిన్‌జిల్లాలో ఈసంఘటన జరిగింది. సెహత్ గంజ్‌లోని సోమ్ డిస్టిలరీస్, బ్రూవరీస్‌లో బాలకార్మికులతో పనులుచేయిస్తున్నట్లు బచ్‌పన్ బచావో ఆందోళన్ సంస్థ నుంచి తమకు ఫిర్యాదు అందిందని ఎన్సీ పిసీఆర్ ఛైర్మన్ ప్రియాంక్ కనుంగో తెలిపారు. శనివారం తమ బృందంతో కలిసి అక్కడ రైడ్ చేసినట్లు చెప్పారు. సుమారు 50 మంది బాలబాలికలను రక్షించినట్లు వెల్లడించారు. కాగా పిల్లలను స్కూలుబస్సులో మద్యం ఫ్యాక్టరీకి తరలించి పనులు చేయి స్తున్నట్లు తమకు తెలిసిందని ప్రియాంక్ కనుంగో తెలిపారు. రసా యనాల వల్ల పిల్లల చేతులు పాడయ్యాయని అన్నారు. రక్షించిన పిల్లలను అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. అయితే కొన్ని గంటల తర్వాత ఆ పిల్లలు మద్యం ఫ్యాక్టరీనుంచి మాయ మయ్యారని ఎన్సీ పిసీఆర్ ఛైర్మన్ ఆరోపించారు. మరోవైపు మధ్య ప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈసంఘటనపై స్పందిం చారు. కార్మిక, ఎక్సైజ్ పోలీస్‌శాఖలనుంచి సమగ్ర నివేదికలనుకోరామని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. బాధ్యు లపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఐసియు వార్డులో పెళ్లి, విడియో వైరల్, తండ్రి కోరిక నెరవేర్చిన కుమార్తెలు



**లక్నో, జూన్ 16:** అనారోగ్యంతో ఆస్పత్రిలోని ఐసి యులో ఉన్న తండ్రి కోరికను ఇద్దరు కుమార్తెలు నెరవేర్చారు. వైద్యులు, సిబ్బంది సమక్షంలో ఆయన కళ్లెదుట వివాహం చేసు కున్నారు. ఈ అసాధారణమైన పెళ్లికి సంబం ధించిన విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మోహన్‌లాల్‌గంజ్ గ్రామానికి చెం దిన 70 యేళ్ల జునైద్ మియాన్ తీవ్ర అనారో గ్యానికి గురయ్యాడు. చావు బతుకుల మధ్య ఉన్న ఆయనకు లక్నో హాస్పిటల్‌లోని ఐసియులో చికి త్స అందిస్తున్నారు. కాగా, జునైద్ మియాన్ ఇద్ద రు కుమార్తెలకు పెళ్లి సంబంధాలు కుదిరాయి. మరికొన్ని రోజుల్లో వారికి వివాహం జరగాల్సి ఉంది. అయితే తండ్రి జునైద్ ఆస్పత్రిపాలు కావడంతో కుమార్తెలు ఆం దోళన చెందారు. వారి పెళ్లి చూడాలన్న తండ్రి కోరికను నెర వేర్చారు. ఆయన కళ్ల ముందే పెళ్లి చేసు కోవాలని నిర్ణయించారు. దీంతో ముంబైకి చెందిన వరులు లక్నో చేరుకున్నారు. మరోవైపు శనివారం జునైద్ కుమార్తెలు, వరులు, నిఖా జరిపే మత పెద్ద, ఒకరిద్దరు బంధువులు మెడి కల్ దుస్తులు ధరించారు. ఐసియులోని మిగతా రోగులకు ఇబ్బంది కలుగకుండా, వైద్యుల సమక్షంలో చాలా సింపుల్‌గా ఐదు నిమిషాల్లో పెళ్లి తంతు పూర్తి చేశారు.

అసాధారణ రీతిలో జరిగిన ఈ పెళ్లికి సంబంధించిన విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# కాంగ్రెస్ అంటేనే సామాన్యులపై భారం

## పెట్రోల్ ధరలు పెంచడంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అంటేనే అధిక ఇంధన ధరలు, అధిక ద్రవ్యోల్బణం, సామాన్య ప్రజలపై భారం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. కర్ణాటకలో పెట్రోల్ అమ్మకాలపై పన్ను పెంచడంపై కిషన్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇంధన ధరలు పెరుగుతున్నాయని ధ్వజమెత్తారు. కర్నాటకలో లీటరు పెట్రో ధర రూ.103.44 ఉంటే తెలంగాణలో రూ.109.41 ఉందని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో రూ.94.44 ఉత్తర ప్రదేశ్‌లో రూ. 94.70, ఉత్తరాఖండ్‌లో రూ.93.82, హర్యాణాలో 95.46లు, గోవాలో 95.36లు ఉందన్నారు. ఎన్నికలు ముగియడానే ప్రజలపై కాంగ్రెస్ సర్కార్‌భారం మోపుతుందని దుయ్యబట్టారు.

# వ్యవసాయశాఖ పేరును మార్చాలి

## వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలి

## రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ డా.చిన్నారెడ్డి

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖ పేరును వ్యవసాయ - రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైఎస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులను కోరారు. రైతుల సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేసే వ్యవసాయ శాఖ పేరుతో రైతు సంక్షేమం అనే పేరును జోడిచాలన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖగా పిలిచేవారని, అయితే టిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ శాఖగా మాత్రమే మార్చారన్నారు. రైతు సంక్షేమం పేరును తొలగించాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖగా అమలు చేస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని అధికారంలోకి రాగానే వ్యవసాయ - రైతు సంక్షేమశాఖగా నామకరణం చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టో పేర్కొందన్నారు. అందులో భాగంగానే వ్యవసాయ రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలన్నారు.

వ్యవసాయ - రైతు సంక్షేమశాఖగా నామకరణం చేస్తే రైతులకు ఈ శాఖ తమ కోసం ఉన్నట్లుగా భావన కలుగుతుందన్నారు. ఈమేరకు సిఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు తీసుకోవాలన్నారు.



# స్విఫ్ట్ జడ్ సీరిస్‌తో మారుతి సుజికి కొత్త చరిత్ర ఆరంభం

## 25.75 కి.మి లీటరు ఇంధన వినియోగం

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** స్విఫ్ట్ జడ్ ఫోర్త్‌జనరేషన్ సీరిస్‌తో మారుతి సుజికి కొత్త చరిత్రకు ఆరంభం పలికిందని టిఎస్ఎం ఎంఎస్ఐఎల్ కౌశిక్, వరుణ్ మోటార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్‌సి రాజు, జనరల్‌మేనేజర్ కె. కృష్ణకుమార్ అన్నారు. దేశంలో 2005 నుంచి 29లక్షల మంది వినియోగ దారులు స్విఫ్ట్ ప్రయాణికుల కార్లను ఉపయోగిస్తునాననరు. మారుతి డ్రైవింగ్‌స్కూల్ బాలనగర్ వద్ద 175 కార్ దిఎపిక్ న్యూసిఫ్ట్ మాస్ డెలివరీ ఆదివారం జరిగింది. దిఎపిక్ న్యూ సిఫ్ట్ జడ్‌సీరిస్ ఇంజన్ సంబందించిన 50 వాహనాలు వరుణ్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ బాలనగర్ మారుతి డ్రైవింగ్ స్కూల్ వద్ద వినియోగదారుడికి విడుదల చేసింది. ఫోర్త్ జనరేషన్ స్విఫ్ట్ ఇంధన పొదుపు విషయంలో హ్యాచ్‌బ్యాక్ సెగ్మెంట్ కలిగి ఉండి 25.75కిలోమీటర్లు లీటర్ ఇంధనంతో వెళుతుంది. ఇది 14శాతం ఇతర వాహనాల కంటే మెరుగైన ఫలితాలు ఇస్తుంది. 4వతరం స్విఫ్ట్ సరికొత్త క్యాబిన్ ప్రియం ఇంటీరియర్ ఉండటంతో స్పోర్టీ భావోద్వేగంతో కూడిన ఉత్సాహం యువతకు కలిగిస్తుంది. క్రూయిస్ కంట్రోల్, కీలెస్ ప్రవేశం స్వీటసీట్లు, ఎసి వెంట్‌లు వెనుక కూడా ఉండటం దీనికి ప్రత్యేక ఆకర్షణ యాంటి లాకింగ్ బ్రేకింగ్ సిస్టమ్‌కు ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబూషన్ హాచ్‌బ్యాక్ అదనపు సౌకర్యం కూడా ఉంది. వెనుక కూడా కెమెరా ఉండటంతో రివర్స్ చేయడంలో కూడా సులభంగా ఉంటుంది. 1197సిసి ఇంజన్ ఉండటంతో జడ్ సీరిస్ 60కెడబ్ల్యు ఉంది. షో రూమ్ ధర 6.49లక్షలు ఉండటంతో మధ్య తరగతి పేదలకు ఇతర ఉన్నత వర్గాలకు ఈ జడ్ సీరిస్ అత్యంత అందుబాటలో ఉండే ప్యాసింజర్ వాహనంగా మన్నన పొందుతున్నది.

## విచారణ కమిషన్‌కు కెసిఆర్ రాసిన లేఖపై

# సిఎం, డిప్యూటీసిఎం ఎందుకు స్పందించడం లేదు?

## బిజెపిఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన విచారణ కమిషన్‌కు మాజీ సిఎం కెసిఆర్ రాసిన లేఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఎందుకు స్పందించడం లేదని బిజెపిఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. కమిషన్ విచారణను కెసిఆర్ ఎలా తప్పుపడతారన్నారు. మాజీ సిఎం కెసిఆర్ రాసిన లేఖ అప్రజాస్వామికమని అన్నారు.

ప్రభుత్వంన అపాయింట్ చేసిన పవర్ కమిషన్‌పై కెసిఆర్ ఎదురుదాడి చేస్తున్నారన్నారు. ఈ విషయంలో రేవంత్, భట్టి స్పందించడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అక్రమాలు బయటకు రావాలంటే కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టం అమలుపై ఆరోపణలు అవాస్తవం

## టిజిఎస్ఆర్టీసీ స్పష్టం

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టం అమలు విషయంలో వస్తున్న ఆరోపణలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఖండించింది. ఉన్నత స్థాయి కమిటీ సిఫారసు మేరకు బోర్డు అనుమతితోనే ఈ వ్యవస్థను సంస్థ అమలు చేయడం జరుగుతోందనీ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని వస్తున్న నిరాధారమైన ఆరోపణలలో ఏమాత్రం వాస్తవం లేదని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. ఈమేరకు ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో నియమ నిబంధనలకు లోబడి బోర్డు అనుమతితోనే సంస్థలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొంది. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టంను అమలు చేయాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం 2022లోనే నిర్ణయించింది. బస్సుల్లో యూపీఐ, డెబిట్, క్రెడిట్ కార్డులతో కూడిన డిజిటల్ పేమెంట్స్, స్మార్ట్‌కార్డ్, మొబైట్ టికెట్స్, మొబైల్ బస్‌పాస్‌ల సౌకర్యం కల్పిస్తూ సేవలను మరింతగా సులభతరం చేయడమే ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం. ఈ వ్యవస్థ వల్ల రియల్ టైం సమాచారం ఎప్పటికప్పుడు క్షణాల వ్యవధిలో సంస్థకు తెలుస్తుంది. ఈ సమాచారంతో ప్రయాణికుల డిమాండ్ మేరకు రద్దీని బట్టి సర్వీసులను ఏర్పాటు చేసుకోవచ్చు. ప్రస్తుత టికెటింగ్ వ్యవస్థ కంటే ఇది ఎంతో మెరుగైంది. నిబంధనలకు విరుద్ధంగా ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టం అమలు జరుగుతుందనే ఆరోపణల్లో వాస్తవం లేదనీ, సంస్థ నియమ నిబంధనలకు లోబడి బోర్డు అనుమతితోనే సర్వీస్ ప్రొవైడర్ ఎంపిక జరిగిందని స్పష్టం చేసింది. సంస్థకు సంబంధించిన టెండర్, ఒప్పందాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, రవాణా మంత్రిత్వ శాఖకు గానీ, ఎలాంటి ప్రమేయం ఉండదు. పూర్తిగా బోర్డు అనుమతి మేరకే సంస్థలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొంది. ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ సౌకర్యవంతమైన వేగవంతమైన సేవలందిస్తూ ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు మరింతగా సేవ చేసేందుకు రెండున్నరేళ్లుగా ఎన్నో కార్యక్రమాలను సంస్థ అమలు చేస్తూ వస్తోంది. అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి విప్లవాత్మక మార్పులను సంస్థలో తీసుకురావడం జరిగింది. బోర్డు పారదర్శకంగా నిర్ణయాలు తీసుకుని వాటిని సమర్థవంతంగా అమలు చేయడం వల్లనే అత్యుత్తమ ప్రజా రవాణా సంస్థగా నేడు టీజీఎస్ఆర్టీసీ నిలిచింది. దీనికి విరుద్ధంగా టీజీఎస్ఆర్టీసీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం ఏమాత్రం సమంజసం కాదని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది.

# హనుమంతరావుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి

## సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికపై నుంచి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి హనుమంతరావుకు పుష్పగుచ్ఛం ఇచ్చేఫోటోతో ఎక్స్ వేదికపై శుభాకాంక్షలు సందేశం పంపారు. భగవంతుడు ఆయురారోగ్యాలు విహెచ్‌కు ప్రసాదించాలని కాంగ్రెస్‌పార్టీకి ఆయన మరింత సేవలు చేయాలన కోరుతూ రేవంత్ ట్వీట్ చేశారు.

# త్యాగం, సహనానికి ప్రతీక బక్రీద్

## ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** బక్రీద్ పండుగ త్యాగం, సహనంకు ప్రతీక అని దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరిస్తూ పండుగ ప్రశాంత వాతార్ణంలో జరుపుకోవాలని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ముస్లిం సోదరసోదరిమణులకు బక్రీద్ సందర్భంగా ఆయన తన శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థన తరువాత వాహనా ర్యాలీని ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జరుపుకోవాలని యువతను కోరారు. కరుణ, భక్తికి, విశ్వాసానికి ఐక్యతకు ఈ పండుగ ఒక సంకేతం అని ఆయన అన్నారు. అల్లా మహ్మద్ ప్రవక్త ఆశిస్సులతో తెలంగాణలో ప్రజలు సుఖశాంతులతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఆయన అన్నారు.

# ప్రభుత్వ ఆదాయం పెంపు లక్ష్యంగా రాష్ట్రంలో పెరగనున్న మద్యం ధరలు?

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో మద్యం ధరలు పెరగనున్నట్లు తెలిసింది. సాధారణంగా ప్రతీ రెండేళ్లకు ఒకసారి మద్యం ధరలు పెంచుతారు. రాష్ట్రంలో 2022 మార్చిలో లిక్కర్ రేట్లు పెంచారు. మళ్లీ ఏడాది మార్చిలోనే పెంచాల్సి ఉంది. కానీ పార్లమెంటు ఎన్నికల కారణంగా ధరల పెంపు వాయిదా పడింది. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్రంలో లభ్యమవుతున్న అన్ని



రకాల బ్రాండ్ల మద్యంపై 20 నుంచి 25 శాతం వరకు ధరలు పెంచనున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం అమ్మకాల ద్వారా ఏటా రూ.37 వేల కోట్ల ఆదాయం సమకూరుతోంది. తెలంగాణకు ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు కొంత అదనపు ఆదాయం కావాలి. ఈమేరకు ప్రస్తుతం మద్యం ధర పెంచితే అదనపు ఆదాయం వస్తుంది. ఇలా అన్ని రకాల ఆల్కహాల్ బ్రాండ్ల ధరలను 20 నుంచి 25 శాతం వరకు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఏ రాష్ట్ర ప్రభుత్వానికి అయినా ప్రధాన ఆదాయ వనరుల్లో మద్యం కూడా ఒకటి. ఈ ధరలు పెంపుపై వచ్చిన ఆదాయాన్ని రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు వినియోగించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఏటా ప్రభుత్వానికి రూ. 37 వేల కోట్ల వరకు సమకూరుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త సంక్షేమ పథకాలు అమలుకు ఈ పెరిగిన ఆదాయం కచ్చితంగా అక్కరకు వస్తుంది. కాబట్టి దాదాపుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచే అవకాశమే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో మద్యం విక్రయాల ద్వారా అధిక ఆదాయం సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల కొన్ని కొత్త బ్రాండ్లకు అనుమతి ఇచ్చింది. అయితే, మద్యం ప్రియుల నుంచి వస్తున్న వ్యతిరేకతతో పాటు కొత్త కంపెనీల నుంచి వస్తున్న ఉత్పత్తుల నాణ్యత, ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

కొత్త మద్యం బ్రాండ్ల వ్యవహారం తలనొప్పిగా మారడంతో కొత్త కంపెనీలకు ఇవ్వాల్సిన అనుమతులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. తెలంగాణలో కొత్త బీర్లు సరఫరా చేసేందుకు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఇటీవల ఐదు కొత్త కంపెనీలకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఈ ఐదు కంపెనీలు తెలంగాణలో దాదాపు 27 రకాల బీర్‌లను ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేశాయి. అయితే, లైసెన్స్ పొందిన కంపెనీలకు సరైన నేపథ్యం లేకపోవడం, కొన్ని చోట్ల కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు కథనాలు రావడంతో ప్రజలు, మద్యం ప్రియుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో ఆయా కంపెనీల ప్రతినిధులతో చర్చించి వాటికి ఇచ్చే అనుమతులను ప్రస్తుతానికి ప్రభుత్వం నిలిపివేసినట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు, కొత్త నరబాండ్ బీర్‌లకు అనుమతులపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకు ప్రయత్ని స్తోందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రంలో కొత్త బ్రాండ్ల కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదనీ, పరిశీలించలేదని స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో కొత్త బ్రాండ్ల విక్రయాలకు సంబంధించి బేవరేజెస్ కార్పొరేషన్ మాత్రమే అనుమతి మంజూరు చేస్తుందనీ, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మద్యం ధరల ధరలు పెంచడానికి సిద్ధమైనట్లు సమాచారం.

# మెదక్ ఘటనపై హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆరా

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో జరిగిన ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆరా తీవారు. పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమాజంలో అశాంతి నెలకొల్పే విధంగా ఎవరు వ్యవహరిం చినా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధితుల పక్షాన పోలీసులు నిలబడటమే కాకుండా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులపై అక్రమ కేసులు బనాయించడంకానీ, అమాయకులను ఇబ్బందులకు గురిచేసే చర్యలను కానీ చేపట్టవద్దని స్పష్టం చేశారు. మెదక్ ఘటనలో పోలీసులు తీసుకునే చర్యల ఆధారంగానే పరిస్థితులు చక్కబడతాయని వెల్లడిం చారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో ఏ ఒక్కరికి కొమ్ముకాయకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు.

# పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం భూములను పంచాలి

## విముక్త చిరుతల కక్షి(విసికె) రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 16, ప్రభాతవార్త:** భూమిలేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం భూమి పంచాలని విముక్త చిరుతల కక్షి(విసికె) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ(బొజ్జాతారకం) ఆధ్వర్యంలో ఆ పార్టీ కోఆర్డినేటర్ జన్ను సాంబన్న అధ్యక్షతన 'భూమిని పంచు-బడ్జెట్ పెంచు' అనే అంశంపై రాష్ట్ర సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక దశాబ్దాలుగా భూమి కోసం పోరాటాలు జరిగాయని, భూ సంస్కరణ చట్టాలు రావడంతో మిగులు భూములు ఏర్పడ్డాయని, రాష్ట్రంలో 4లక్షల ఎకరాల మిగులు భూములున్నాయని, వాటిని గత కెసిఆర్ ప్రభుత్వం వేలం వేసి అమ్ముకుందన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్‌ను ఓడించి రేవంత్ రెడ్డికి అధికారాన్ని అప్పగించారని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను వేలం వేస్తుందని విమర్శించారు. పట్టణ, గ్రామీణ గరిష్ట భూపరిమితి చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250గజాల భూమిని ఇస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలల్లో ఇచ్చిన హామీమేరకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సభకు అధ్యక్షత వహించిన జన్ను సాంబయ్య మాట్లాడుతూ భూమి ఉంటేనే ఆర్థిక అసమానతలు తొలగిపోతాయన్నారు. సభను అంకేశ్వరపు రమేశ్ సమన్వయం చేయగా విసికె అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్, ఆలిండియా ఓబీసీ జాక్ నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ సీనియర్ నాయకులు శ్రీరాములు పైడి తదితరులు పాల్గొన్నారు. కాగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా జన్ను సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



సన్మానగ్రహీతలు అష్టావధాని, పృచ్ఛకులతో డా. కె.వి.రమణాచారి, వెంకటరమణ, దత్తాత్రేయశర్మ, విజయకుమార్ తదితరులు

# అసాధారణ అష్టావధానం

## సంగీత సాహితీ సమర్చనం అద్భుత ప్రక్రియ : డా.కెవి రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 16, ప్రభాతవార్త:** ప్రముఖ గీతావధాని యట్టంశెట్టి ఉమామహేశ్వరావుచే అష్టావధానం అద్భుతమని, సంగీత సాహితీ సమర్చనాలు మహాద్భుత ప్రక్రియలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. సంగీత సాహిత్య కళానిధి, హరికథా చూడామణి, గానకళాప్రపూర్ణ, అష్టావధాన సార్వభౌమ శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల శతజయంతి సందర్భంగా శ్రీ కళామంజరి, నవ్యసాహితీ సమితి సంయుక్త నిర్వహణలో సంగీత సాహితీ సమర్చనలో గీతావధాని యట్టంశెట్టి ఉమామహేశ్వరరావుచే అష్టావధానం, సంగీత సమర్చన, సంగీత నీరాజనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి అన్నారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో గౌరవ అతిథులు డా. రేవూరి అనంత పద్మనాభరావు, మరుమాముల వెంకటరమణశర్మ, ఆచార్య ఫణీంద్ర, వేమరాజు విజయకుమార్ తదితరులతో కలిసి డా. కె.వి.రమణాచారి అవధాని ఉమామహేశ్వరరావు, పృచ్ఛకులు చిటితోటి విజయకుమార్, ప్రభాకరరావు, డా. మల్లిపూడి రవిచంద్ర, పాలపర్తి హవీలా, సుసర్ల సుధన్వ, వనారస శ్రీనివాసరావు, సాహిత్, డా. మరుమాముల దత్తాత్రేయశర్మ తదితరులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా శతావధాన విద్వన్మతాళ ఆముదాల మురళి ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యుల సాహితీ వరివస్య అనే అంశంపై ఉపన్యాసం కావించారు.

# అన్ని శాఖల్లో పదోన్నతుల ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలి

## వ్యవసాయ శాఖ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైద్యనాథ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని శాఖల్లోని ప్రమోషన్ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ శాఖ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైద్యనాథ్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర నాయకులు ఏలూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వైద్యనాథ్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించినటువంటి అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ముఖ్యంగా జీవో 317 సమస్యలను పరిష్కరించాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులకు వాహన సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్నటువంటి బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. గెజిటెడ్ అధికారుల సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఏవిజికె.ప్రసాద్, కోశాధికారి డాక్టర్ సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు

## 164 కిలోల గంజాయి, మూడు కార్లు జప్తు





అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్, చిత్రంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాసరావు తదితరులు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** జంట నగరాలలో గంజాయి వ్యసనపరులతో పాటు వీటిని అమ్మే చిన్నపాటి నేరగాళ్లకు, ఎపి, మహారాష్ట్రలోని ఇతర స్మగ్లర్లకు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న రెండు ముఠాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 164 కిలోల నాణ్యమైన గంజాయితో పాటు మూడు కార్లు, సెల్‌ఫోన్లు, ఒక బైక్‌ను జప్తు చేశారు. ఇందులో మొదటి ముఠా మొహదీపట్నం పరిధిలో పట్టుబడగా రెండవ ముఠా పాతబస్తీలోని భవానినగర్‌లో దొరి కింది. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. మొదటి ముఠా వివరాలు ఇలావున్నాయి. కామారెడ్డి జిల్లా కోర్నపల్లి తాండకు చెందిన ధరావత్ రవి (40) చాలా కాలంగా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నాడు. ఒడిషాలోని గోవింద్ రవి అనే వ్యక్తితో పాటు మరికొందరు వ్యక్తు ల నుంచి తక్కువ ధరకు గంజాయి కొంటూ దానిని తెలంగాణ సహా మహారాష్ట్రకు స్మగ్లింగ్ చేయసాగాడు. ఈ క్రమంలో ఇతను మహారాష్ట్రలోని వార్ధతో పాటు కామా రెడ్డిలో పోలీసులకు దొరికి పోయాడు. కాగా ఇతని ముఠాలో మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన సయ్యద్ బహదూర్ (28), అదే ప్రాంతానికి చెందిన ఆనంద రాంజి కదం (35) (ఇతను డ్రైవర్‌గా వు న్నాడు) కీలకంగా వుండసాగారు. కాగా రవి కొద్ది రోజుల క్రితం ఒడిషాలోని ముచుంపుట్ అనే ప్రాంతానికి వెళ్లి అక్కడ తనకు తెలిసిన గోవింద్ రవి అనే వ్యక్తి దగ్గర 100 కిలోల నాణ్యమైన గంజాయిని ఖరీదు చేశాడు.

అనంతరం దీనిని 32 ప్యాకెట్లలో భద్రపరిచి కారులో దాచాడు. ఈ కారులో రవితో పా టు డ్రైవర్ కదం, బహదూర్‌లు కలిసి రెండు రోజుల క్రితం హైదరాబాద్‌కు వచ్చారు. అనంతరం వీరు తమ వద్ద వున్న గంజాయిని మొహదీపట్నం పరిధిలోని పా రామౌంట్ కాలనీలో దాచే ందుకు యత్నిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు శ నివారం రాత్రి దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా గంజాయితో పాటు కారును, నిందితుల వద్ద వున్న నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం హుమాయూన్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

రెండో ముఠా వివరాలిలా ఉన్నాయి. కార్వాన్‌లోని జిర్రా ప్రాంతానికి చెందిన షేక్ పర్వేజ్ (42) ఈ ముఠాకు నాయకుడు. ఇతను కూడా అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్, ఒడిషాలోని మారు మూల ప్రాంతాలలో గల గంజాయి స్మగ్లర్లతో సంబంధాలు పెట్టుకుని వారి వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయిని కొంటూ దానిని ఎక్కు వ ధరకు ఎపితో పాటు తెలంగాణలో అమ్మడం ఇతని వృత్తి. ఈ క్రమంలో ఇతనిపై లంగర్‌హౌజ్‌తో పాటు ఎపిలోని రావులపాలెంలో కేసులున్నాయి. కాగా ఇతని ముఠాలో పాతబస్తీలోని వట్టేపల్లికి చెందిన అబ్దుల్ రవూఫ్ (30) (ఇతను కారు డ్రైవర్ )తో పాటు వికారాబాద్ జిల్లా పూడూరుకు చెందిన మహమ్మద్ అన్వర్ (33) (ఇతను కూడా కార్ డ్రైవరే) కీలకంగా వున్నారు. ఇందులో రవూఫ్‌పై రాచకొండ, నిర్మల్, ఛత్రినాకలో గంజాయి స్మగ్లింగ్ కేసులున్నాయి. అన్వర్‌పై నిర్మల్‌లో గంజాయి స్మగ్లింగ్ కేసు వుంది. ఈ ముఠా వారం రోజుల క్రితం ఒడిషాలోని కలిమెలకు వెళ్లి అక్కడ గంజాయి సాగుతో పాటు స్మగ్లింగ్ చేసే దీపక్ అనే వ్యక్తి నుంచి 64 కిలోల నాణ్యమైన గంజాయిని ఖరీదు చేశారు. అనంతరం రెండు కార్లలో గంజాయిని హైదరాబాద్‌కు రక్షణ వలయంలో తరలించారు. రెండు కార్లలో పర్వేజ్, రవూఫ్ వుండ గా అన్వర్ హైదరాబాద్ వరకు కారులో వచ్చి అనంతరం ఒక మోటార్ సైకిల్‌పై పైలట్‌గా వున్నాడు. కాగా ఈ ముఠా కదలికలపై నిఘా వుంచిన దక్షిణ, తూర్పు మ ండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం రాత్రి భవానినగర్ పరిధిలో ముగ్గురిని పట్టుకున్నారు. వీరి వద్ద 64 కిలోల నాణ్యమైన గంజాయితో పాటు రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్, మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశా రు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం భవానినగర్ పోలీసులకు అప్పగించారు. కాగా రెండు గంజా యి ముఠాలను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులను డిసిపి రష్మీ పెరుమాళ్ అ భినందించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పోలవరానికి చంద్రబాబు



**ఎన్నో సంవత్సరాల క్రితమే పూర్తి కావలసిన పోలవరం ప్రాజెక్టు ఇంకా నత్తనడకన సాగుతూనే ఉంది. నవ్యాంధ్ర ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే పూర్తి చేయాలని సంకల్పించారుగానీ పది సంవత్సరాలు గడచినా బాలారిష్టాలను దాటి ముందుకు సాగలేక పోతోంది. నేటి పర్యటనలో సిఎం చంద్రబాబు మళ్లీ ఏం చెబుతారో చూడాలి.**

## ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించనున్న ఎపి సిఎం

## ఎక్కడ ఆగిందో, లోపాలేమిటో అంచనా

## జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష

## ఇక నిర్మాణం పనులు వేగవంతమయ్యే అవకాశం



**విజయవాడ, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.ప్రాజెక్ట్‌కు ప్రస్తుతం కీలక సాంకేతిక అంశాలుగా ఉన్న అత్యంత ముఖ్యమైన కట్టడం దయాఫ్రం వాల్ విషయంలో పరిష్కార మార్గం యోచిస్తామన్నారు. తమ ప్రభుత్వ హయంలో విదేశీ కంపెనీ బావర్‌తో ఈ పనులు చేయించినట్లు వివరించారు.నదీ గర్భంలో 70 మీటర్ల లోతు నుంచి ఈ కట్ ఆఫ్ వాల్ నిర్మించాల్సి వచ్చిందన్నారు. సిఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తరువాత పోలవరం క్షేత్రస్థాయి పర్యటనకు ఈ నెల17న బయలుదేరి వెళ్తున్నారు. సోమవారం ఉదయం 9.30గంటలకు సిఎం చంద్రబాబు పోలవరం చేరుకోనున్నారు. ప్రాజెక్ట్‌లోని అన్ని విభాగాలను పరిశీలించి, పోలవరం ప్రాజెక్టు అధికారులు, జలవనరు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించ నున్నారు.పోలవరం ప్రాజెక్టు పనులను మళ్లీ పరుగులు తీయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.2014-2019 నడుమ సీఎంగా చంద్రబాబు గతంలో ఉన్నప్పుడు ప్రతి సోమవారం ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించే వారు.ఆ ఆనవాయితీని కొనసాగించే దిశలో సీఎంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు సంబంధించి అనేక సమస్యలున్నాయి. దయాఫ్రమ్ వాల్ డ్యామేజీ,తిరిగి నిర్మాణం,ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్రం నుంచి అవసరమైన నిధుల మంజూరు, ప్రాజెక్ట్‌నిర్మాణం నిరాశ్రయులకు పునరావాసం వంటివి అత్యంత కీలకమైనవి. పోలవరంలో ప్రస్తుత సవాళ్లను అధిగమించాలంటే అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం, అనుభవం ఉన్న నిపుణులు అవసరమని కేంద్ర జలశక్తి సంఘం స్పష్టం చేసింది.ఇందుకోసం ఇంటర్నేషనల్ డిజైన్: ఏజెన్సీ (ఐడీఏ) సహకారం తీసుకోవాలని నర్ణయించింది.దాంతో పోలవరం ప్రాజెక్టు అథారిటీ అంతర్జాతీయ బిడ్లను ఆహ్వానించింది.ఆ ఏజెన్సీ తరచు ప్రాజెక్టునుసందర్శిస్తూ ప్రస్తుతసవాళ్ల పరిష్కారానికి డిజైన్లు ప్రతిపాదించాలి. రాష్ట్ర జలవనరుల శాఖ, పిపిఎ అనుసంధానంచేసుకుంటూ డిజైన్లుప్రతిపాదించాలి.వాటిని కేంద్ర జలసంఘం.,రాష్ట్ర జలవన రులశాఖ, పిపిఎ పరిశీలించి తుదినిర్ణయంతీసుకోవాలని కేంద్రజలసంఘం నిర్ణయించింది. ఈ విషయం లోను తుది నిర్ణయాలు తీసుకోవాలి. పోలవరం పర్యటన సందర్భంగా సిఎం చంద్రబాబు జలవనరుల శాఖాధికారులతో మాట్లాడుతూ వరదల నుంచి గత ప్రభుత్వం ఈ కట్టడాన్ని రక్షించలేకపోయిందన్నారు. ఎగువ కాఫర్ డ్యాంలో ఉన్న గ్యాప్‌లను సకాలంలో పూడ్చక పోవడం వల్లే వరదలు దయా ఫ్రం వాల్ ధ్వంస మైందన్నారు. జాతీయ జలవిద్యుత్తు పరిశోధన కేంద్రం దీని సామర్ధ్యంపై పరీక్షలు చేసింది. దెబ్బతిన్న ప్రాంతంలో సమాంతర డయాఫ్రం వాల్ నిర్మించి,దాన్ని పాతవాల్‌కు యు ఆకారంలో అను సంధానించాలని సూచించింది. అలా కాని పక్షంలో కొత్త డయాఫ్రంవాల్ నిర్మించాలని సిఫార్సు చేసింది. బావర్ కంపెనీ కొత్త డయాఫ్రం వాల్ నిర్మించడమే మేలని స్పష్టం చేసింది.ఇందుకు రూ.600కోట్లు అవుతుంది.దీనిపై నిపుణులతో చర్చించాల్సి ఉంటుంది. ఇంకా కాపర్ డ్యామ్‌ల అంశంలోను నిర్ణయం తీసుకోవాలి.తాము ప్రాజెక్టును పరిశీలించి. జలవనరుల నిపుణలు,ఆ శాఖ యంత్రాంగంతో చర్చించి కీలకనిర్ణయం తీసుకుంటామన్నారు. నిర్దిష్ట కాలవ్యవధిని ప్రకటించి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు,ప్రాజెక్టు ప్రస్తుత నిర్మాణ వ్యయానికి అనుగుణంగా నిధుల కేటాయింపు కోసం కేంద్రంపై వత్తిడి తీసుకుని వస్తామన్నారు.

## భారత్-శ్రీలంక భూమార్గం లింక్‌పై సమగ్ర సర్వే

### శ్రీలంక అధ్యక్షుడు రణిల్‌విక్రమ్‌సింఘే

**కొలంబో, జూన్ 16:** భారత్ శ్రీలంకమధ్య భూ అనుసంధానం ప్రతిపాదనలపై ద్వీపదేశం సాధ్యాసాధ్యాలపై సర్వే చేస్తోంది. ఈ సర్వే తుదిదశకు చేరుకుందని శ్రీలంక ప్రకటించింది. మన్నార్‌జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిపనులను పర్యవేక్షించిన ఆదేశ అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే ప్రతిపాదితభూమార్గం అధ్యయనంపై ప్రాథమిక అంచనాలుముగిసాయని త్వరలోనే తుదిదశ నివేదిక పూర్తవు తుందన్నారు. ఇరుదేశాలమధ్య పవర్‌గ్రిడ్ ప్రతిపాదనపైనా భారత విదేశాంగమంత్రి జైశంకర్‌తో చర్చించాలనుకుంటున్నట్లు శ్రీలంక అధ్యక్షుడు రణిల్ తెలిపారు. వీటితోపాటు ట్రింకోమలి జిల్లాలో పారిశ్రామికజోన్ ఏర్పాటు, మన్నార్‌లో ఆదానిగ్రూప్ విండ్‌పవర్‌ప్రాజెక్టుతోపాటు శ్రీలంకలో భారత్‌చేపడుతున్న అన్ని ప్రాజెక్టులపై చర్చించనున్నట్లు శ్రీలంక అధికారులు అన్నారు. ఇరుదేశాల పవర్‌గ్రిడ్‌ప్రతిపాదనపైనా భారత విదేశాంగమంత్రి జైశంకర్‌తో చర్చించే అవకాశం ఉందని శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే వెల్లడించారు.

వీటితోపాటు ట్రింకోమలి జిల్లాలో పారిశ్రామిక జోన్ ఏర్పాటు, మన్నార్‌లోఆదాని గ్రూప్‌చెందిన విండ్‌పవర్‌ప్రాజెక్టుతోపాటు శ్రీలంకలో భారత్‌చేపడుతున్న అన్ని ప్రాజెక్టుల పైనా చర్చించనున్నట్లు శ్రీలంక అధికారులు తెలిపారు. జూన్20న భారత విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ శ్రీలంకలో పరనయటించనున్నట్లు ఆదేశ విదేశాంగశాఖ వెల్లడించింది. దీనిపై భారత్‌నుంచి అధికారికంగా ప్రకటన రాలేదు. రెండోసారి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జైశంకర్‌కు శ్రీలంక పర్యటన తొలి విదేశీ పర్యటన అవుతుంది.

# కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమల్లోకి

### కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్



**న్యూఢిల్లీ, జూన్ 16:** గత పార్లమెంటులో ఆమోదం పొందిన మూడు కొత్తక్రిమినల్‌చట్టాలను వచ్చే జులై ఒకటవ తేదీనుంచి అమలులోకి తెస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ తెలిపారు ఐపిసి, సిఆర్‌పిసి, ఇండియన్ ఎవిడెన్స్ చట్టాల్లో మార్పులు జరిగాయని, తగిన సంప్రదింపులప్రక్రియ, లాకమిషన్ నివేదికాధారంగా మూడు చట్టాల్లోను మార్పులుచేసామనిచ ఎప్పారు. మూడు చట్టాలు కొత్తపేర్లతో అమలులోకి వస్తాయని, ఈచట్టాలకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోను తగిన శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన శిక్షనను బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ (బిపిఆర్‌డి)అందిస్తుందని తెలిపారు. జ్యుడిషియల్ అకాడమీలు, నేషనల్ లా యూనివర్సిటీలకు సైతం శిక్షణ ఉంటుందని, దేశంలోక్రిమినల్‌జస్టిస్‌వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందఉకు ఈమూడు కొత్తచట్టాలు కీలకమని మంత్రి మేఘవాల్ తెలిపారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత కింద నేరాల తీవ్రతను బట్టి కస్టడీని 15 నుంచి 90 రోజులకు పొడిగించనున్నారు. భారతీయ న్యాయ సంహితలో 358 సెక్షన్లు(ఐపిసిలో 511 సెక్షన్లకుబదులుగా) ఉంటారు. బిల్లులో కొత్తగా 20 నేరాలను కూడా చేర్చారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహితలో 532 సెక్షన్లు(సిఆర్‌పిసిలోని 484 సెక్షన్లస్థానే) ఉంటాయి. 177 ప్రొవిజన్లను బిల్లులో మార్పుచేసారు. తొమ్మిది కొత్త సెక్షన్లు, 39 సబ్‌సెక్షన్లు చేర్చారు. భారతీయ సాక్ష్య అభియాన్‌లో 14 సెక్షన్లనుమార్చడం తొలగించడం జరిగింది. ఇందులో 170 ప్రొవిజన్లు ఉన్నాయి. పాత బిల్లులో 167 ప్రొవిజన్లు మాత్రమే ఉన్నాయి. 24 ప్రొవిజన్లను మార్చారు. రెండు కొత్త ప్రొవిజన్లు, ఆరు సబ్‌ప్రొవిజన్లుచేర్చగా ఆరు ప్రొవిజన్ల బిల్లునుంచి తొలగించారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలకు వ్యతిరేకంగా కట్టుదిట్టమైన మార్పులు కొత్తచట్టాల్లో తీసుకువచ్చారు.

## అప్పులు తీర్చలేక ముగ్గురు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** వ్యవసాయంలో నష్టాలు వచ్చి చేసిన అప్పులు తీరే మార్గం కనిపించక తీవ్ర మనస్థాపంతో వేర్వేరు జిల్లాల్లో ముగ్గురు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. రాష్ట్రంలోని ములుగు, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాల్లో ఈ సంఘటనలు చోటు చేసుకున్నాయి.

స్థానికుల కథనం ప్రకారం ములుగు జిల్లా గోవిందరావుపేట్ మండలం పస్రాకు చెందిన చిలుకపాటి సాంబశివరావు (46) తన 10 ఎకరాల్లో పంటలు పండిస్తున్నారు. అయితే మూడేళ్ల నుండి పంటలు సరిగా పండక అప్పుల పాలయ్యారు. గత యాసంగిలో కూడా వరి పంట దిగుబడి రాకపోవడంతో అప్పులు తీరే మార్గం కనిపించక పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అలాగే భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయిపేట్‌కు చెందిన దందెర పురుషోత్తం (29) గత ఏడాది 1.20 ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశారు. అయితే పంట దిగుబడి రాక అప్పుల పాలయ్యాడు. వీటిని తీర్చే మార్గం లేక పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజుపల్లికి చెందిన కె కనకయ్య (45) 5 ఎకరాల భూమిని ఐదేండ్లుగా కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. అయితే గత ఏడాదికి కురిసిన అకాల వర్షాలకు పంట నష్టం జరిగి పెట్టుబడి కూడా రాకపోవడంతో చేసిన అప్పు తీర్చే దారిలేక పొలం వద్ద పురుగు మందు తాగి ప్రాణాలు వదిలారు.

# సీనియర్ ఐఎఎస్ శ్రీలక్ష్మికి చేదు అనుభవం!

## అభినందన పుష్పగుచ్ఛం అందుకోని సిఎం!

## ఫైలుపై సంతకం చేయని ఎపి మంత్రి నారాయణ



ఎపి మంత్రి నారాయణకు విగ్రహాన్ని బహూకరిస్తున్న శ్రీలక్ష్మి

**విజయవాడ, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మికి ఆదివారం చేదు అనుభవం ఎదురైంది.మంత్రి పి.నారాయణ బాధ్యతల స్వీకరణ సందర్భంగా సంతకం కోసం ఆమె ఫైల్ తెచ్చారు.ఆమె తెచ్చిన ఫైల్‌పై సంతకం పెట్టేందుకు మంత్రి నారాయణ నిరాకరించారు. ఆ దస్త్రాన్ని తిప్పి పంపారు. ఇప్పుడు సమయం కాదంటూ తిరస్కరించారు.అయితే మంత్రిగా పి.నారాయణ బాధ్యతలను స్వీకరించిన వెంటనే శ్రీలక్ష్మి ఆయనకు శ్రీలక్ష్మీనరసింహారావు ప్రతిమను అందించారు.ఈ ప్రతిమను నారాయణ చిరునవ్వుతోనే స్వీకరించారు. అయితే ఆయన శ్రీలక్ష్మి సంతకం కోసం పెట్టిన ఫైల్‌ను తరువాత చుద్దామని వ్యాఖ్యానించడంపై పలు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనకుముందు వై.శ్రీలక్ష్మి ముఖ్యమంత్రిగా బాధ్య తలను స్వీకరించిన చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చేందుకు ప్రయత్నించారు.ఆమె నుంచి పుష్ప గుచ్ఛం తీసుకోకుండానిరాకరించినట్లు సమాచారం. ఇదే సందర్భంలో కీలక జీవోలపై శ్రీలక్ష్మి సంత కాలు ఉండకూడదని ప్రభుత్వ పెద్దలు ఆదేశించి నట్లు ప్రచారం జరుగుతుంది. సిఎం చంద్రబాబు ఆమెను తన గది నుంచి వెలుపలికి వెళ్లిపోమ్మని ఆదేశించినట్లు సమాచారం. ఎపి సర్వీసులనుంచి తననుతిరిగి తెలంగాణ పంపాలని శ్రీలక్ష్మి ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరారు.ఆమెను తిరిగి తెలంగాణకు పంపడంగాని సాధారణ పరిపాలన శాఖ పరిధిలో పోస్టింగ్ లేకుండా చేసే అవకాశం ఉందంటున్నారు.

# సన్నాలకు లేని రాయితీ

## రూ.1,000 సబ్సిడీ పునరుద్ధరణకు బ్రేక్?

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజను ప్రారంభమైన నేపథ్యంలో వరి సాగుపై రైతాంగం దృష్టిసారించింది.ప్రధానంగా సన్న రకం వరి ధాన్యం కొనుగోళ్లలో రూ.500ల చొప్పున బోనస్ ఇస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించడంతో రైతాంగం రకం సాగుపై దృష్టి సారించింది. అయితే సన్న రకాల వరి సాగు భారంగా పరిణమించడంతో పాటు, ఇదే సమయంలో దొడ్డు రకాలకు పెట్టుబడి తక్కువ కావడాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. మరోపక్క రాష్ట్రంలో సన్న రకం వరి వంగడాల సాగుకు వ్యవసాయ శాఖ ఎటువంటి ప్రోత్సాహాన్ని ఇవ్వడం లేదు. సన్న రకాలకు విత్తన రాయితీని వర్తింప చేయక పోవడం, అధిక ధరలకు ప్రైవేటు సంస్థలు అమ్మడం, చీడ పీడలు, తెగుళ్ల అధికంగా వ్యాపించడం వంటి వాటితో రైతులు సన్నాల పట్ల అంతగా ఆసక్తి కనపరచడం లేదు. దీంతో రైతులు దొడ్డు రకం వరినే సాగు అధికంగా సాగు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ గతంలో రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు క్వింటాకు రూ.1,000 మేర సబ్సిడీగా భరించగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని పూర్తిగా రద్దు చేసింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా సన్న రకాల వరి విత్తనాలపై రాయితీ ఏదీ ప్రకటించ లేదు. దీంతో సన్న రకాల విత్తనాలను ప్రైవేటు సంస్థలు ఇష్టారాజ్యాంగా ధరలను వసూలు చేస్తున్నాయి. వీటిని నియంత్రించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదనే విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. మరోపక్క సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామనడంతో ఇప్పుడు ప్రైవేటు వ్యాపారులు సన్న వరి విత్తనాల ధరలను పెంచారు.

కిలోకు రూ.100 నుండి రూ.150 వరకూ పెంచి అమ్ముతున్నారు. ఇక దొడ్డు రకం వరిని సాగు చేస్తే ఎకరానికి రూ.25 వేల వరకూ పెట్టుబడి అవుతుండగా, సన్నాలకు ఎకారానికి దాదాపు రూ.50 వేల వరకూ ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. అలాగే దొడ్డు రకాలతో పోలిస్తే సన్నరకాలకు పంట కాలం ఎక్కువ. దొడ్డు రకాలు 3 నుండి 4 నెలల్లో కోతకు వస్తే, సన్న రకాలు 5 నెలలు గడిస్తే కాని చేతికి రావు. కాగా అధిక వర్షాలకు సన్న రకాలను చీడపీడలు ఎక్కువగా ఆశిస్తున్నాయి.

వరి పొట్ట దశ నుంచే కంకి నల్లి లాంటి తెగుళ్లు, దోమపోటు వంటివి సోకడంతో కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి లాంటి జిల్లాల్లో ఒక్కో ఎకరానికి పురుగు మందుల పైనే రూ.10 వేల అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో సన్న రకం వరి విత్తనాలకు గతంలో ఉన్న రాయితీని పునరుద్ధరించినట్లయితే వీటి సాగు పెరుగుతుందని రైతాంగం చెబుతోంది.

# 24 నుంచి 29 వరకు సంక్షేమ శాఖ ఉద్యోగాల పరీక్షలు

### సంక్షేమ శాఖలో 581 పోస్టులు, పరీక్షల షెడ్యూల్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** సార్వత్రిక ఎన్నికలు పూర్తి కావడంతో ఉద్యోగ నియామకాల్లో టిజిపిఎస్సీ దూకుడును పెంచింది. ఇటీవల గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి ప్రాథమిక కీని విడుదల చేసిన అధికారులు తాజాగా రాష్ట్రంలోని గురుకులాల్లో పలు పోస్టు భర్తీకి పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మహిళా శిశు సంక్షేమ శాఖల పరిధిలోని వసతి గృహాల్లో 562 అధికారులు, పిల్లల సంరక్షణ గృహాల్లో 19 మహిళా సూపరింటెండెంట్ పోస్టులకు 2022 డిసెంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన పరీక్షలకు జూన్ 24 నుంచి 29 వరకు నిర్వహించాలని టిజిపిఎస్సీ నిర్ణయించింది. ప్రతి రోజు రెండు(ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గం.వరకు: మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు) సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. కంప్యూటర్ అధారిత(సిఆర్‌బిటి) విధానంలో నిర్వహించే ఈ పరీక్షలు ప్రారంభం కావడానికి మూడు రోజుల ముందు నుంచి తమ అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వెల్లడించారు. ఇక పోస్టుల విషయానికొస్తే... అత్యధికంగా ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలో 298 పోస్టులు ఉన్నాయి. బీసీ సంక్షేమ శాఖలో గ్రేడ్2 మొత్తం 140 పోస్టుల్లో ప్రీమెట్రిక్ బాలుర వసతి గృహాల్లో 87, పోస్టుమెట్రిక్ బాలుర వసతి గృహాల్లో 14,ప్రీమెట్రిక్ బాలికల వసతి గృహాల్లో 26,పోస్టుమెట్రిక్ బాలికల వసతి గృహాల్లో 13 ఖాళీలు ఉన్నాయి.

**ఖాళీలు ఇలా..**

గిరిజన సంక్షేమ వసతి గృహ అధికారులు గ్రేడ్1-5, గ్రేడ్2-108, ఎస్సీ సంక్షేమ వసతి గృహ అధికారులు, గ్రేడ్2(మహిళ)-70, గ్రేడ్2(పురుషులు)-228, బీసీ సంక్షేమ వసతి గృహ అధికారులు గ్రేడ్2-140, దివ్యాంగుల సంక్షేమ శాఖలో వార్డెన్ గ్రేడ్1-5,వార్డెన్ గ్రేడ్2-3, దివ్యాంగుల సంక్షేమ శాఖలో మాట్రన్ గ్రేడ్1-3,మాట్రన్ గ్రేడ్2-2, చిన్నారుల సంరక్షణ గృహాల్లో లేడీ సూపరింటెండెంట్లు-19.



## ముస్లిం సోదరులకు గవర్నర్ రాధాకృష్ణన్ బక్రీద్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు గవర్నర్ సిపీ రాధాకృష్ణన్ శుభా కాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా జరుపు కునే బక్రీద్ ఇస్లాంలో ఎంతో విలువైనదన్నారు. ముస్లిం సోదరుల అచంచలమైన దైవ భక్తి,త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడ కుండా, దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు.

# విద్యుత్ ఒప్పందాల్లో అవకతకవలు లేవు.. ఏ విచారణకైనా సిద్ధం

## విచారణ పూర్తి కాకముందే తీర్పు

## ఎలా ఇస్తారు: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** అసంబద్ధమైన విచారణ కమిషన్ బాధ్యతల నుంచి జస్టిస్ నరసింహారెడ్డి వైదొలుగుతారని తాము భావిస్తున్నట్లు మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ వాదిగా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిపై సంపూర్ణ గౌరవం ఉందని.కానీ ఆయన కమిషన్ చైర్మన్ అయ్యాక అభిప్రాయాలు మారాయని వ్యాఖ్యానించారు. విద్యుత్ కొనుగోళ్లలో తెలంగాణ ప్రభుత్వానికి ఎక్కడా నష్టం జరగలేదని, ఆ విషయంలో ఏ విచారణకైనా సిద్ధమని రాష్ట్ర మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యుత్ కొనుగోళ్ల అంశంపై తాము అధికారంలో ఉన్నప్పుడే కాంగ్రెస్,బిజెపి నేతలకు అసెంబ్లీలో సమాధానం ఇచ్చామని, ఈఆర్సీ ముందు కాంగ్రెస్,బిజెపి నేతలు తమ వాదనలు వినిపించారని పేర్కొన్నారు. ఏ విచారణకైనా సిద్ధమని సవాల్ చేశామన్న జగదీశ్‌రెడ్డి... కమిషన్ పాత్రపై బిఆర్ఎసన అధినేత కెసిఆర్ అనుమనాలు వ్యక్తం చేశారని పేర్కొన్నారు. విచారణ చేసే అర్హత కమిషన్ చైర్మన్ కోల్పోయారని కెసిఆర్ లేఖ రాసినట్లు తెలిపారు. ఇచ్చిన గడువు ప్రకారం మేం సమాధానం ఇద్దామని అనుకున్నాం,కానీ కాంగ్రెస్,బిజెపి నేతల అభిప్రాయాలను జస్టిస్ నరసింహారెడ్డి మీడియా సమావేశంలో చెప్పారు. విచారణ పూర్తి కాకముందే తీర్పు ఎలా చెప్పారు? ఉమ్మడి రాష్ట్రంలో అనేక కమిషన్లు రద్దు అయ్యాయి. ఈఆర్సీ స్వతంత్ర కమిషన్... అది ఇచ్చిన తీర్పు ఫైనల్ అవుతుంది కానీ, కమిషన్ ఇచ్చిన తీర్పు ఫైనల్ కాదు,. 15వ తేదీ వరకు కెసిఆర్‌కు సమయం ఇచ్చి 11వ తేదీన జస్టిస్ నరసింహారెడ్డి మీడియా సమావేశం ఎలా ఏర్పాటు చేశారు? అని ప్రశ్నించారు. చత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వంతో బహిరంగంగా విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నామని, భద్రాద్రి,యాద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్స్ నిర్మాణం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతోనే ఒప్పందం చేసుకున్నామన్నారు. కమిషన్ ఏర్పాటు కుట్ర పూరితంగానే జరిగిందని, కెసిఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థతో మేం



ఒప్పందం చేసుకున్నాం, ఏమైనా అవినీతి జరిగితే కేంద్రమే నిజానిజాలు బయట పెట్టాలి అని పేర్కొన్నారు. కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాలు ఎక్కువ రేటుకు విద్యుత్ కొన్నాయని, తెలంగాణ మాత్రం 3.90 లకు విద్యుత్ కొనుగోలు చేసిందన్నారు. కెసిఆర్ వివరణ తీసుకున్నాక చత్తీస్‌గఢ్ వాళ్లను పిలిస్తే బాగుండేదని పేర్కొన్నారు,. దేశంలో ఏ కమిషన్ మధ్యలో లీకులు ఇవ్వలేదన్నారు. పారదర్శకతతోనే ప్రభుత్వ రంగ సంస్థ బిహెచ్‌ఈఎల్‌కు భద్రాద్రి,యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణాలకు అప్పగించామన్నారు.

# ముంబయి నార్త్‌వెస్ట్‌లో ఫోన్ హ్యాక్ అవాస్తవం

## ఇవిఎంలకు ఇంటర్నెట్, బ్లూటూత్ లింక్ ఉండదు

## నియోజకవర్గ అధికారి స్పష్టీకరణ

## మంగేష్, ఇతర అధికారి సిబ్బందిపైనా ఎఫ్ఐఆర్ నమోదు

**న్యూఢిల్లీ, జూన్ 16:** ముంబయి నార్త్‌వెస్ట్ నియోజకవర్గంలో ఈవీఎంను ట్యాంపరింగ చేసారని, కౌంటింగ్ కేంద్రం బయట మొబైల్ ఫోన్‌తో హ్యాక్‌చేసారన్న వార్తలను ఎన్నికలసంఘం అధికారి ఒకరు తీవ్రంగా ఖండించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌కు ఎలాంటి కమ్యూనికేషన్ వ్యవస్థ ఉండదని, ఇంటర్నెట్ సదుపాయంతో వినియోగించడం, బ్లూటూత్ సౌకర్యాలు వంటివి ఉండవని స్పష్టంచేసారు. అయితే కౌంటింగ్ కేంద్రం పరిధిలోమొబైల్‌ఫోన్ వినియోగంపై వచ్చిన కథనం పూర్తి అవాస్తవమని ఈ కథనం ప్రచురించిన పత్రికకు నోటీస్ జారీచేసినట్లు తెలిపారు. ఎలాంటి ఒటిపిలు అవసరం లేదని, కేవలం బటన్ నొక్కడం ద్వారా మాత్రమే అంతా కొనసాగుతుందని అన్నారు. రిటర్నింగ్ అధికారి వందనా సూర్యవంశి ముంబయిలో మీడియాతో మాట్లాడుతూ వోటింగ్‌మెషిన్లకు ఎలాంటి ఒటిపిలు అవసరం లేదన్నారు. శివసేన ఎంపి రవీంద్ర వైకార్ బంధువు పై ఎఫ్ఐఆర్‌కూడా నమోదు చేసారు. ఈఫోన్‌సాయంతోనే ఈవీఎంను అన్‌లాక్‌చేసారని ప్రతిపక్ష నేతలు ఆరోపించడం అపోహ మాత్రమేనన్నారు. విపక్ష నేతలు మాత్రం ఈ ఈవిఎం హ్యాకింగ్‌పై పూర్తి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. సాంకేతికపరంగా పూర్తి శక్తివంతంగారూపొందిన యంత్రమని, వైర్‌లైస్ లేదా వైర్‌సాయంతో కమ్యూనికేషన్ లింక్ ఉండదని సూర్యవంశి తెలిపారు. మొబైల్‌ఫోన్ సాయంతో ఈ ఈవీఎంను అన్‌లాక్‌చేసారనడం పూర్తి అవాస్తవ మన్నారు. ఈవిఎంలవరకూ ఎలాంటి ఒటిపి అవసరం లేదని, కేవలం బటన్ నొక్కడంద్వారానే ఫలితాలు వస్తాయన్నారు. అధికారిక ధృవీకరణ లేకుండా ఈ దినపత్రిక అవాస్తవాలను ప్రచారంచేసిందని దీనిపై కొందరు నాయకులు అపోహలు పడుతూ రీకౌంటింగ్ డిమాండ్ చేయడం అర్థరహిత మన్నారు. ఎన్నికల సంఘం ఇప్పటికే ముంబయి కేంద్రం గా ఉన్న దినపత్రికకు ఐపిసి సెక్షన్లకింద పరువు నష్టంకేసు నోటీసు జారీచేసిందన్నారు. కేవ లం 48ఓట్ల ఆధిక్యతతో రవీంద్ర వైకార్ ఈ స్థానంలో శివసేన యుబిటి అభ్యర్థిగా గెలిచారు.




# ‘హరోం హర’కి అద్భుతమైన రెస్పాన్స్

## ప్రొడ్యూసర్స్ సుబ్రహ్మణ్యం, సుమంత్

నవ దళపతి సుధీర్‌బాబు లేటెస్ట్ సెన్సేనల్ హిట్ ‘హరోం హర’. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ దర్శకత్వం వహించారు. జూన్ 14న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ హిట్ సాధించింది. ఈ నేపథ్యలోఓ నిర్మాతలు సుబ్రహ్మణ్యం, సుమంత్ జి. నాయుడు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

ముందుగా సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ అందరికీ థాంక్‌యూ సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. చాలా మంచి రేటింగ్స్ వచ్చాయి. మంచి సినిమా చేశామని అందరూ అభినందిస్తున్నారు. ఖచ్చితంగా ఓ మంచి సినిమా తీస్తామని ముందునుంచి చెబుతున్నాం. ఇప్పుడు అదే జరిగింది. కలెక్షన్స్ చాలా బావున్నాయి. అన్ని చోట్ల హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. దర్శకుడు సాగర్ మీద పూర్తి నమ్మకం పెట్టాం. ఆ నమ్మకాన్ని నిలబెట్టాడు అన్నారు. సుమంత్ గారు మాట్లాడుతూ.. డాడీ బిజినెస్ కారణంగా రాజమండ్రిలో ఉండేవారు. ఈ సినిమా షూటింగ్‌లో వందశాతం నా ఇన్వాల్వ్‌మెంట్ వుండేది. ప్రీప్రొడక్షన్ పోస్ట్ ప్రొడక్షన్ అన్ని దగ్గరుండి చూసుకున్నాను. సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ సుధీర్ బాబుగారితో కలసి పనిచేడయయం చాలా బావుంది. చాలా మంచి ఎక్స్‌పీరియన్స్. సుధీర్‌బాబుగారి సమ్మోహనం నేనే చేయాలి. ఇంద్రగంటిగారితో రెండు మూడు మీటింగ్‌లు కూడా అయ్యాయి.కాని కొన్ని కారణాల వల్ల అది చేయడం కుదరలేదు. హీరోయిన్ గురించి మాట్లాడుతూ మాళవిక చాలా మంచి యాక్టర్. తన ఫెర్ఫార్మెన్స్‌కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది.తను లా చదువుతోంది. ఎగ్జామ్స్ వల్ల ప్రమోషన్స్‌కి రావడం కుదరలేదన్నారు. ఈ సినిమాలో తండ్రి కొడుకుల సెంటిమెంట్ చాలా నచ్చింది. నేను మా అబ్బాయికూడా అలానే వుంటా. ఏదున్నా షేర్ చేసుకుంటాం. ఫైట్స్ కూడా చాలా బాగున్నాయి అన్నారు.






## ఆగస్టు 15న రానున్న ‘డబుల్ ఇస్మార్ట్’

ఉస్తాద్ రామ్ పోతినేని, సెన్సేనల్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ చిత్రానికి సీక్వెల్‌తో తిరిగి వస్తున్నారు మేకర్స్ ఈ రోజు సినిమా విడుదల తేదీకి సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఆగస్టు 15న విడుదల చేస్తున్నట్లు అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ పరంగా ప్రీక్వెల్‌కి డబుల్ ఇస్మార్ట్ సినిమా డబుల్ మ్యాడ్‌నెస్‌తో ఉండబోతుంది. పూరి జగన్నాధ్ మరోసారి తన హీరోని బెస్ట్ స్టైలిష్, మాస్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లోప్రజెంట్ చేశారు. రామ్ డబుల్ ఇస్మార్ట్‌న డబుల్ స్కిల్స్‌తో అదరగొట్టారు. సంజయ్‌దత్ విలన్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. రామ్ సరసన కావ్యాథాపర్ హీరోయిన్. మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రానికి సామ్ కె. నాయుడు, జియాని జియానెలి సినిమాటోగ్రాఫర్‌లు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాధ్, ఛార్మి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## ‘డియర్ నాన్న’ జూన్ 14 నుంచి ఆహాలో స్ట్రీమింగ్

యంగ్ ట్యాలెంటెడ్ చైతన్య రావ్, యష్ణ చౌదరి లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం ‘డియర్ నాన్న’. సూర్యకుమార్ భగవాన్ దాస్, సంధ్య జనక్, శశాంక్, మధునందన్, సుప్రజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. అంజి సలాది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాకేష్ మహంకాళి నిర్మించారు. ఫాదర్స్‌డే స్పెషల్‌గా ఈ చిత్రం జూన్ 14నుంచి ఆహా ఓటిటిలో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే విడుదలైన డియర్ నాన్న ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. కరోనా బ్యాక్‌డ్రాప్, ఫాదర్ ఎమోషన్, చైతన్యరావ్, సూర్యకుమార్ భగవాన్ దాస్ మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ చాలా క్యూరియాసిటీని పెంచాయి. ఈ చిత్రలో సివిఎల్ నరసింహం, ఆదిత్య వరుణ్, వినీల్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## ఉపేంద్ర ఏ (A) ట్రైలర్ లాంచ్



ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై స్టార్ హీరో ఉపేంద్ర నటించిన ఏ (A) చిత్రం తెలుగులో 4కెలో గ్రాండ్ రీరిలీజ్‌కు ముస్తాబు అవుతుంది. జూన్ 21న రెండు తెలుగు రాష్ట్రాల్లో రీరిలీజ్ చేస్తున్న సందర్భంగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు నిర్మాతలు.ఈ వేడుకలో చిత్ర హీరో ఉపేంద్ర పాల్గొన్నారు. చందు ఎంటర్‌టైన్‌మెంట్ స్థాపకులు లింగం యాదవ్ మాట్లాడుతూ.. ఉపేంద్ర నటించిన ఏ సినిమాను ఎప్పటినుంచో రీరిలీజ్ చేయాలనే సంకల్పం ఉందన్నారు. ఈ చిత్రం జూన్ 21 థియేటర్లలో రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. నిర్మాత సైదులు మాట్లాడుతూ ఈ సినిమా గురించి చెప్పినప్పుడు హీరో ఉపేంద్రను కలవడానికి బెంగళూరు వెళ్లి అన్ని రైట్స్ తీసుకున్నామన్నారు. ఈ సినిమాకోసం ఒక బైట్ ఇవ్వండి సర్ అంటే ఏకంగా హైదరాబాద్‌కే వచ్చి స్వయంగా మాట్లాడతా అని చెప్డం ఆశ్చర్యం వేసిందన్నారు. హీరో ఉపేంద్ర మాట్లాడుతూ ఈ చిత్రాన్ని అప్పుడు ఆదరించిన ప్రేక్షకులకు, ఇప్పుడు రీరిలీజ్ సైతం ఆదరించాడనికి సిద్ధంగా ఉన్న నవతరం ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. 26 సంవత్సరాల క్రితం ఈ చిత్రం విడుదలవుతున్న సమయంలో ఎంత ఉత్సాహంగా ఉన్నానో ఇప్పుడు కూడా అంతే ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపారు. ఈ చిత్రంలో ఉపేంద్ర సరసన చాందినీ హీరోయిన్‌గా నటించారు.



## శామ్ సెల్వాన్ హీరోగా ‘నిమ్మకూరు మాస్టారు’

ప్రముఖ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్ చంద్ర మనుమడు ‘శ్యామ్ సెల్వన్’ను హీరోగా పనిచయం చేస్తూ నటకిరీటి రాజేంద్రప్రసాద్ టైటిల్ పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం ‘నిమ్మకూరు మాస్టారు’. జె.ఎమ్. సినీ ఫ్యాక్టరీ పతాకంపై యువ నిర్మాత జె.ఎమ్. ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అముదేశ్వర్ దర్శకుడు. మాధవపెద్ది సురేష్ చంద్ర సంగీత సారధ్యం వహిస్తున్న ఈ చిత్రంలోని అన్ని పాటలకు గీత రచయిత జొన్నవిత్తుల సాహిత్యం సమకూరుస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవం అన్నపూర్ణ స్టూడియోలో వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖామాత్యులు పొన్న ప్రభాకర్ హీరో శ్యామ్ సెల్వన్‌పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి క్లాప్‌కొట్టి చిత్ర బృందానికి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవపెద్ది సురేష్ చంద్ర మాట్లాడుతూ తమ కుటుంబం నుంచి ఐదోతరం వాడైన తన మనవడు శ్యామ్ సెల్వన్ హీరోగా పరిచయం అవుతుండడం గర్వంగా ఉందన్నారు. ఒక గొప్ప ఉదాత్తమైన కథాంశంతో రూపొందుతున్న ‘నిమ్మకూరు మాస్టారు’ జాతీయ స్థాయిలో అవార్డు గెలుచుకోవడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఈ చిత్రలో సంగీతానికి చాలా ప్రాధాన్యముందని పేర్కొన్నారు. రాజేంద్ర ప్రసాద్ వంటి లెజెండ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎంతో ఉద్వేగంగా ఉందని హీరో శ్యామ్ సెల్వన్ అన్నారు. మాధవపెద్ది, జొన్నవిత్తుల, రాజేంద్రప్రసాద్ వంటి లెజెండ్‌సతో ‘నిమ్మకూరు మాస్టారు’ వంటి గొప్ప చిత్రాన్ని నిర్మించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని నిర్మాత జె.ఎమ్. ప్రదీప్ పేర్కొన్నారు. తమిళంలో శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ప్రభు’కమల్ హాసన్‌లతో ఓ సూపర్ హిట్ చిత్రానకి దర్శకత్వం వహిచిన తనకు ‘నిమ్మకూరు మాస్టారు’ వంటి చిత్రంతో తెలుగులో ప్రవేశించే అవకాశం లభించడం గర్వంగా ఉందని దర్శకడు అముదేశ్వర్ అన్నారు.



## ‘రారాజా’ టీజర్ విడుదల

సుగి విజయ్, మౌనిక మగులూరి హీరోహీరోయిన్స్‌గా నటించిన చిత్రం రా రాజా. శ్రీపద్మిని సినిమాస్ బ్యానర్‌పై బి. శివప్రసాద్ స్వీయ నిర్మాణ దర్శకత్వం వహించారు. తాజాగా హీరో అల్లరి నరేష్ ఈ సినిమా టీజర్ లాంచ్ చేశారు. నిమిషన్నర నిడివిగల టీజర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. క్యారెక్టర్‌ని చూపించకుండా, ఒక్క డైలాగ్ కూడా లేకుండా కట్ చేసిన ఈ ట్రైలర్ హారర్ సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో టెర్రిఫిక్ అనిపించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అద్భుతంగా వున్నాయి. దర్శకుడి కాన్సెప్ట్, టేకింగ్ ఎక్స్‌ట్రార్డినరీగా వుంది. మొత్తానికి టీజర్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచింది.

ఈ సందర్భంగా అల్లరి నరేష్ మాట్లాడుతూ ‘రారాజా’ సినిమా టీజర్‌ని లాంచ్ చేయడం ఆనందంగా వుంది. డైరెక్టర్ కథ చెబుతున్నంత సేపు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఇందులో నేను చాలా ఎగ్జైట్‌మెంట్‌గా ఫీల్ అయ్యే విషయం ఏమిటంటే దీనిలో నటించిన ఇరవై నాలుగు క్యారెక్టర్స్ ఎవరి ఫేస్‌లు కనిపించకపోవడం. ఈ చిత్రం విడుదల కోసం ఎదురు చూస్తున్నాను అన్నారు. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

## ‘కమిటీ కుర్రోళ్లు’ టీజర్ లాంచ్



పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధ దామోదర్ స్టూడియో బ్యానర్లపై నిహారిక కొణిదెల సమర్పణలో ‘కమిటీ కుర్రోళ్లు’ అనే చిత్రాన్ని పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించారు. ఎదు వంశీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్‌వర్మ వంటి వారు ముఖ్యపాత్రలను పోషించారు. ఇక ఈ చిత్రం టీజర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్‌లో చిత్ర యూనిట్ మాట్లాడారు.

నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. ‘కమిటీ కుర్రోళ్లు’ టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. మేమంతా ఓ ఫ్యామిలీలా కష్టపడి సినిమా తీశాం. త్వరలోనే ట్రైలర్ కూడా రాబోతోంది. అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. వంశీగారు కథ చెప్పినప్పుడు పదకొండు మంది జీవితాలిన్న చూసినట్టుగా అనిపించింది. మ్యూజిక్‌తోపాటుగా కథను నెరేట్ చేశారు. అప్పుడే మాకు విజువల్‌గా సినిమా ఎలా ఉంటుందో అర్థమైంది. నాకు కథతోపాటు ఆయన నెరేట్ చేసిన విధానం నచ్చింది. 8 నుంచి 30 యేళ్ల వరకు వాళ్లవాళ్ల జీవితాల్లో ఏం జరిగిందో ఈ 11 మంది జీవితాలను చూపించబోతున్నాం. ఎవరో ఒకరు ఏదో ఒక క్యారెక్టర్‌కు కచ్చితంగా కనెక్ట్ అవుతార’ని అన్నారు.

దర్శకుడు ఎదు వంశీ మాట్లాడుతూ.. ‘ఎక్కడెక్కడి నుంచో వచ్చిన పక్షులకు ఓ గూటిలా.. నిహారికగారు మా అందరికీ ఓ చోటు ఇచ్చారు. నా డైరెక్షన్ టీం నాతోనే ఉన్నారు. ఆరు వేల మంది ఆడిషన్స్ తర్వాత 11 మందిని సెలెక్ట్ చేస్తే.. వారు కూడా నాతోనే ఉన్నారు. చిన్న బడ్జెట్‌తోనే బడ్జెట్‌తోనే తీస్తాను అని నిహారిక గారితో చెప్పాను. రమేశ్‌గారు చేసిన సపోర్టుతోనే ఈ సినిమా ఇక్కడి వరకు వచ్చింది. ఈ చిత్రంలో 11 మంది గొప్ప ఆర్టిస్టులను పరిచయం చేయబోతున్నాం. దీపక్ సరోజ్, అంకిత్ కొయ్య గార్లకు థ్యాంక్స్. అనుదీప్‌గారు ఇచ్చిన ప్రతిపాట ఓ ఆణిముత్యంలా ఉంటుంది. జెడి మాస్టర్ పాటలను అద్భుతంగా కొరియోగ్రఫీ చేశారు. ఈ సినిమాచూసి అందరు తమ చిన్నతంలోకివెళ్లి ఎంజాయ్‌చేస్తారు’ అని అన్నారు. నిర్మాత ఫణి అడపాక మాట్లాడుతూ.. ‘ఈ చిత్రంలో విజయ్‌గారు కంపోజ్ చేసిన ఫైట్ అద్భుతంగా ఉండబోతోంది. నిహారిక గారు తీసిన వెబ్ సిరీస్ చూశాను. ఆమెకు సినిమా మీద, కంటెంట్ మీదున్న ప్యాషన్ కనిపిస్తుంటుంది. అనుదీప్ అద్భుతమైన పాటలు ఇచ్చారు. సినిమా సక్సెస్ అవ్వాల’ని కోరుకుంటున్నాను అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనుదీప్‌దేవ్ మాట్లాడుతూ.. ‘కరోనా టైమ్‌లో హనుమాన్ ప్రాజెక్టు వచ్చింది. అదే టైమ్‌లో వంశీ కూడా కలిశారు. మ్యూజిక్ పరంగా నిర్మాతలు నాకు ఎంతో సహకరించార’ని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మన్యం రమేశ్ మాట్లాడుతూ.. ‘వంశీ గారు మాకు ముందు ఈ కథను చెప్పినప్పుడు షాక్ అయ్యాం. పదకొండు మంది వారి వారి పాత్రల్లో వంశీని నమ్మి నటించేశారు. సినిమా చాలా బాగా వచ్చింది. డబ్బింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ అయ్యాయి. అందరికీ ఈ ప్రాజెక్టు నచ్చుతుందని భావిస్తున్నాను’ అని అన్నారు.



## ‘భలే ఉన్నాడే’ సెకండ్ సింగిల్ సెట్ అవుతుందా పెయిరు రిలీజ్

యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్‌కమింగ్ మూవీ ‘భలే ఉన్నాడే’. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్నా ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్, ఫస్ట్ సింగిల్, టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ భలే ఉన్నాడే సెకండ్ సింగిల్ సెట్ అవుతుందా పెయిరు సాంగ్ విడుదల చేశారు. సక్సెస్‌ఫుల్ కంపోజర్ శేఖర్ చంద్ర ఈ సాంగ్‌ని మ్యూజికల్ మెలోడిగా కంపోజ్ చేశారు. కపిల్ కపిలన్ ప్లజెంట్ వోకల్స్‌తో సాంగ్‌కి మరింత ఫీల్‌గుడ్ వైబ్‌ని యాడ్ చేశారు. కృష్ణకాంత్ రాసిన లిరిక్స్ ఎట్రాక్టివ్, మీనింగ్‌ఫుల్‌గా ఉన్నాయి. ఈ చిత్రంలో రజ్‌తరుణ్, మనీసా కందూకర్, సింగీతం శ్రీనివాస్, అభిరామి, అమ్ము అభిరామి, తదితరులు నటించారు.

# బేబీ బ్లూస్ నిర్లక్ష్యం చేయవద్దు



**మన జీవితాల్లోకి పిల్లలు తెచ్చే ఆనందం ఎక్కువే. అయితే, ఈ క్రమంలో తల్లిలో ఏర్పడే శారీరక,** మానసిక మార్పులు బేబీ బ్లూస్‌కి కారణమవుతాయి. అంటే, తెలియని ఆందోళన, కుంగుబాటు, సైకోసిస్ లాంటి సమస్యలెన్నో వారిని ఉక్కిరిబిక్కిరి చేయడం, ప్రపంచవ్యాప్తంగా 10 శాతం గర్భిణులు, 13 శాతం బాలింతలు ఇటువంటి మానసిక సమస్యలు బారిన పడుతున్నట్లు తాజా లాన్సెట్ రిపోర్టు నివేదించింది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ 5 నుంచి 25 శాతం తల్లుల ఆత్మహత్యలకు కారణం ఇదేనట. సుమారు 85 శాతం మహిళల్లో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయట. అయితే, అందులో 70 శ్శాతం మంది వాటిని గుర్తించలేక బయటకు చెప్పలేకపోతున్నారట. దీని ప్రభావం బిడ్డ ఆరోగ్యంపైన పడడంతోపాటు, తల్లీబిడ్డ మధ్య బంధం ఏర్పడ డంలోనూ సమస్యలు ఎదుం వుతున్నాయట. దీర్ఘకాలంలో ఇది పిల్లలపై శారీరకంగా, మానసికంగా, భావోద్వేగాల పరంగానూ ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ఆ సమయంలో తల్లికి తగిన సహకారం అందిస్తూ మానసిక ఆరోగ్యానికి తోడ్పడాల్సిన అవసరం కుటుంబ సభ్యులపై ఉంటుంది. అందుకోసం ఇలాంటి సమస్యలేమైనా ఉంటే వాటి గురించి బహిరంగంగా చర్చించడం, అవగాహన కలిపంచడం, మొదట్లోనే గుర్తించి చికిత్స చేయించడం లాంటివి చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే తల్లీబిడ్డా ఆరోగ్యంగా ఉంటారు.

## చెటి చిట్కా

★ ధనియాలకు పురుగుపట్టకుండా ఉండాలంటే కళాయిలో వేసి వేడి చేయండి. ఒక డబ్బాలో నిల్వచేసిన చాలా కాలం వరకు నిల్వవుంటాయి. ★ నూనె వేయకుండా గుడ్లు ఫ్రై చేయాలంటే బాణలిలో ముందు అరచెమ్చా ఉప్పువేయండి. చక్కగా ఫ్రై అవటమే కాక బాణలికి అంటుకోదు.

# చందమామ కథలు చిన్నారుల కోసం..

**ఆంగ్లమాధ్యమంలో చదువులు.. స్క్రీన్‌లతో కుస్తీలు .. ఇక ఈ తరాలకు తెలుగు పరిచయం అయ్యేదెలా? పుస్తకాలతో దోస్తీ కుదిరేదెలా? ఇదే ఆలోచించారు విశాలి కొప్పర్తి. స్నేహితురాలు శిల్పతో కలిసి 'నమస్తే గ్యాంగ్ ప్రారంభించి, ఈ రెండూ సాధ్యమయ్యేలా చేస్తున్నారు.**

**అదెలాగో తెలుసుకుందాం..**



మా స్వస్థలం ఏలూరు దగ్గర కామవరపుకోట. నాన్న రాంబాబు బ్యాంకు ఉద్యోగి. ఆయన ఉద్యోగరీత్యా దేశమంతా తిరిగా. నాన్నకి తెలుగు సాహిత్యంపై ఆసక్తి ఎక్కువ. ఇతర రాష్ట్రాల్లో పెరుగుతూ నేను తెలుగుకి ఎక్కడ దూరమవుతానో అని ఆయన భయం. అందుకే చందమామ, బాలమిత్ర వంటి పుస్తకాలు చదివించేవారు. కాలేజీకి వచ్చాకే ఇంగ్లీష్ సాహిత్యం అలవాటైందంటే ఆయన తెలుగుతో ఎలా సావాసం చేయించారో అర్థం చేసుకోవచ్చు. 'లా' పూర్తిచేశా. మావారూ లాయరే. హైదరాబాద్ హైకోర్టులో ప్రాక్టీసు చేస్తున్నారు. మాకిద్దరు పిల్లలు. వాళ్లకీ తెలుగు అలవాటు చేయాలనుకున్నా. పెద్దవాడికి కథలు చదివి వినిపించేదాన్ని. వాడికి అర్థమయ్యే బాలల సాహిత్యం కోసం చాలా కష్టపడ్డా. ఇంగ్లీష్‌లో దొరికినన్ని తెలుగులో దొరికేవి కాదు. పబ్లిషింగ్ హౌజ్‌లకు వెళ్లిన రోజులూ బోలెడు. ఇంత శ్రమపడితే వాడికి కొన్ని నచ్చేవి. కాదు. ఎలాగైతేనేం ఐదేళ్లు వచ్చేసరికి చిన్నగా చదవడం మొదలుపెట్టాడు. ఇప్పుడు వాడికి తొమ్మిదేళ్లు. ఇక మా చిన్నవాడికి పుస్తకాలే నచ్చేవి కాదు. ఇల్లు, ఆఫీసు బాధ్యతల్లో పడి నేనూ పెద్దగా పట్టించుకోలేదు అనిపించిది. వాడికీ అలవాటు చేద్దామని ఒళ్లో కూర్చోబెట్టుకొని చదివేదాన్ని. నెమ్మదిగా పట్టించుకోలేదు అనిపించింది. నెమ్మదిగా వాడూ అలవాటుపడ్డాడు. అంటే.. మనం చేయట్లేదు కానీ.. చేస్తే పిల్లల చేత పుస్తకం పట్టించడం అంత కష్టమేమీ కాదని అర్థమైంది. ఇప్పుడు ఏదో ఒకటి చదవందే నిద్రపోడు. ఇక్కడా మరో సమస్య. దుస్తులు, బొమ్మలు ఇచ్చినట్టే.. చిన్నవాడికి పెద్దవాడు వాడిన పుస్తకాలూ ఇచ్చా. అవేమో చిన్నోడికి నచ్చలేదు. వాడికి సీరియస్‌గా ఉండే నీతికథలు నచ్చవు. హాస్యంతో ఉన్నవి కావాలి. వాటిని వెతకడం ఇంకా కష్టమైంది. నా పరిస్థితే స్నేహితులు శిల్పది కూడా. తనకి ఇద్దమ్మాయిలు. ఈ విషయంగా ఏదైనా చేద్దామనుకుని రిసెర్చ్ చేశాం. తమిళం, కన్నడంలో దొరికినట్టు తెలుగులో పుస్తకాలు లేవు. ఇలాగైతే మన సంస్కృతీ సంప్రదాయాలు పిల్లలకి అర్థమయ్యేదెలా? అందుకే వాటిని మేం అందివ్వాలనుకుని 2020లో నమస్తే గ్యాంగ్ ప్రారంభించాం. రూ.4.5 లక్షలు పెట్టుబడి పెట్టాం. కొన్ని ఇతర పబ్లిషింగ్ హౌజ్‌లవి రీప్రింట్ చేయిస్తే, మరికొన్ని మేమే సొంతంగా ప్రింట్ చేస్తున్నాం. ఏడాది వయసు నుంచి పెద్దపిల్లల వరకు సాయపడేలా తీసు కొస్తున్నాం. చిన్నవాళ్లకి త్వరగా చినగని, తక్కువ లైన్లతో ఉండే బోర్డు బుక్స్ తీసుకొచ్చాం. ఘటోత్కచుడు- శశిరేఖ, ఏడు చేపల కథ.. ఇలా సొంతంగా రాసినవి కొన్ని, ట్రాన్స్‌లేట్ చేయిస్తున్నవి మరికొన్ని వర్ణమాలనీ ఇప్పటితరాలకు తగ్గట్టుగా తీరినచదిద్దాం. వాటికి బొమ్మలు దగ్గరుండి వేయించుకున్నాం. ఇది తెలుగు పండితుల దగ్గర పాస్ అవ్వదేమో కానీ ..చిన్నారులకు కచ్చితంగా నచ్చుతుంది. ప్రతి పుస్తకాన్నీ కొందరు పిల్లలతో చదివిస్తా. వాళ్లకు నచ్చుతుందా అన్నది గమనించుకున్నాకే మార్కెట్‌లోకి తీసుకొస్తాం. ఒకప్పుడు అమ్మమ్మ. నానమ్మలు తమదైన శైలిలో కథలు చెబుతూ ఊహా ప్రపంచంలోకి తీసుకెళ్లే వారు. ఇప్పుడంత ఓపిక ఎవరికీ ఉండట్లేదు. అలాంటి వారికి సాయపడేలా తేలికపదాల్లో.. చదివేవాళ్లు కూడా అర్థం చెప్పడానికి తడుముకోకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాం. శిల్ప షిప్పింగ్, ఆర్డర్లు చూసుకుంటే.. నేను ఇన్‌స్టా హ్యాండిల్, మార్కెటింగ్ చూసుకుంటా.




మా తొమ్మిదేళ్ల కష్టాన్ని ఇందులో పెట్టాం. షాపు వరకూ వెళ్లి చదివి, పిల్లాడికి అర్థమవుతుందా అని సమయం వెచ్చించాల్సిన అవసరం లేకుండా ఏ వయసువారికి ఏవి తగినవో వెబ్‌సైట్‌లో మేమే సూచిస్తాం. 3 వేలమంది తెలుగు కస్టమర్లకు చేరువయ్యాం. తమిళ, కన్నడ పుస్తకాలనీ అందిస్తున్నాం. బోర్ అంటూ పిల్లలు స్క్రీన్‌లకు అతుక్కుపోవద్దు. తెలుగు భాషకీ, సంస్కృతికీ దూరమవొద్దు. మా తాపత్రయమిదే.

# ఆడవాళ్లనే పీడిస్తున్నాయి ఇవి



ఎప్పుడైనా ఒకసారి కాలు, చేయి నొప్పి వస్తేనే మగవాళ్లు అల్లాడిపోతుంటారు. కానీ, వెన్నునొప్పి, ఆస్టియో ఆర్థరైటిస్, తలనొప్పి, మైగ్రెయిన్.. లాంటి దీర్ఘకాలిక నొప్పులు ఆడవాళ్లను అతలాకుతలం చేస్తున్నాయట. మగవారితో పోలిస్తే వీటిబారిన పడుతోన్న ఆడవాళ్లే ఎక్కువట. సుదీర్ఘకాలం కొనసాగే ఈ సమస్యలతో నాణ్యమైన జీవనం గడపలేక పోతున్నారట. ప్రపంచవ్యాప్తంగా లక్షలమంది మహిళలు ఈ నొప్పులను పంటి బిగువన భరిస్తున్నారనీ, సరైన వైద్యం అందేవారు చాలా తలకునకవనీలానెననట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ లక్షణాలనునిర్లక్ష్యం చేస్తే భవి ష్యత్తులో కుంగుబాటు, నిద్రలేమి, హృద్రోగాలు వంటి అనేక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, వెంటనే చికిత్స చేయించుకోవాలని నిపుణులు



# పిల్లలు బడికి బొమ్మలతో..

అక్కతో బడికెళతానంటూ మారాం చేసే బుజ్జాయిలు ప్రతి ఇంట్లో ఉంటారు. వీపుపై బ్యాగు తగిలించుకుంటే చాలు. బడికెళ్లినంతగా సంబరపడిపోతారు. ఇక ప్లేస్కూల్‌కెళ్లే సమయం ఆసన్నమైనప్పుడు మాత్రం తమకిష్టమైన బొమ్మలనూ తీసుకెళతానేని పేచీ పెడతారు. అదిగో అటువంటి చిన్నారుల కోసంమే ఈ 'బ్యాక్ ప్యాక్'లు.



## బొమ్మలనూ ఉంచొచ్చు...

కుక్కపిల్ల, సింహం, డైనోసార్ బొమ్మలకు నచ్చిన పేరు పెట్టుకుని పిల్లలు వాటితో ఆడుకుంటుంటారు. తీరా ప్లే స్కూల్‌కు బయలుదేరేటప్పుడు ఆ బొమ్మను వదల్లేరు. తమతోపాటు బడికి తీసుకెళ్లాలని మొండికేస్తారు. అలాంటివారి కోసమే ఈ యూనిమల విండో బ్యాక్ ప్యాక్. దీనికి ఓ వైపు స్ట్రాప్స్, రెండోవైపు మూడు నాలుగు బొమ్మలుంచేలా చిన్నన గదుల్లాంటి రంధ్రాలుంటాయి. నచ్చిన బొమ్మలను వీటిలో ఉంచితే చాలు. అవి కూడా తమతోనే ఉన్నాయనే భావన పిల్లల్లో ఉంటుంది. అలాగే ఆకాశం, నక్షత్రాలు, రాకెట్, అంతరిక్షం, వ్యోమగామిలాంటి డిజైన్లతో బ్యాక్‌ప్యాక్‌లొస్తున్నాయి. పిల్లల్లో ఉత్సాహాన్ని నింపడమే కాదు. ఇవి సృజనాత్మకతనూ పెంచుతాయి.







## నచ్చినవన్నీ సర్దేయొచ్చు...


ఈ బ్యాక్ ప్యాక్‌కు చిన్నారులకు నచ్చే కుందేలు, కుక్కపిల్ల వంటి బొమ్మలను స్ట్రాప్‌తో అటాచ్ చేసే సౌకర్యం ఉంటుంది. దీంతోపాటు నీలి ఆకాశం, నక్షత్రాలు, ఇల్లు, తోట అంటూ పలురకాల ఊలు బొమ్మలూ బ్యాగుకు అతికించి ఉంటాయి. అలాగే డెనిమ్, శాటిన్ క్లాత్స్‌తో తయారవుతున్న కొన్ని బ్యాగులకు ఓవైపు బొమ్మను ఫిక్స్ చేయొచ్చు. దీనికోసం బెల్ట్‌లా స్ట్రాప్స్‌తో లేదా అరలాంటిది అటాచ్డ్‌గా ఉంటుంది. ఇందులో నచ్చిన బొమ్మను స్టఫ్ చేస్తే కదలకుండా కూర్చుంటుంది. ఉత్సాహంగా పరుగులు పెట్టి చటుక్కున కనిపించని పిల్లలను కనుసన్నల్లో ఉండేలా చేసే బ్యాగులు ఇప్పుడొస్తున్నాయి. చిన్నారి తగిలించుకున్న ఈ బ్యాగుకు వెనకవైపు అటాచ్డ్‌గా ఓ బెల్ట్ లేదా వైర్ ఉంటుంది. దీని రెండోకొనను పెద్దవాళ్లు తమ చేతికి తొడుక్కుంటే సరిపోతుంది.








# బలాన్నిచ్చే బూడిద గుమ్మడి



బూడిద గుమ్మడి కాయ.. కొందరు దీన్ని గుమ్మానికి కడతారు. ఇంకొందరు దీనితో వడియాలు పెడతారు. అంతకుమించి దీని గురించి మనకు పెద్దగా తెలియదు. నిజానికి ఇందులో ఎన్నో పోషకాలు, మరెన్నో ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. బూడిద గుమ్మడిలో పీచు, జింక్, క్యాల్షియం, ఐరన్, విటమిన్ బి1, బి2, బి3, బి5, బి6, సి-విట మిన్, ప్రొటీన్లు విస్తారంగా ఉన్నాయి. ఇది మేలుచేసే బ్యాక్టీరియాని వృద్ధి చేస్తుంది. ఎసిడిటీని తగ్గిస్తుంది. అల్సర్లకు ఔషధంలా పని చేస్తుంది. శ్వాస ఇబ్బందులను తొలగిస్తుంది. మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. జీర్ణవ్యవస్థను మెరుగు పరుస్తుంది. మలబద్ధక సమస్య తలెత్తదు. బరువు పెరగకుండా కాపాడుతుంది. మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. టాక్సిన్లను నిరోధిస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. రక్తపోటును క్రమబద్ధం చేస్తుంది. ఇందులో ఉన్న యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పి, వాపులను తగ్గిస్తాయి. ఇది జలుబు, జ్వరం, దగ్గు వంటి సాధారణ సమస్యలు మొదలు డిప్రెషన్, క్యాన్సర్ లాంటి వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. బూడిదగుమ్మడి రసంలో చెంచా నెయ్యి కలిపి తాగితే స్వర ఇబ్బందులు తొలగుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. బూడిదగుమ్మడి రసంలో చెంచా నెయ్యి కలిపి తాగితే స్వర ఇబ్బందులు తొలగుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. వీటి గింజల పొడిని నూనెలో మరిగించి తలకురాసుకుంటే. బట్టతల, చుండ్రు, తలనొప్పి లాంటి సమస్యలు తగ్గుతాయి. ఇన్ని పోష కాలు, ఆరోగ్య లక్షనాలు ఉన్నాయని తెలిశాక బూడిదగుమ్మడిని నిర్లక్ష్యం చేయగలమా?

# బక్రీద్ ప్రాముఖ్యత

**ముస్లింల ప్రధాన పండగలు** రెండు ఒకటి రంజాన్ రెండవది బక్రీద్. ఈ పండుగకు ఈదుల్.. అజహా, ఈదుజ్జహా, లేక బక్రీద్ అని అంటారు. ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ముస్లింలు చేయవలసి ఉంటుంది. ఈ మాసం ప్రారంభంలోనే ముస్లిం ప్రజలు భక్తి ప్రపత్తులతో హజ్ తీర్థయాత్రకు బయలుదేరుతారు. అరబ్ దేశమైన సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని మసీద్‌లో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ ప్రార్థనలు చేస్తారు. ఈ మసీద్ కాబా గృహం చుట్టూ ఉంది ప్రపంచంలోని ముస్లింలందరూ కాబా వైపు తిరిగి సమాజ్ చేస్తారు. దీనినే ఖిబ్లా అని అంటారు. హాజీ తీర్థయాత్రకు వెళ్లినవారు మక్కా నుండి మదీనా (మహమ్మద్ ప్రవక్త గోరి ఉన్న నగరం)ను సందర్శిస్తారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధమౌతాడు. ఆ సంప్రదాయాన్ని సర్మిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. బక్రీద్ అంటే ఒకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే జంతువని, ఈద్ అంటే పండుగని అర్థాలు ఉన్నాయి. జంతువును ఖుర్బాని (దానం) ఇచ్చే పండుగ కాబట్టి దీనిని ఈదుల్ ఖుర్బాని అని కూడా అంటారు.



# తలను సహజంగానే ఆరబెట్టుకోవాలి

తలను సహజంగానే ఆరబెట్టుకోవాలి లేదంటే కురులు రాలిపోతాయంటారు కొందరు. లేదు లేదు తువ్వాలుతో తుడిస్తే జుట్టు గడ్డిలా కనిపిస్తుంది. పైగా ఆరడానికి చాలా సమయం తపుకుంటుంది కాబట్టి డ్రయ్యరే మేలంటారు మరికొందరు. ఇంతకీ రెండిట్లో ఏది ఎంచుకవోడం మేలు? ఈ వాదన నాణేనికి మరోవైపు లాంటిదే.సరిగా వాడటం తెలియకపోతే రెండింటితోనూ సమస్యలొస్తాయి. కాబట్టి.. ఒక్కదానిపైనే ఆధార పడొద్దు. రెండింటి ప్రయోజనాలు అందుకోవడం మేలంటారు నిపుణులు తువ్వాలుతో తుడుచుకోవడం మంచిదే! అయితే అది గరుకుగా ఉండే మాదుతోపాటు కురుల కుదుళ్లపైనా చెడు ప్రభావం చూపుతుంది. కాబట్టి, ఉపయోగించేది మెత్తని కాటన్ టవలేనా అన్నది చూసుకోవాలి. ఇదైతే త్వరగా నీటిని పీల్చుకుంటుంది. అయితే దీంతోనైనా గట్టిగా రుద్దడం, దులుపుతున్నట్లుగా చేయడం లాంటివి వద్దు. . నీరు కారడం పూర్తిగా ఆగిపోయాక డ్రయ్యర్‌తో ఆరబెడితే సరి. జుట్టు కుచ్చులుగా కనిపిస్తుంది. అయితే డ్రయ్యర్‌ని మాడుకి మరీ దగ్గరగా ఉంచొద్దు. హీట్ కాకుండా కూల్ మోడ్‌లో పెట్టి వాడితే ఇంకా మంచిది. ఆర బెట్టడం సులువు అవు తుందనో, అల కనిపిస్తుందనో కొందరు దువ్వెనతో దువ్వుతూ డ్రయ్యర్‌తో అరబెడుతుంటారు. ఇదీ ప్రమాదమే. తడిగా ఉన్న కురులు త్వరగా ఊడే ప్రమాదం ఉంది. చాలావరకూ ఆరాక మాత్రమే దువ్వెన తలలో పెట్టాలి. జలుబు వస్తుందనీకొందరు డ్రయ్యర్లవైపు మొగ్గు చూపుతారు. ఇప్పుడు వర్షకాలం జాగ్రత్త. సహజ పద్ధతికే ఓటేయడం మేలు.



# బార్లీతో మెరిసిపోదాం ..!



శరీరం చక్కగా ప్రకాశవంతంగా మెరుస్తూ ఉండాలని అందరికీ ఉంటుంది.కానీ మచ్చలు మొటిమలు జిడ్డు చర్మం.. ఇలా ఎన్నో సమస్యలు ఇలాంటి వాటన్నింటికీ చెక్ పెడుతుంది ఈ బార్లీ ఫేషియల్ !

**కావాల్సినవి :** బార్లీ గింజలు పొడి - రెండు చెంచాలు, గోరువెచ్చటి నీళ్లు- సరిపడా

**తయారీవిధానం :** ముందుగా ఒక పాత్రలో బార్లీ గింజలు పొడిని తీసుకుని అందులో కొద్దికొద్దిగా గోరువెచ్చటి నీళ్లు పోసుకుంటూ ముద్దలా కలుపుకోవాలి.

**ఫేషియల్ ఇలా ..** ఇలా తయారు చేసు కున్న మిశ్రమాన్ని చర్మంపై నల్ల మచ్చలు ఉన్న చోట పూసి ఓ పదిహేను నిమిషాల పాటు ఆర నివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో శుభ్రంగా కడిగేసుకుని మెత్తని గుడ్డతో తుడుచుకుంటే సరిపోతుంది. ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే చర్మంపై ఉండే మచ్చలు, మృత కణాలు తొలగిపోయి చర్మం నాజూగ్గా, ప్రకాశవంతంగా తయారు వుతుంది.



# టి 20 గ్రూప్ దశలో ఆసిస్ విక్టరీ




## అద్భుతంగా పోరాడి ఓడిన స్కాట్‌లాండ్

## సూపర్ 8కు కోల్పోయిన అర్హత

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, షెడ్యూల్ 9లో భాగంగా గ్రూప్ స్టేజీలో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఈ ఓటమితో స్కాట్లాండ్ సూపర్ 8కు అర్హత కోల్పోయి ఇంటిబాట పటింది. దీంతో టీ 20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా వరుసగా నాలుగో విజయం నమోదు చేసింది. సెయింట్ లూసియాలోని బ్యూజ్జోర్ స్టేడియంలో ఆదివారం స్కాట్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో నిర్దేశించిన 181 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 186 పరుగులతో ఛేదించింది. ఈ మ్యాచ్‌లో ఆసిస్ నెగ్గినపట్టికీ స్కాట్లాండ్ అద్భుతంగా పోరాడి ఓడింది. అస్ట్రేలియా జట్టులోని ట్రావిస్ హెడ్ 49 బంతుల్లో 68 పరుగులు, 5 ఫోర్లు, 4 సిక్సులు, మార్కస్ స్టాయినిస్ 29 బంతుల్లో 59 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్సలతో అదరగొట్టారు. చివర్లో టిమ్ డేవిడ్ 14 బంతుల్లో 24 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించాడు. స్కాట్లాండ్ బౌలర్లలో మార్క్ వాట్, షరీఫ్ చెరో 2 వికెట్లు, బ్రాడ్ వీల్ 1 వికెట్ పడగొట్టారు.

అయితే భారీ లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా రెండో ఓవర్లోనే ప్రమాదకర డేవిడ్ వర్నర్ (1) కోల్పోవాల్సి వచ్చింది. ఆరో ఓవర్లలో మిచెల్ మార్ష్ 9 బంతుల్లో 8 పరుగులకే ఔట్‌య్యాడు. కాసేపటికే 11 పరుగులు చేసిన మ్యాక్స్‌వెల్ కూడా పెవిలియన్ బాట పట్టాడు. దీంతో ఆస్ట్రేలియా 60 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితిలో ట్రావిస్ హెడ్, స్టాయినిస్ స్కాట్లాండ్‌ను రఫ్ఫాడించారు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ ఆసిస్‌ను లక్ష్యానికి చేరువ చేశారు. చివర్లో వీరిద్దరూ ఔటయినా, టిమ్ డేవిడ్ మిగిలిని పనిని పూర్తి చేశాడు. ఫలితంగా 19.4 ఓవర్లలో, 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసి 6 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలపు సాధించింది. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. తొలి ఓవర్ ఆఖరి బంతికి ఓపెనర్ మిచెల్ జోన్స్‌న3 బంతుల్లో 2 పరుగులకే ఔటయ్యాడు. ఇక వన్ డౌన్‌లో వచ్చిన బ్రెండన్ మెక్ మెల్లన్ 34 బంతుల్లో 60 పరుగులు, 2 ఫోర్లు, 6 సిక్సర్లతో అర్థ సెంచరీ చేయగా, మరో ఓపెనర్ జార్జ్ ముస్సీ 23 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో కలసి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 89 పరుగుల భాగస్వామ్యం చేశారు. ఈ క్రమంలోనే మెక్‌మెల్లన్ కేవలం 26 బంతుల్లోనే అర్థ సెంచరీ చేశాడు. మిడిలార్డర్‌లో బెరింగ్‌టన్ 31 బంతుల్లో 42 పరుగులు చేసి రాణించాడు. ఓ క్రమంలో స్కాట్లాండ్ 200 పరుగులు చేసేలా ఒక ఊపు ఊపింది. అయితే చివర్లో ఆస్ట్రేలియా బౌలర్లు కాస్త పట్టు బిడించడం వల్ల స్కాట్లాండ్ 180 పరుగుల వద్దే ఆగిపోయింది. ఆసిస్ బౌలర్లలో మ్యాక్స్‌వెల్ 2 వికెట్లు, ఏగర్, నథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా తలో వికెట్‌ను దక్కించుకున్నారు. ఈ ఓటమితో స్కాట్లాండ్ సూపర్-8కు చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే స్కాట్లాండ్ ఓటమితో గ్రూప బీ నుండి ఆస్ట్రేలియ్యా తో పాటు, తాజాగా ఇంగ్లాండ్ సూపర్-8కు అర్హత సాధించింది. పట్టికలో ఇంగ్లాండ్, స్కాట్లాండ్ రెండు జట్లు 5 పాయింట్లతో సమానంగా ఉన్నప్పటికీ మెరుగైన రన్‌రేట్ కారణ:గా ఇంగ్లాండ్ సూపర్ 8కు దూసుకెళ్లింది. ఫలితంగా స్కాట్లాండ్‌కు నిరాశే ఎదురైంది.



## బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ మహిళా టీమ్ బోణీ

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ మహిళా టేబుల్ టెన్నిస్ జట్టు కాంస్యం గెలుచుకుని పతకాల పట్టికలో బోణీ కొట్టింది. రష్యాలోని కజన్ నగరం వేదికగా జరుగుతున్న బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ మహిళల జట్టు కాంస్యం గెలుచుకుంది. టేబుల్ టెన్నిస్ ఈవెంట్‌లో జరిగిన సెమీ ఫైనల్స్‌లో భారత్ 1-3తో చైనాతో ఓడింది. తొలి మ్యాచ్‌లో యుషిని గెలిచినా ఆ తర్వాత బౌన్య, మౌమితా చేతులెత్తేయడంతో భారత్ కాంస్యానికే పరిమితమవ్వాల్సి వచ్చింది. కాంస్యం సాధించిన భారత్ జట్టుకు కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మండవీయ అభినందనలు తెలిపారు. కాగా ఇవే క్రీడల్లో భారత్ పురుషుల టేబుల్ టెన్నిస్ జట్టు ఐదో స్థానంలో నిలిచింది.




# టి 20లో 7 జట్లకు సూపర్-8 బెర్త్‌లు ఫిక్స్

## లాస్ట్ స్టేజ్‌కు చేరిన వరల్డ్ కప్ గ్రూప్ పోరు

## మిగిలిన ఒక స్థానానికి బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ పోటీ

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్, 9వ షెడ్యూల్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ టోర్నీలో 20 దేశాలకు చెందిన 20 జట్లు తలపడగా 7 జట్లు ఇప్పటికే అధికారికంగా సూపర్-8కు చేరుకున్నాయి. మరో 11 జట్లు అధికారికంగా గ్రూప్ దశ నుండి ఎలిమినేట్ అయ్యాయి. ఇంకో ఒక స్థానం కోసం బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ మధ్య పోటీ తేలాల్సి ఉంది. కానీ సూపర్-8కు చేరుకునందుకు ఇందులో బంగ్లాదేశ్‌కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ 4 పాయింట్లతో ఉండగా, నెదర్లాండ్స్ 2 పాయింట్లతో మూడు స్థానంలో కొనసాగుతోంది. టోర్నీలో నెదర్లాండ్స్ ముందడుగు వేయాలంటే తమ ఆఖరి మ్యాచ్‌లో శ్రీలంకపై భారీ తేడాతో విజయం సాధించి, బంగ్లాదేశ్ తమ చివరి మ్యాచ్ నేపాల్‌తో చిత్తుగా ఓడాల్సి ఉంటుంది. అది అసాధ్యం కాబట్టి బంగ్లాదేశ్ సూపర్-8కు వెళ్లడం దాదాపు ఖాయమైనట్లే. ఇక గ్రూపుల వారీగా సూపర్-8కు చేరుకున్న జట్లలో గ్రూప్ ఎ నుండి భారత్, అమెరికా, గ్రూప్ బిలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, గ్రూప్ సిలో ఆఫ్గనిస్థాన్, వెస్టిండీస్, గ్రూప్ డిలో దక్షిణాఫ్రికాతో పాటు, మరొకటి బంగ్లాదేశ్ లేక నెదర్లాండ్‌లో ఏదో ఒక జట్టు తేలాల్సి ఉంది.

## యూరో కప్‌లో జర్మనీ శుభారంభం



**ఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక యూరో కప్‌లో జన్మనీ శుభారంభం చేసింది. ఈ మెగా టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో జర్మనీ 5-1తో స్కాట్లాండ్‌పై భారీ విజయం సాధించింది. మునిచ్‌లో జరుగుతున్న నేపథ్యంలో ఆట మొదలైన 4వ నిముషంలోనే జర్మనీ ఆటగాడు ఫ్లోరియన్ రిట్జ్ గోల్ కొట్టగా, 19వ నిముషంలో కెప్టెన్ ఇకాయ్ గుండోగన్ రెండో గోల్ చేశాడు. కై హావెర్ట్జ్ 15వ నిముషంలో, నికోలస్ పుల్‌క్రగ్ 68వ నిముషంలో తలా ఓ గోల్ చేసి జర్మనీకి తిరుగులేని ఆధిక్యాన్ని ఇచ్చారు. ఇక స్కాట్లాండ్ తరపున 87వ నిముషంలో అంటోనియో రుడిగర్ గోల్ చేసి జర్మనీ ఆధిక్యాన్ని కాస్త తగ్గించినా 93వ నిముషంలో ఎమ్ కెన్ మరో గోల్‌తో జర్మనీ భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇదే గ్రూప్‌లో స్విడ్జర్లాండ్ 3-1తో హంగేరిని చిత్తు చేసింది. గ్రూప్ బిలో స్పెయిన్ 3-0తో క్రొయేషియాను ఓడించింది.

## జర్మనీ సాకర్ పండుగలో స్విట్జర్లాండ్ శుభారంభం



**ఢిల్లీ:** ఫుట్‌బాల్‌అభిమానులు ఆసక్తిగాఎదురు చూసిన అతి పెద్ద టోర్నీ యూరో ఛాంపియన్-2024 అట్టహాసంగా ప్రారంభమైంది. జర్మనీలో సందడి వాతావరణం నడుమ సాకర్ పండుగ షురూ అయింది. ఈ సారి ఈ సాకర్ పండుగలో 24 జట్లు టైటిల్ వేటకు సిద్ధమయ్యాయి. ఒక్కో దాంట్లో నాలుగు చొప్పున్న ఈ జట్టను మొత్తం ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్ కింద ఆరు గ్రూప్‌లుగా విభజించారు. కాగా టోర్నీ ప్రారంభ పోరులో ఆతిథ్య జర్మనీ జయభేరీ మోగించింది. స్కాంట్లాండ్‌పై 5-1తో అద్భుత విజయం సాధించి మూడు పాయింట్లు పట్టికలో తన ఖాతాలో వేసుకుంది. అనంతరం జరిగిన పోరుల స్విడ్జర్లాండ్ బోణీ కొట్టింది. హంగేరీ జట్టుపై 3-1తో స్విస్ జట్టు సూపర్ విక్టరీ సాధించింది. ఇక గ్రూప్ బి నుండి స్పెయిన్, క్రొయేషియా జట్లు తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి.

# వన్డేలో భారత్ మహిళా జట్టు భారీ విక్టరీ

### 143 పరుగుల తేడాతో ఘన విజయం

### 265 పరుగులు చేసిన భారత్ టీమ్

### 37.4 ఓవర్లలో 122 పరుగులకే సఫారీల ఆలౌట్




**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన ఒన్డే మహిళా క్రికెట్‌లో భారత్ భారీ విక్టరీ సాధించింది. 8 వికెట్ల నష్టానికి 143 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించింది. బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆదివారం టాస్ గెలి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 265 పరుగుల భారీ స్కోర్ చేసింది. అయితే తదుపరి బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు 37.4 ఓవర్లలో 122 పరుగులకే ఆలౌట్ అయ్యారు. టీమిండియా బ్యాటర్లలో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన అద్భుతమైన సెంచరీతో చెలరేగింది. సఫారీ పేసర్ల ధాటికి టాపార్డర్ కుప్పకూలగా, కష్టమైన పరిస్థితుల్లో ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడింది. దక్షిణాఫ్రికా బైలింగ్ దళాన్ని ధీటుగా ఎదుర్కొన్న మంధాన శతకొట్టింది. విధ్వంసక ఇన్నింగ్స్‌తో మెరుపు సెంచరీ బాదింది. 55 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన భారత్‌ను మంధాన తన వీరోచిత సెంచరీతో ఆదుకుంది. ఈ మ్యాచ్‌లో 127 బంతులు ఎదుర్కొన్న మంధాన 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 117 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్లలో మంధానతో పాటు, దీప్తి శర్మ 48 బంతుల్లో 37 పరుగులు, 3 ఫోర్లల, పూజా వస్త్రాకర్ 42 బంతుల్లో 31 పరుగులు, 3 ఫోర్లతో నాటౌట్‌గా రాణించారు. ఇక షఫాలీ వర్మ 7 పరుగులు, దయలాన్ హేమలత 12 పరుగులు, జెమిమాహ్ రోడ్రిగస్ 17 పరుగులు, రాధా యాదవ్ 6 పరుగులు, ఆశా శోభన 8 పరుగులు, రిచా ఘోష్ 3 పరుగులతో ఆశించిన స్కోర్ చేయలేకపోయారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఖాకా 3 వికెట్లు పడగొట్టగా, క్లాస్ 2 వికెట్లు, డెకరసన్, మల్బా, షాంగసే తలా ఒక వికెట్ సాధించారు. ఇక ఈ మ్యాచ్‌లో మంధాన ఓ అరుదైన రికార్డును తన పేరిట లిచంచుకుంది. అంతర్జాతీయ వన్డేల్లో భారత్ మహిళా జట్టు తరపున అత్యధికంగా 6 సెంచరీలు చేసిన రెండో బ్యాటర్‌గా రికార్డులకెక్కింది. ఇప్పటి వరకూ 5 సెంచరీలతో భారత్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పేరిట ఈ రికార్డు ఉండగా, తాజాగా మంధాన ఈ రికార్డును రబేక్ చేసింది. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో 7 సెంచరీలతో భారత్ మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ఉంది. అంతేకాకుండా మంధాన వన్డేల్లో 6 సెంచరీలతో 7 వేల పరుగుల క్లబ్‌లో చేరింది. మిథాలీ రాజ్ 10,868 పరుగులతో టాప్‌లో కొనసాగుతోంది. కాగా తదుపరి బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా పేలవ ప్రదర్శన చేసింది. ఈ జట్టులో సునే లూయిస్ 33 పరుగులు, మర్జిన్నే కాప్ 24 పరుగులు, సైనాలో జఫ్టా 27 పరుగులు, తాజ్‌మిన్ బ్రిట్స్ 18 పరుగులతో రాణించినా భారత్ లక్ష్యాన్ని అధిక మించ లేకపోయారు.

# వివోలో వాటా కొనుగోలుకు టాటా చర్చలు!

**ముంబై, జూన్ 16:** చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ వివోలో మెజారిటీ వాటాను కొనుగోలు చేయాలని టాటా గ్రూప్ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీని కోసం టాటా గ్రూప్ వివోతో చర్చలు ప్రారంభించినట్లు కథనాలు వెలు వడ్డాయి. భారత ప్రభుత్వం చైనా కంపెనీలను స్థానిక కంపెనీలతో భాగస్వామ్యం చేయమని కోరుతున్న విషయం విదితమే. దీంతో తయారీ, పంపిణీతో సహ దాని కార్యకలాపాల కోసం వివో స్థానిక భాగస్వామి కోసం వెతుకుతోంది. ఇందులో భాగంగా టాటా గ్రూప్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. టాటా గ్రూప్, వివో మధ్య చర్చలు అధునాతన దశకు చేరుకున్నాయని, వాల్యుయేషన్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్నాయని మనీకంట్రోల్ వర్గాలు తెలిపాయి. వివో వాటాను కొనుగోలు చేయడానికి టాటా ఆఫర్ చేస్తున్న దానికంటే ఎక్కువ విలువను డిమాండ్ చేస్తోంది. ఈ డీల్‌పై టాటా గ్రూప్ ఆసక్తి చూపుతున్నప్పటికీ, ఇంకా ఫలితం రాలేదని మనీకంట్రోల్ వర్గాలు తెలిపాయి. టాటా సన్స్, వివో రెండూ ఈ అంశంపై మాట్లడానికి నిరాకరించాయి. భారత ప్రభుత్వం నుంచి చాలా పరిశీలన తర్వాత చైనీస్ మొబైల్ కంపెనీలు వివో, ఒప్పో రెండూ తమ స్థానిక తయారీ కోసం భారతీయ భాగస్వాముల కోసం చూస్తున్నాయి. చైనీస్ మొబైల్ హ్యాండ్‌సెట్ కంపెనీతో జాయింట్ వెంచర్‌లో భారతీయ కంపెనీకి 51శాతం వాటా ఉండాలని భారత ప్రభుత్వం కోరుకుంటోంది. అలాగే జాయింట్ వెంచర్‌లో స్థానిక నాయకత్వంతో పాటు స్థానిక పంపిణీ కూడా ఉండాలి. ఇది చైనా హ్యాండ్‌సెట్ బ్రాండ్‌ల ఆధిపత్యంలో ఉన్న దేశ మొబైల్ ఫోన్ పరిశ్రమలో దేశీయ కంపెనీలతో పాటు భారతీయ ఎగ్జిక్యూటివ్‌ల ప్రభావాన్ని పెంచుతుంది. పన్నులను ఆదా చేసేందుకు వివో తన ఆదాయంలో ఎక్కువ భాగాన్ని చైనా మాతృ సంస్థకు చెల్లించినందుకు ఏజెన్సీల విచారణ ఎదుర్కొంటోంది. కంపెనీపై వచ్చిన మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా దర్యాప్తు చేస్తోంది. అయితే ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారీ విస్తరణకు టాటా గ్రూప్ సిద్ధమవుతోంది. గత సంవత్సరం టాటా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారీ విస్తరణకు టాటా గ్రూప్ సిద్ధమవుతోంది. గత సంవత్సరం టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలో ఐఫోన్‌ను తయారు చేసిన మొదటి భారతీయ కంపెనీగా అవతరించింది. ఇది తైవాన్ విస్ట్రాన్ కార్యకలాపాలను 125మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. ఇప్పుడు కంపెనీ తన చెన్నైకి చెందిన ఐఫోన్ తయారీ కంపెనీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేయడానికి ఆపిల్ ఇతర కాంట్రాక్ట్ తయారీ కంపెనీ పెగాట్రాన్‌తో చర్చలు జరుపుతోంది.




# సెబి నామినీ ఎడిషన్ రూల్స్ మార్పు

**ముంబై, జూన్ 16:** దేశంలోని ఆర్థిక మార్కెట్లను నియంత్రణ సంస్థ సెబి రెగ్యులేట్ చేస్తూ ఉంటుంది. సమయానికి అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకుంటూ, పెట్టుబడిదారులకు మేలు జరిగేలా వ్యవహరిస్తుంది. పలు మోసాలకు చెక్ పెట్టే కీలక పద్ధతులను పరిచయం చేస్తుంటుంది. కాగా ఇటీవల తీసుకున్న ఓ డెసిషన్‌పై ఇప్పుడు యూటర్న్ తీసుకుంది. నామినీలు లేని డీమ్యాట్ సహా మ్యూచువల్ ఫండ్ ఫోలియోలను స్తంభింపచేయనున్నట్లు గతంలో సెబి ప్రకటించింది. దీంతో ప్రతి ఒక్కరూ నామినీ యాడ్ చేసే పనిలో పడి దాదాపు పూర్తిచేశారు. అయితే తాజాగా ఈ విషయంపై కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ఆయా అకౌంట్స్ ఫ్రీజింగ్ చేయాలనే నిర్ణయాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. కార్పొరేట్ ప్రయోజనాలు, ఫిజికల్ ఫోలియో చెల్లింపుల ఫ్రీజ్ నిలిపివేతను తక్షణమే అమలులోకి తీసుకురావాలని సెబి నిర్ణయించింది. మార్కెట్ పార్టిసిపెంట్ల నుంచి వచ్చిన పలు అభ్యర్థులను పరిశీలించిన అనంతరం ఇలా చేయాల్సి వచ్చినట్లు చెప్పింది. ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులకు ఈ సౌలభ్యం కల్పిస్తున్నట్లు స్పష్టం చేసింది. భౌతికంగా సెక్యూరిటీలను కలిగి ఉన్న వారు కూడా డీమ్యాట్ హోల్డర్స్ మాదిరిగానే అన్ని సదుపాయాలు పొందేందుకు అర్హులేనని నియంత్రణ సంస్థ తెలిపింది. నామినేషన్ ఎంపికను సమర్పించనప్పటికీ డివిడెండ్‌లు, వడ్డీలు, పేమెంట్స్ సహా ఆర్‌టిఎకు ఫిర్యాదులు దాఖలు చేసేందుకు ఎటువంటి ఇబ్బంది ఉండబోదని తేల్చి చెప్పింది. జూన్ 30లోపు నామినీ యాడ్ చేయకపోతే ఈ సౌకర్యాలను నిలిపివేయనున్నట్లు గతంలో సెబి ప్రకటించగా, ఇప్పుడు అదేమీ లేదంటూ క్లారిటీ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారుల విషయంలో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, డిపాజిటరీలకు కీలక సూచనలు చేసింది. వారు తమ మ్యూచువల్ ఫండ్ ఖాతాలకు లాగిన్ చేస్తున్నప్పుడు వెబ్, మొబైల్ అప్లికేషన్‌లలో పాప్-అప్ నోటిఫికేషన్ ద్వారా నామినేషన్ ఎన్‌రోల్‌మెంట్‌ను ప్రోత్సహించాలని ఆదేశించింది.



## వాణిజ్యం

# మూడేళ్లలో భారత్ వృద్ధి.. వరల్డ్ బ్యాంకు రిపోర్ట్

**న్యూఢిల్లీ, జూన్ 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో సహా వచ్చే మూడేళ్లలో 6.7శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయడం ద్వారా భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇండియా ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని వరల్డ్ బ్యాంకు విడుదల చేసిన నివేదిక పేర్కొంది. భారత్ 2023-24 ఆర్థిక సంవత్సరం వృద్ధి 8.2శాతానికి చేరుకుందని వరల్డ్ బ్యాంకు అంచనా వేసింది. ఇది జనవరిలో నిపుణులు అంచనా వేసినదాని కంటే 1.9 శాతం ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. 2025-26లో 2.7శాతానికి చేరుకునే ముందు 2024లో వృద్ధి 2.6శాతం వద్ద స్థిరంగా ఉంటుందని పేర్కొంది. భారతదేశంలో ప్రాంతీయ వృద్ధి కూడా గణనీయంగా పెరుగుతోంది. బంగ్లాదేశ్‌లో వృద్ధి పటిష్టంగా ఉంటుంది. అయితే పాకిస్థాన్, శ్రీలంకలు నెమ్మదిగా బలపడే సూచనలున్నాయి. ఇండియా మాత్రమే ప్రపంచంలో అతిపెద్దఆర్థికవ్యవస్థలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతుందని వెల్లడించింది. వ్యవసాయోత్పత్తి పుంజుకోవడం, ద్రవ్యోల్బణం తగ్గడంవల్ల ప్రైవేట్ వినియోగ వృద్ధి ప్రయోజనం పొందుతుందని వరల్డ్ బ్యాంకు పేర్కొంది. జిడిపికి సంబంధించి ప్రస్తుత వ్యయాన్ని తగ్గించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వ వినియోగం నెమ్మదిగా మాత్రమే పెరుగుతుందని అంచనా వేశారు. ప్రపంచ ద్రవ్యోల్బణం 2024లో 3.5శాతం,




2025లో 2.9 శాతానికి మధ్యస్థంగా ఉంటుందని అంచనా వేశారు. ఈ క్షీణత కేవలం ఆరు నెలలు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత వేగంగా పుంజుకుంటుందని, అయితే కేంద్రబ్యాంకులు పాలసీవడ్డీరేట్లను తగ్గించడంలోజాగ్రత్తగా ఉండాలనిపేర్కొంది.

# షార్ట్ టర్మ్‌లో మంచి రిటర్న్ ఇచ్చే స్టాక్స్..

**ముంబై, జూన్ 16:** ఎన్నికల ఫలితాల కోసం దేశ ప్రజలతో పాటు ఇన్వెస్టర్లు అత్యాశక్తితో ఎదురుచూశారు. పెట్టుబడి పెట్టడానికి అనువైన పరిస్థితులు ఉంటాయని నమ్మకం కలిగిన తర్వాత ఇక ఇన్వెస్ట్ చేయడానికి రంగంలోకి దిగుతున్నారు. ప్రభుత్వం కూడా మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తామని చెప్పడంతో సిమెంట్‌స్టాక్స్ ప్రస్తుతం హాట్ కేక్స్ లా కనబడుతున్నాయి. దీంతో సదరు కంపెనీల షేర్లు భారీగా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. కూటమి విజయంతో ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అక్కడ పలు నిర్మాణ కార్యకలాపాలు మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ సిమెంట్ వినియోగం భారీ స్థాయిలో పెరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సిమెంట్ ధరలతో పాటు కంపెనీల షేర్లు కూడా ఆకాశాన్ని అంటుతాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో దాల్మియా సిమెంట్ దూసుకుపోతుందని లెక్కలు కడుతున్నారు. దాదాపు 50 శాతానికిపైగా పెరుగుతుందని భావిస్తున్నారు. మరోసారి యేడాది గరిష్ట స్థాయి 2,430 టచ్ చేయవచ్చని చెబుతున్నారు. ఓరియంట్, రామ్‌కో కంపెనీలు కూడా 40శాతానికిపైగా రిటర్న్లు జరరేట్ చేయవచ్చని పేర్కొంటున్నారు. వీటిలో దాల్మియా సిమెంట్ లార్జ్ క్యాప్ కాగా మిగతా రెండు మిడ్‌క్యాప్ కేటగిరీకి చెందినవి కావడం విశేషం. ఇక స్మాల్‌క్యాప్ విభాగంలోని ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్, సాగర్ సిమెంట్స్ సత్తా చూపించేందుకు రెడీ అవుతున్నట్లు మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. సాగర్ సిమెంట్ 35శాతం, ఎన్‌సిఎల్ దాదాపు 20శాతం వరకు పెరగవచ్చని అంచనాలున్నాయి. రెండు స్టాక్స్ మరోసారి జీవితకాలం గరిష్టాలకు చేరుతాయని విశ్లేషణలు వెలువడుతున్నాయి. దీంతో సిమెంట్ స్టాక్స్ ద్వారా మంచి రిటర్న్లు జనరేట్ చేసేందుకు ఇన్వెస్టర్స్ రెడీ అవుతున్నారు.



# రిక్రూట్‌మెంట్‌లో ఐటి కార్పొరేట్ల తాత్సారం

**ముంబై, జూన్ 16:** అసలే ఉద్యోగాలు దొరక్క యువత అల్లాడిపోతుంటే, ఐటి కంపెనీలు కూడా ఉద్యోగాలు కల్పించడంలో జాప్యం చేస్తున్నాయి. భారతదేశంలోని ఐటి దిగ్గజాలు కూడా ఫ్రెషర్‌లను ఉద్యోగంలో చేర్చుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఐటి ఉద్యోగుల సంఘం తెలిపింది. గత రెండేళ్ల కాలంలో ఐటి కంపెనీలు సుమారు 10వేల కంటే ఎక్కువ మంది ఫ్రెషర్‌లకు ఇంకా ఉద్యోగాలు ఇవ్వలేదని కూడా ఆ సంస్థ వెల్లడించింది. ఈ జాబితాలో టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో మొదలైన కంపెనీలు ఉన్నాయి. కంపెనీలు ఉద్యోగాలు ఆఫర్ చేసి, ఉద్యోగంలో చేర్చుకోవడంలో చాలా ఆలస్యం చూపిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని, ఐటి ఉద్యోగుల సంఘం తెలిపింది. ఉత్తర అమెరికా, యూరప్ దేశాల్లో ఏర్పడిన వ్యాపార అనిశ్చితి కారణంగా ఫ్రెషర్‌లను ఆన్‌బోర్డింగ్ చేయడంలో జాప్యం జరుగుతుందని ఐటి కంపెనీలు చెబుతున్నాయి. వ్యాపార అవసరాలను బట్టి ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకోవడం జరుగుతుందని, ఉద్యోగంలో చేర్చుకోవాలనుకున్నప్పుడు వారికి ముందుగానే సమాచారం తెలియచేస్తామని ఇన్ఫోసిస్ మెయిల్స్ పంపినట్లు తెలిసింది. విప్రో కూడా రెండేళ్ల క్రితం అభ్యర్థులకు అందించినక్యాంపస్ ఆఫర్‌లను ఆన్‌బోర్డ్ చేయలేదు. గత సంవత్సరం ముందు, మేము క్యాంపస్‌కి వెళ్లి చాలా ఆఫర్‌లు చేశాము. వారందరిని ఇంకా ఉద్యోగాల్లో చేర్చుకోలేదు. వారిని ఉద్యోగాల్లో చేర్చుకున్న తర్వాత కొత్త ఫ్రెషలను తీసుకుంటామని విప్రో తెలిపింది. ఇదిలా ఉండగా, భారతదేశంలో కరోనా మహమ్మారి తర్వాత చాలా మంది ఐటి ఉద్యోగులు, తమ ఉద్యోగాలను కోల్పోయారు. కరోనా ప్రభావం తగ్గినా తర్వాత కూడా కొన్ని సంస్థలు తమ ఉద్యోగులను తొలగిస్తూనే వచ్చాయి. టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ కంపెనీలు విడుదల చేసిన డేటా ప్రకారం, 2022-24 ఆర్థిక సంవత్సరంలో 63759 మందిఉద్యోగులు తగ్గిపోయినట్లు తెలిసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.